


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


ఐపీఎల్ 2026: ధోనీ ఎంట్రీ




సంపుటి :14 సంచిక :83 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 23-03-2026 పేజీలు :12 వెల :03/-


## మోదీ అరుదైన రికార్డ్.. అభినందనలు తెలిపిన సీఎం చంద్రబాబు



న్యూఢిల్లీ, మార్చి 22: భారత ప్రధాని నరేంద్ర మోదీ సుదీర్ఘకాలం ప్రభుత్వాధిపతిగా పని చేసిన వ్యక్తిగా అరుదైన రికార్డ్ సాధించిన సంగతి తెలిసిందే. ఎలాంటి విరామం లేకుండా 8,931 రోజుల పాటు ప్రభుత్వాధిపతిగా పని చేసి మోదీ ఈ రికార్డును సాధించారు. సిక్కిం మాజీ ముఖ్యమంత్రి పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట ఉన్న రికార్డును ప్రధాని మోదీ అధిగమించారు. పవన్ కుమార్ 8,930 రోజుల పాటు సిక్కిం ముఖ్యమంత్రిగా పని చేశారు. ప్రధాని మోదీ ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి హోదాలలో 8,931 రోజుల పాటు ప్రభుత్వాధిపతిగా పని చేశారు.ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు అభినందనలు..సుదీర్ఘకాలం ప్రభుత్వాధిపతిగా పని చేసి అరుదైన రికార్డు సాధించిన ప్రధాని నరేంద్ర మోదీకి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు ఆదివారం తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'ప్రభుత్వాధిపతిగా 8,931 రోజులు దేశానికి సేవలందించి, సుదీర్ఘకాలం ప్రభుత్వాధిపతిగా పని చేసిన వ్యక్తిగా అరుదైన రికార్డును నెలకొల్పిన ప్రధాని నరేంద్ర మోదీకి హృదయపూర్వక అభినందనలు'.. 'ఈ అసాధారణ విజయం మన దేశ పురోగతి, శ్రేయస్సు పట్ల ఆయనకున్న అంకితభావం, దార్శనిక నాయకత్వం, అవిశ్రాంత కృషిని ప్రతిబింబిస్తుంది. 2047 నాటికి 'వికసిత్ భారత్' సాకారం చేయాలనే ఆయన సంకల్పం మనందరికీ స్ఫూర్తినిస్తూ, భారతదేశాన్ని ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపిస్తోంది. దేశాన్ని మరిన్ని ఉన్నత శిఖరాలకు చేర్చే క్రమంలో ఆయనకు ఆయురారోగ్యాలు, శక్తి, విజయం లభించాలని కోరుకుంటున్నాను' అని రాసుకొచ్చారు.

## 'అణు' మాత్రమైనా వెనక్కి తగ్గని ఇరాన్



టెహ్రాయిన్, వాషింగ్టన్, టెల్ అవీవ్ : సామ్రాజ్యవాద ఉన్మాదంతో యుద్ధానికి తెరలేపిన అమెరికా, ఇజ్రాయిల్ తమ దేశానికి చెందిన పలువురు కీలక నేతలను బలితీసుకున్నా..నిత్యం బాంబుల వర్షం కురిపిస్తున్నా ఇరాన్ 'అణు'మాత్రమైనా వెనక్కి తగ్గడం లేదు. ప్రత్యర్థి దేశాలకు ముచ్చెమటలు పట్టిస్తూ భీకరంగా ప్రతిదాడులు కొనసాగిస్తోంది. దేశ సార్వభౌమాత్వాన్ని పరిరక్షించుకోవడంలో తగ్గేదే లేదంటూ తేల్చి చెబుతోంది. హర్మూజ్ జలసంధిని అస్త్రంగా మలుచుకొని ప్రపంచ దేశాలను ఆందోళనలోకి నెట్టేసింది. యుద్ధోన్మాద అమెరికా కూటమితో జట్టు కడతారోడ ఇంధన మౌలిక సదుపాయాల కోసం మీమీ దేశాల ప్రజానీకం వైపు నిలుస్తారో తేల్చుకోవాలంటూ సవాలు విసిరింది. ఈ క్రమంలో 48 గంటల్లో హర్మూజ్ జలసంధిని పూర్తి స్థాయిలో తెరిచివుంచాలని, లేదంటే ఇరాన్ విద్యుత్ ఉత్పత్తి స్థావరాలపై దాడులు చేస్తామని అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ ఆదివారం నాడు బెదిరింపులకు దిగారు. ఇరాన్ అంతే తీవ్రగళంతో తిప్పిగొట్టింది. ట్రంప్ చేసిన హెచ్చరికలపై ఇరాన్ సైనిక ఆపరేషనల్ కమాండ్ తీవ్రంగా స్పందించింది. తమ విద్యుత్ ప్లాంట్ల జోలికి వస్తే మధ్యప్రాచ్యంలో అమెరికాకు చెందిన ఇంధన, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, సముద్రపు నీటిలోని లవణాల నిర్మూలనకు సంబంధించిన మౌలిక సదుపాయాలపై దాడులు చేస్తామని హెచ్చరించింది.ఇజ్రాయిల్-అమెరికా, ఇరాన్ మధ్య గత నెల 28న ప్రారంభమైన యుద్ధం 23వ రోజుకు చేరుకున్నప్పటికీ అది ముగిసే లేదని తేలిపోయింది. పైగా పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఇజ్రాయిల్ ప్రధాన అణు పరిశోధనా కేంద్రం సమీపంలో ఇరాన్ శనివారం రాత్రి బాగా పొద్దు పోయిన తర్వాత క్షిపణి దాడులు చేసింది.

## విమానం దిగుతూ తడబడిన ట్రంప్



అమెరికా : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై మరోసారిచర్చ ప్రారంభమైంది. ఎయిర్ ఫోర్స్ వన్ లో ఆయన ఫ్లోరిడాకు చేరుకున్నారు. ఈ క్రమంలో రెయిలింగ్ పట్టుకొని విమానం దిగుతూ కన్పించారు. మధ్యలో ఆగుతూ, తడబడుతూ, జాగ్రత్తగా నడుస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. కాగా.. దీనికి ముందు రోజు ఓ కార్యక్రమానికి సంబంధించిన వీడియో కూడా తాజాగా వైరల్ అవుతుంది. అందులో ట్రంప్ కుర్చీలో కూర్చునేందుకు ఇబ్బంది పడినట్లుగా కన్పిస్తోంది. ఈ వీడియోలపై కొందరు నెగెటివ్ కామెంట్లు పెడుతుండగా, మరికొందరు ఇది సాధారణమైన విషయమేనని అంటున్నారు.

## 'అన్నదాత'కు కేంద్రం గండి



'సంచీ లాభం చిల్లు కూడదీసింద'న్నట్లు రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు టిడిపి కూటమి ప్రభుత్వం సూపర్‌సిక్స్ హామీల్లో భాగంగా 'అన్నదాతా సుఖీభవ'ను కేంద్ర పథకం పిఎంకిసాన్‌తో కలిపి అమలు చేయడంతో లక్షలాది లబ్ధిదారులకు ఆర్థిక నష్టం వాటిల్లుతోంది. నష్టం కిస్తు కిస్తుకు ఎక్కువవుతోంది. ఏటా రైతులకు మూడు విడతల్లో మొత్తం రూ.20 వేల సాయం అందిస్తామనగా అర్హులుగా ఎంపిక చేసిన లబ్ధిదారుల్లో సుమారు 8 లక్షల మందికి కేంద్రం ఇవ్వాల్సిన రూ.6 వేలు పడట్లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రూ.14 వేలే జమ అవుతున్నాయి. కూటమి సర్కార్ వచ్చాక తొలేడాది పథకం ఊసే లేదు. రెండవ సంవత్సరం 2025-26లో పథకాన్ని ప్రారంభించి నాలుగు మాసాలకొకటి చొప్పున మూడు కిస్తులు జమ చేయగా పిఎంకిసాన్ నిధులు రూ.450 కోట్లకుపైగా రైతులు కోల్పోయారు. పిఎంకిసాన్‌తో అనుసంధానించి అన్నదాతా..ను అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం, రైతులకు జరుగుతున్న అన్యాయంపై గమ్మునుంది. అన్నదాతా- పిఎంకిసాన్ స్కీం కోసం నిరుడు ఆగస్టు 1న కూటమి సర్కార్ జారీ చేసిన జిఒఎంఎస్ నెం.33 లో పేర్కొన్న నిబంధనలు, అంతకుముందే అమల్లో ఉన్న పిఎంకిసాన్ నిబంధనలు దాదాపు ఒకటే.

## విమాన టిక్కెట్ల ధరలకు రెక్కలు

నేటి నుండి ధర పరిమితుల నియంత్రణను ఎత్తేసిన కేంద్రం



న్యూఢిల్లీ : దేశీయ విమాన ప్రయాణికుల టిక్కెట్లపై విధించిన గరిష్ట, కనిష్ట ధర పరిమితులను భారత్ కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకుంది. మూడు నెలల పాటు అమల్లో ఉన్న కఠిన నియంత్రణల తర్వాత పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో విమానయాన సంస్థలు మార్కెట్ డిమాండ్‌ను బట్టి టిక్కెట్ ధరలను స్వేచ్ఛగా నిర్ణయించుకునే అవకాశం లభించింది. అమెరికా, ఇజ్రాయిల్ఇరాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో గతంలో ప్రయాణికులను అధిక ధరల నుంచి రక్షించడానికి ప్రభుత్వం ఛార్జీల నియంత్రణను అమలు చేసింది. విమాన ఇంధన ధరల మార్పులు, మార్కెట్ పోటీ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈ పరిమితిని తొలగించినట్లు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు.

## గరికపాటి వ్యాఖ్యలు అభ్యంతరకరం :ఎపిటిఎఫ్

పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం, కోడిగుడ్డు, పుస్తకాలు వంటి వసతులు ప్రభుత్వం ఏర్పాటు చేయడం అనవసరమని ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు ఎపిటిఎఫ్ తెలిపింది. ఈ మేరకు ఆ ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి హృదయరాజు, ఎస్ చిరంజీవి ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పేదరికం వల్ల లక్షలాది మంది బడి ఈడు పిల్లలు బడి ముఖం చూడకుండా ఉంటున్నారని తెలిపారు. పేదరిక గణాంకాలు, పౌష్టికాహార లోపం ఉన్న లెక్కలు ప్రభుత్వాల వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. చదువుకు ఆటంకం కలగకుండా విద్యను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు ఉందని తమతో పాటు ఎపి విద్యా పరిరక్షణ కమిటీ పోరాడుతుందని పేర్కొన్నారు. బడుల్లో చదివే బాలబాలికల్లో 50 శాతం మందికి శారీరక, మానసిక ఎదుగుదల లోపించి ఉందని ప్రభుత్వ గణాంకాలే తెలియజేస్తున్నాయని తెలిపారు.

## వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు కుదేలు



ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తోన్న యుద్ధం వ్యవసాయ అనుబంధ పరిశ్రమలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పరికరాల తయారీకి అవసరమైన కట్టర్లకు ఉపయోగించే గ్యాస్ సిలిండర్ల సరఫరా నిలిచిపోవడంతో వివిధ పరికరాల తయారీ యూనిట్ల నిర్వాహకులు ఆర్డర్ ప్రకారం పరికరాలను సకాలంలో పూర్తి చేసి కస్టమర్లకు అందించలేకపోతున్నారు. 20 రోజుల క్రితం కిలో రూ.63 ఉన్న ఇనుము ధర రోజురోజుకు పెరిగి ప్రస్తుతం రూ.78కు చేరింది. కృష్ణా జిల్లా గుడివాడ పట్టణం వ్యవసాయ అనుబంధ పరికరాల తయారీ పరిశ్రమకు పెట్టింది పేరు. అక్కడ ఆటో నగర్‌తోపాటు పట్టణ పరిసర ప్రాంతాల్లో 18 పెద్ద తరహా, 16 మధ్య తరహా పరికరాల తయారీ యూనిట్లు ఉన్నాయి. మరో 17 వర్కుషాపులు నడుస్తున్నాయి. ట్రాక్టర్ విడి భాగాలు ట్రాలీ (ట్రక్కు), కల్టివేటర్ (నాగళ్లు), మడ్ వీల్స్ (దమ్ము చక్రాలు), ఫ్లవ్, డిస్క్, మొక్కజొన్న, మినుము నూర్పిడి పరికరాలు వీటిల్లో తయారవుతాయి.

## టిటిడికి రూ.కోటి విరాళం



టిటిడి శ్రీ బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని పథకానికి చెన్నైకు చెందిన సుబ్బారావ్ అపారల్స్ సంస్థ ఆదివారం రూ.కోటి విరాళంగా అందించింది. ఈ మేరకు తిరుపతిలోని టిటిడి అదనపు ఇఒ బంగ్లాలో అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరికి దాత జె రాజా రమేష్ విరాళం చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆయన మరణం చాలా సంతోషం -ట్రంప్

ఎఫ్‌బీఐ మాజీ చీఫ్ మృతిపై డొనాల్డ్ ట్రంప్ కామెంట్ అమెరికా ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ మాజీ చీఫ్ రాబర్ట్ ముల్లర్ మరణించడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆనందం వ్యక్తంచేశారు. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా ఖాతాలో ఒక పోస్ట్ చేశారు. 'రాబర్ట్ ముల్లర్ చనిపోయారు. ఆయన మృతి చెందినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది.

# ప్రపంచ నీటి దినోత్సవం సందర్బంగా లయన్స్ క్లబ్ చలివేంద్రం ప్రారంభించిన డాక్టర్ జి.రవికృష్ణ

**లయన్స్ క్లబ్ సేవలు విస్తృతం చేస్తాం.**

**నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేశుల నాగరాజు.**




**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ నీటి దినోత్సవం పురస్కరించుకుని బాలాజీ కాంప్లెక్స్ లో కళారాధన, దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయం వద్ద చలివేంద్రం ప్రారంభించారు.లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి కృష్ణ చలివేంద్రాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ, సోమేశుల నాగరాజు మాట్లాడుతూ ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని చల్లటి నీటిని ప్రజలకు అందుబాటులో ఉంచాలని చలివేంద్రాన్ని ప్రారంభించామన్నారు. ప్రజలు నీటిని పొదుపుగా వాడడం అవసరమన్నారు. అనవసరంగా నీటిని వృధా చేయకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు. ప్రాణాధారమైన నీటిని సక్రమంగా వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీ వి రమణయ్య, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షు లు చంద్రమోహన్, సీనియర్ సభ్యులు మేడం చంద్రశేఖర్, రామయ్య, కళారాధన సభ్యుడు శివరామిరెడ్డి, నారాయణరెడ్డి, బాలచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

# నెల 23వ తేదీన ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**అర్జీలు నమోదు చేసుకోవచ్చు.**

**సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



ఈ నెల 23వ తేదీన (సోమవారం) నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా, ఆన్లైన్‌లో ద్వారా కూడా సమర్పించవచ్చున్నారు.
అర్జీ పరిష్కార స్థితి గురించి తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లోనూ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని ఆమె చెప్పారు. అర్జీదారులు మొదట తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు అర్జీలు ఇవ్వాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావలసిందిగా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

## ఏపీలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్.. 23వ తేదీన శంకుస్థాపన



**పల్లె వెలుగు అనకాపల్లి.**

ఏపీలోని అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద రూ.1.35 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో ‘ఆర్సెలార్ మిట్టల్ – నిప్పాన్ స్టీల్‘ ఉక్కు కర్మాగారానికి మార్చి 23న భూమిపూజ జరగనుంది. సీఎం నారా చంద్రబాబు, కేంద్ర మంత్రులు కుమారస్వామి, రామ్మోహన్ నాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ ప్రాజెక్టు ద్వారా లక్ష మందికి ఉపాధి లభించనుంది. ఏడాదికి 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి లక్ష్యంగా ఉత్తరాంధ్ర పారిశ్రామిక రూపురేఖలు మారనున్నాయి.

# పేదరోగులకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో భరోసా

**మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

పేద రోగులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసా ఇస్తుందని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు.
ఆదివారం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సిఫారసుల మేరకు మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అందజేశారు. పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు కు చెందిన కాసుల రష్వికి రూ. 3,55,996 లు, నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం పాత ముచ్చుమర్రి కి చెందిన కర్నె పార్వతికి రూ. 2,24,656లు, నంద్యాల నియోజకవర్గం రైతు నగరం కు చెందిన మువ్వా అమరసింహారెడ్డికి రూ.2,37,212లు, గోస్పాడు మండలం కానాలపల్లెకు చెందిన వై రామిరెడ్డికి రూ. 1,25,000లు, పాణ్యం నియోజకవర్గం గడివేముల మండలం కోరటమద్దికి చెందిన డి నాగప్రతాప్ రెడ్డికి రూ. 1,87,723 లు, నందికొట్కూరు నియోజకవర్గం, మిడ్తూరు మండలం చింతలపల్లె కు చెందిన కె ఎస్ ఉషారాణికి రూ. 1,76,291లు , ఆళ్లగడ్డ నియోజకవర్గం, సిరివెళ్ల మండలం కోటపాడుకు చెందిన జి లీలావతికి రూ. 1,62,000లు, పగిడ్యాల మండలం లక్ష్మా పురం కు చెందిన నాగమ్మ కు రూ. 1,32,250లు, గడివేముల మండలం పెసరవాయి కి చెందిన కె తులసిరామిరెడ్డికి రూ. 1,11,000 లు, నందికొట్కూరు పట్టణం మారుతీ నగర్ కు చెందిన కె రక్షిత(మరణం) విజయ్ కుమార్ కు రూ. 86,773లు, గడివేముల మండలం బిలకలగూడూరుకు చెందిన బి పెద్ద సంజీవ రెడ్డి కి రూ. 73,814 లు, ఆళ్లగడ్డ నియోజకవర్గం సిరివెళ్ల మండలం, గుండంపాడు కు చెందిన వంకాయల లక్ష్మీదేవి కి రూ. 56,000 లు, బనగానపల్లె నియోజకవర్గం, కోవెలకుంట్ల మండలం, బీమునిపాడుకు చెందిన గంగాల పద్మావతమ్మకు రూ. 44,836 లు, పాణ్యం మండలం ఎస్. కొత్తురు కు చెందిన బుద్దగల్ల కార్తిక్ కు రూ.37,114 లు, శ్రీశైలం నియోజకవర్గం,



వెలుగోడు మండలం, రేగడగూడూరుకు చెందిన పెరెడ్డి వెంకటేశ్వరమ్మకు రూ. 35,000లు, శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలం ముష్టపల్లి కు చెందిన ఎం ప్రవీణ్ కుమార్ కు రూ.53,734 లు, ఆళ్లగడ్డ మండలం సింగం దిన్నె కు చెందిన సుభాన్ (బాలిక)/దూదేకుల అయేషాకురూ. 37,793 లు, డోన్ నియోజకవర్గం బేతంచెర్ల కు చెందిన ఎన్ సరస్వతికి రూ. 45,270 లు, గోస్పాడు మండలం యాల్లూరు కు చెందిన జి. ఎర్రమళమ్మకు రూ 26,084లు, పాములపాడు మండలం వాణాలకు చెందిన సందేపోగు జోష్ణ కు రూ. 75,300లు, పాములపాడు మండలం ఎర్రగూడూరు కు చెందిన చెల్లె లక్ష్మీదేవి కి రూ. 37,551లు, నంద్యాలకు చెందిన బచ్చు రామ రత్నమ్మ కు రూ. 1,05,618 లు, ఇలా మొత్తం 22 మంది బాధితులకు రూ. మొత్తం – 24,27,015 లక్షల చెక్కులు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి పంపిణీ చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి, ముఖ్యమంత్రి సహాయ నిధి నిధులు వెంటనే విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు భాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా వర్ధమాన కవి, గణిత శాస్త్ర అధ్యాపకులు,రచయిత ఎం.ఎండి రఫీ కి ఘన సత్కారము

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

నంద్యాల జిల్లా సాహితీ స్రవంతి మరియు మిడి టౌన్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ కవితా దినోత్సవం సీనియర్ న్యాయవాది శ్రీనివాసమూర్తి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ప్రపంచ భాషలలో తెలుగు భాష సులభమైనది, మాధుర్యమైనది, తెలుగు భాష ప్రపంచంలో మంచి గుర్తింపు ఉన్నదని, సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా పేర్కొన్నారు. విద్యార్థులు తెలుగు భాషలో మంచి ప్రతిభ కలిగి ఉంటే అన్ని కాంపిటీటివ్ పరీక్షలలో ఉత్తీర్ణులు కావచ్చునని చెప్పారు. ఎం.ఎండి.. రఫీ ఎన్నో సాహితీ కార్యక్రమాలలో పాల్గొంటూ తెలుగు భాషకు ఎంత సేవ చేశారని కొనియాడారు. వీరి రచనలు కవిత్వము సులభ శరీరంలో ఉంటుందని తెలిపారు. కళారాధన ప్రధాన కార్యదర్శి రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాల పట్టణము లో మంచి కవులు,కళాకారులు, రచయితలు, సాహితీవేత్తలు ఉన్నారని పేర్కొన్నారు. ప్రపంచ స్థాయిలో నంద్యాలకు చెందిన కవులు రచయితల కు మంచి గుర్తింపు ఉందని పేర్కొన్నారు. బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది వెదుర్ల రామచంద్రారావు మాట్లాడుతూ కవులు కవిత్వముతో సమాజంలో మార్పు తీసుకుని రావచ్చు అని కొనియాడారు. కత్తి కంటే కలము మిన్న అనే సూత్రము ద్వారా కవులు ఎన్నో పుస్తకాలు రచనలు చేయాలన్నారు. కృత్రిమ మేధస్సు ఉపయోగించడం కంటే పుస్తకాలను చదవడం వల్ల లాభదాయకంగా ఉంటుందన్నారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు కేశవమూర్తి మాట్లాడుతూ కవులను, కళాకారులను నేటి సమాజము సాంప్రదాయ బద్ధంగా గౌరవించాలన్నారు. రఫీ భవిష్యత్తులో ఎన్నో అవార్డులు, పురస్కారాలు, రచనలు,చేయాలని పేర్కొన్నారు. కవితలు రాయడం, వ్యాసాలు



రాయడం,సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనడం చాలా సంతోషం అన్నారు. కవి, రచయిత, ఎం ఎండి రఫీ మాట్లాడుతూ కవులు, రచయితలు కుటుంబ వ్యవస్థలో మానసిక ప్రశాంతత, సేవాభవముతో కవి సమ్మేళనాలలో పాల్గొంటూ భావాలను వ్యక్తం చేయాలన్నారు. ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా “ఉగాది – రంజాన్ విశిష్టత“ కవితా శీర్షికతో రాగయుక్తంగా చదివి వినిపించారు. ఎం.ఎండి.రఫీ గారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాహితీ వేత్తలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, కళాకారులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం





**--టిడిపి సీనియర్ నాయకులు మా పెద్దనాయుడు**

**ఆదోని రూరల్ (పల్లె వెలుగు)**

ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజల ప్రాణాలను కాపాడే ఒక గొప్ప సంక్షేమ పథకమని, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఇది కొండంత అండగా నిలుస్తోందని టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు అన్నారు. ఆదోని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, ఆదివారం ఆదోనిలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు నియోజకవర్గానికి చెందిన 30 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 12,63,680 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడుతూ గత 18 నెలల కాలంలో ఆదోని నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో సంక్షేమ ఫలాలు అందజేశామని తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 519 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 1,85,63,758 కోట్ల ఆర్థిక సహాయాన్ని సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించినట్లు వివరించారు. మరో 267 మందికి సంబంధించిన చెక్కులు రావాల్సి ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నుండి సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఆసుపత్రి ఖర్చులు భరించలేని దీన స్థితిలో ఉన్న పేదలకు ఈ నిధి ఎంతో ఉపయుక్తంగా ఉందని, ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం చూపిస్తున్న శ్రద్ధకు ఇది నిదర్శనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రపల్లెలో వృషభ రాజాల సమరం

**29న భారీ ఎడ్ల బండ్ల లాగుడు పోటీలు**

**పల్లె వెలుగు -**



ప్యాపిలి మండలం, చంద్రపల్లె గ్రామంలో వెలసిన శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం వద్ద శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని ఈ నెల 29-03-2026 ఆదివారం నాడు భారీ ఎడ్ల బండ్ల లాగుడు పోటీలు రాతిదూలము పందెము నిర్వహించనున్నారు. సీనియర్ విభాగంలో నిర్వహించనున్న ఈ పోటీలలో గెలుపొందిన వృషభ రాజములకు భారీ నగదు బహుమతులు అందజేయనున్నట్లు గ్రామ పెద్దలు మరియు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి రూ. 50,016/-, ద్వితీయ బహుమతి రూ. 40,016/-, తృతీయ బహుమతి రూ. 30,016/-, నాల్గవ బహుమతి రూ. 20,016/-, ఐదవ బహుమతి రూ. 15,016/-, ఆరవ బహుమతి రూ. 10,016/-, ఏడవ బహుమతి రూ. 6,016/- తో పాటు రూ. 5,000/- విలువైన కన్సోలేషన్ బహుమతి కూడా అందజేయబడుతుంది. పోటీలో పాల్గొనే వారు ఉదయం 8:30 గంటలకు చీటీలు తీసుకోవాలని, ప్రవేశ రుసుము రూ. 500/ నిర్ణయించామని నిర్వాహకులు తెలిపారు. ప్రతి జతకు 20 నిమిషాల సమయం కేటాయించడం జరుగుతుందని, కమిటీ నిర్ణయమే ఫైనల్ అని స్పష్టం చేశారు. డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి, కోట్ల సుజాతమ్మల ఆశీస్సులతో జరగనున్న ఈ పోటీలకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, రైతులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. మరింత సమాచారం కోసం 9000073841 చిరంజీవి, 9494084380 (ఎం. సురేష్) నంబర్లను సంప్రదించగలరు.

# శాలివాహనుడి స్ఫూర్తితో కుమ్మరులు రాజ్యాధికారం చేపట్టాలి



**హైదరాబాద్. మార్చి 22 (పల్లె వెలుగు ):**

శాలివాహన ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ టాంక్ బండ్ వేదికగా శాలివాహనుడి జయంతి వేడుకలు ఘణంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర శాఖ అద్యక్షులు 'తెలంగాణ ఎకనామిక్ ఫోరం అధ్యక్షులు రచయిత' కాలమిస్ట్' నేదునూరి కనకయ్య ప్రసంగిస్తూలి శాలివాహనుడు కుమ్మరుల ముద్దు బిడ్డని చారిత్రక పురుషుడని , భారతదేశంను పాలించిన రాజులలో గొప్పవాడని ఈ వీరుని పేరున శాలివాహన శకం ప్రారంభమైందని , విదేశీ రాజుల గుండెల్లో నిద్రపోయిన సింహస్వప్నమని బహుజనులకు స్ఫూర్తి ప్రదాత విక్రమార్కున్ని జయించిన వీరుడు కుమ్మరులు,బహుజనులు శాలివాహనుడిని స్ఫూర్తిగా తీసుకుని రాజ్యాధికారం చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా గౌరవ అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దాశరథి సాహిత్య అవార్డ్ గ్రహీత ప్రముఖ రచయిత అన్నవరం దేవేందర్( బువ్వ కుండ దీర్ఘ కవిత రచయిత)లి మాట్లాడుతూ కుమ్మర కులంలో జన్మించిన శాలివాహనుడు రాజ్యం ఏలడశీ ఆదర్శనీయమన్నారు.శాతవాహనులే శాలివాహనులని దక్షిణ భారతదేశం పాలించడంతో పాటు ఉజ్జయినినీ రాజదానిగా చేసుకునీ ఉత్తర భారతదేశంను పాలించిన విక్రమార్కున్ని ఓడించగా భారతదేశం అంతా శాలివాహనుడి ఏలుబడిలోనికి వచ్చిందన్నారు.తెలంగాణ బీసీ రచయితల సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ రచయిత గాజోజు నాగభూషణం మాట్లాడుతూ శాతవాహనులు కోటిలింగాలను, ప్రతిష్ఠానపురంను,ధాన్యకటకంలను రాజదానులుగా చేసుకుని 400 సం""రాలకు పైగా 32 మంది రాజులు పాలించారు అని అన్నారు.డిగ్రీ కాలేజీ తెలుగు లెక్చరర్ రచయిత బుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూహాలుడు,గౌతమిపుత్ర శాతకర్ణి, పులోమావి, యజ్ఞశ్రీ శాతకర్ణి ముఖ్యులనీ, స్త్రీల అభివృద్ధికి సంక్షేమానికి అత్యంతగౌరవం ఇచ్చారన్నారు.శాలివాహనుడు 400,000వేలకు పైగా పద్యాలు రచించారనీ రాజకవనీ అన్నారు.కుమ్మర సంఘాల నాయకులు మాట్లాడుతూ కుమ్మరులు ఐక్యంకావాలని ఐక్యతతో బలంపుంజుకునీ చైతన్యమై శాలివాహనుడిని ఆదర్శంగా తీసుకొని ఆత్మగౌరవంతో హక్కుల రక్షణకు ముందుకు సాగాలన్నారు.కుమ్మర సామాజిక వర్గానికి చెందిన మహాపురుషులు శాస్త్రవేత్తలు రచయితల వర్ధంతులు 'జయంతుల నిర్వహణలో బి 'సి వర్గాలను బహుజనులు భాగస్వాములు చెయ్యటానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు.శాలివాహన జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని కోరుతూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయనైనది.బిక్షపతి లక్ష్మీనారాయణ జి పి రావు శ్యాంకుమార్ శ్రీనివాస్ రూపేష్ పూర్ణచందర్ మహేందర్ శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.శాలివానుని విగ్రహానికి పూల మాల వేసిజయంతిఉత్సవాన్నీ ఘనంగా నిర్వహించారు.

# అలరించిన బాలమేళా (వార్షికోత్సవం)








**నంద్యాల బ్యూరో మార్చి 22 (పల్లె వెలుగు ):**

నంద్యాల జిల్లా, సంఘమిత్ర సేవా సమితి, సేవా బస్తీల్లో, పాఠశాల విద్యార్థుల కొరకు, పాఠశాల సమయం తరువాత నిర్వ హిస్తున్న అభ్యాసికల బాలమేళా (వార్షికోత్సవం) స్థానిక ప్రథమ నంది కళ్యాణమండపంలో వైభవంగా జరిగింది.అన్న దానం మహా దానం విద్యా దానం అంతఃపరః అన్నది ఆర్యోక్తి ఆకలిగొన్న వాడికి సంతృప్తి కరంగా అన్నం పెట్టడం అన్నది చాలా గొప్ప విషయం. అందుకే ఆ దానాన్ని మహా దానం అన్నారు.దానికంటే విద్యా దానం గొప్పదెలా అయ్యిందంటే, ఒక్క పూట భోజనం పెడితే ఆరు గంటల తరువాత మళ్లీ ఆకలేస్తుంది. ఇంకెవరైనా దాత రాక పోతాడా అని దిక్కులు చూస్తాడు. అదే ఆ అన్నం సంపాదించుకునే విద్యా దానం చేస్తే, జీవిత మంతా తన కడుపు నింపు కోవటమే కాదు, తన తోటి నలుగురికి ఉపాధి చూపి వారి కడుపులు కూడా నింప గలడు.మన సంఘమిత్ర సేవా సమితి మనందరి సహకారంతో ఎన్నో ఉదాత్తమైన సేవా కార్యక్రమాలతో పాటు, సేవా బస్తీల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులకు అభ్యాసికలు (ఉచిత ట్యూషన్ సెంటర్లు) ఏర్పాటు చేసి వారికి చదువుతో పాటు, తల్లి దండ్రులను, పెద్దలను, సమాజాన్ని, దేశాన్ని గౌరవించి, ప్రేమించే ఆదర్శవంతమైన సంస్కారాన్ని అందించి బస్తీ లలో ఉన్న విద్యార్థుల సర్వాంగీణ వ్యక్తిత్వ వికాసానికి కృషి చేస్తున్నది.వారు అక్కడ పొందిన సంస్కారాన్ని బాల మేళాలు ఏర్పాటు చేసి సమాజానికి పరిచయం చేయడం ఆనవాయితీ.సదరు కార్యక్రమం ఆదివారం ఉదయం గౌరవ అతిథుల జ్యోతి ప్రజ్వలన, అర్చన, మాలార్పణ, భగవాధ్వజ ఆవిష్కరణ తదుపరి సంఘమిత్ర ప్రారంభం నుండి చేపట్టిన అనేక సామాజిక సేవా కార్యక్రమాల ఛాయాచిత్ర ప్రదర్శన ప్రారంభోత్సవం జరిగింది. అతిథులను సగౌరవంగా సంఘమిత్ర విద్యార్థుల ఘోష్ ప్రదర్శనతో వేదిక వద్దకు ఆహ్వానించడం జరిగింది.తదుపరి సంఘమిత్ర అధ్యక్షులు చిలుకూరి శ్రీనివాస్ అధ్యక్షతన, ముఖ్య అతిథి ప్రముఖ వ్యాపార వేత్త వంకదార శివప్రసాద్, లైఫ్ హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ లక్ష్మీ సౌజన్య, రామకృష్ణ విద్యాసంస్థల డీన్ శ్రీమతి గడ్డం ప్రగతి, ప్రముఖ వ్యవసాయ దారులు శ్రీ దేవన వెంకట రెడ్డి, ప్రధాన వక్త, క్షేత్ర సేవా ప్రముఖ్ మాన్య శ్రీ ఎక్కా చంద్ర శేఖర్ తదితరులు వేదికపై ఆసీనులయ్యారు.చిన్నారుల ప్రదర్శనలు సనాతన సంస్కృతీ సంప్రదాయాలను, ఆధ్యాత్మిక సంపదను, పర్యావరణ పరిరక్షణ, దేశానికి పట్టుకొమ్మలైన గ్రామీణ కళలైన, కోలాటం, యోగచాప్ లాంటి కళలను, శాస్త్రీయ నృత్యాలను సభికులకు పరిచయం



చేస్తూ ఆద్యంతం ఉల్లాసోత్సాహాలతో ఉర్రూత లూగించాయి.ప్రధాన వక్త సందేశంలో ప్రభుత్వం కోట్ల బడ్జెట్ తో సంపూర్ణంగా చేయలేని ఎన్నో సామాజికోద్ధరణ కార్యక్రమాలను, సామాజిక భాగస్వామ్యంతో ఎన్నో రెట్లు విలువైన సామాజిక ఉద్ధరణ కార్యక్రమాలు చేయవచ్చని సేవా భారతి (సంఘమిత్ర) నిరూపించిందని తెలియ జేశారు. సంఘమిత్ర సాధించిన స్ఫూర్తిదాయకమైన విజయ గాథలను వివరించారు. సదరు కార్యక్రమంలో సంఘ్ జ్యేష్ఠ కార్యకర్తలు, సంఘమిత్ర కార్యవర్గ సభ్యులు, హితైసులు, అభ్యాసికల విద్యార్థులు, వారి తల్లి దండ్రులు, ఆయా గ్రామాల పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం విజయం కోసం శ్రమించిన అభ్యాసికల ఉపాధ్యాయులను డాక్టర్ లక్ష్మీ సౌజన్య సత్కరించారు.

## వాన గండం గడిస్తే 'వరి'రతనాల పంటే

**దొర్నిపాడు మార్చ్ 22 పల్లె వెలుగు న్యూస్**



రైతులు వానకారు లోసాగుచేసిన వరిపంట కు పెట్టుబడి ఎక్కువే అయిన రైతులుఆశించినంత మేరకుదిగుబడి రాలేదు ఎండాకాలంలో సాగుచేసిన వరి పంట సాగుకు ఎరువులు రసాయనిక మందులు తక్కువైన పంట ఆశాజనకంగా గింజ దశలో పంట ఉంది, వాన గండం నుండి గట్టెక్కి గడిస్తే రైతులు ఆశించినంత రీతిలో దిగుబడి వస్తుందని పంట సాగుచేసిన దొర్నిపాడు రైతన్నలు అంటున్నారు, మార్చి చివరివారం నుండి ఏప్రిల్ నెలలో వర్షాలు రాకుంటే వరి రతనాల పంట పండుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు, వానకారు లో సాగు చేసిన వరి పంటకు కౌలు పెట్టుబడులు అధికమనే చెప్పవచ్చు, పెట్టుబడి ఎక్కువ దిగుబడి తక్కువ రావడంతో రైతులు నష్టపోయారు, అయిన వరి పంటపై ఆశ చంపుకోలేక ఎండ కారులో వరి పంట సాగు చేశారు ,వర్షాలు రాకుండా గిట్టుబాటు ధరలు ఉంటే రైతులు లాభాలను చవిచూస్తారు.

## ప్రపంచ రికార్డు సృష్టించిన అన్మిష్



**పల్లె వెలుగు విశాఖపట్నం**

విశాఖపట్నంకు చెందిన భూపతిరాజు అన్మిష్ వర్మ ప్రపంచంలోని ఏడు అగ్నిపర్వత శిఖరాలను అత్యంత వేగంగా అధిరోహించి గిన్నిస్ రికార్డు సృష్టించారు. గతంలోని 200 రోజుల రికార్డును కేవలం 92 రోజుల్లోనే అధిగమించారు. మైనస్ 60 డిగ్రీల చలి, ఆహార లేమి వంటి కఠిన సవాళ్లను ఎదుర్కొని రష్యా నుంచి అంటార్కిటికా వరకు సాగిన ఈ సాహసయాత్రను విజయవంతంగా పూర్తి చేసి ఈ ఘనత సాధించారు.

## సీఎం సహాయ నిధి కింద సాయం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 22 :**

ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అయ్యవారి కోడూరు గ్రామస్తుడికి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. ఆదివారం నాడు బుడ్డా స్వగ్రామమైన వేల్పనూరు గ్రామంలో బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న గ్రామానికి చెందిన జూపల్లి బాలనాగమ్మకు 62 వేల రూపాయల రూపాయల సీఎం సహాయ నిధి కింద మంజూరు అయిన చెక్కును ఎమ్మెల్యే బుడ్డా, ఏ కోడూరు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు పట్టు మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. గతంలో ఇదే కుటుంబానికి చెందిన బాలనాగమ్మభర్త జూపల్లె వెంకట స్వామికి లక్ష్యా 30 వేల రూపాయల చెక్కు ను బుడ్డా రాజశేఖర్ రెడ్డి అందజేయడం జరిగింది. ఒకే కుటుంబంలో భార్యాభర్తలకు చెక్కులు అందడం సంతోషించదగ్గ విషయమని వడ్డు మధుసూదన్ రెడ్డి ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఏపీలో మళ్ళీ పాఠశాలల్లో నాట్య శిక్షణకు సర్కార్ సిద్ధం

**పల్లె వెలుగు అమరావతి.**



తెలుగువారి గర్వకారణమైన కూచిపూడి నృత్యానికి పూర్వవైభవం తెచ్చేలా ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. 2017లో ప్రారంభమై 2019లో నిలిచిపోయిన కూచిపూడి శిక్షణ పథకాన్ని పునరుద్ధరించేందుకు సాంస్కృతిక శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. 'నో బ్యాగ్ డే' రోజున విద్యార్థులకు నాట్యం నేర్పేలా ప్రణాళికలు రచిస్తున్నారు. దీనివల్ల వందలాది నాట్య గురువులకు ఉపాధి దొరకడమే కాకుండా వేలాది మంది విద్యార్థులకు మన అపురూప కళను నేర్చుకునే అవకాశం కలుగుతుందని ప్రభుత్వం ఆలోచిస్తుంది.

## పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 22**

పేద ప్రజలకు ఓ వరం లా ముఖ్యమంత్రి సహాయనిధి కింద బాధిత ప్రజలకు ఆర్థిక సహాయం అందుతూ ఉంది. రాజకీయాలకు అతీతంగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద సాయం అందజేయడంలో చొరవ చూపుతూ ఉన్నారు. శ్రీశైలం నియోజకవర్గం లో ఆదివారం బుడ్డా స్వగృహమైన వేల్పనూరు గ్రామంలో 63 మంది బాధితులకు 48 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ పంపిణీ చేశారు. అనారోగ్యాల పాలై ఆసుపత్రులలో చికిత్సలు పొందిన బాధితులకు ఆయా గ్రామ నాయకుల సమక్షంలో సాయం అందజేసి ఎమ్మెల్యే బుడ్డా పేద ప్రజల అభిమానాన్ని చూరగొంటూ ఉన్నారు. బండి ఆత్మకూరు చెందిన పసుపుల చాంద్ భాష కు 89 వేల 380 రూపాయల చెక్కును అందజేశారు. ఇదే గ్రామానికి చెందిన లక్ష్మీకాంత రెడ్డికి 34 వేల రూపాయల చెక్కును అందించారు. కడమల కాలువ గ్రామానికి చెందిన కొప్పుల మేరీకి లక్ష పదివేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే బుడ్డా అందజేశారు. వీరితోపాటు నారాయణపురం, పరమటూరు, బి కోడూరు,పార్నపల్లి గ్రామాలకు చెందిన బాధితులకు కూడా చెక్కులను అందజేశారు. ఆయా గ్రామాలకు చెందిన నాయకుల సమక్షంలో బాధితులు చెక్కులను అందుకున్నారు. నెలలో రెండు దఫాలుగా ఆయా గ్రామాల బాధితులు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కులను అందుకుంటూ ఉన్నారు. అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి కింద బాధితులను ఆదుకుంటూ ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, ఆర్థిక సహాయం మంజూరు చేయిస్తూ ఉన్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి ఆయా గ్రామాల బాధితులు కృతజ్ఞతలు తెలుపుతూ ఉన్నారు.

## హాస్పటల్‌కు డాక్టర్లు గైర్హాజరు -ఎవరి కోసం ఈ ఆసుపత్రి

**కలసపాడు మార్చి 22( పల్లె వెలుగు)**



కడప జిల్లా కలసపాడు మండల ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు, నర్సుల నిర్లక్ష్యం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. పేదలకు ఉచిత వైద్యం అందించాల్సిన ప్రభుత్వ ఆసుపత్రి, ప్రస్తుతం బాధితుల వేదనకు కేంద్రంగా మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆదివారం పేరుతో, లేదా విధుల పట్ల అలసత్వంతో, డాక్టర్లు సమయానికి హాజరుకాకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. మధ్యాహ్నం అయ్యే సరికి కూడా ఆసుపత్రిలో వైద్యులు కనిపించకపోవడంతో, చికిత్స కోసం వచ్చిన రోగులు గంటల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. లక్షల రూపాయల జీతాలు తీసుకుంటున్న ప్రభుత్వ వైద్యులు, తమ బాధ్యతలను విస్మరించి వ్యక్తిగత పనుల్లో నిమగ్నమవుతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. పేద ప్రజలకు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లే స్థోమత లేక, ప్రభుత్వ ఆసుపత్రులకే ఆశ్రయిస్తే అక్కడ కూడా నిర్లక్ష్యం ఎదురవుతుండటం బాధాకరం. ఈ పరిస్థితుల వల్ల చిన్న వ్యాధులు కూడా తీవ్రమవుతున్నాయని, సమయానికి వైద్యం అందక రోగులు ప్రాణాలపైనా ప్రమాదం ఏర్పడుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “డాక్టర్లు విధుల్లో లేకపోతే మేమెక్కడికి వెళ్లాలి? పేదల ప్రాణాలకు విలువ లేదా?” అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్యశాఖ అధికారులు స్పందించి, విధులకు సరిగా రాని డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు కల్పించి, డాక్టర్లు, నర్సులు ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడే నిర్లక్ష్య వైఖరిని తక్షణమే అరికట్టకపోతే, పరిస్థితి మరింత విషమించవచ్చని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## కొత్తూరు సుబ్బారాయుని సన్నిధిలో ఉమ్మడి జిల్లా విజిలెన్స్ ఎస్పీ పూజలు



**పల్లె వెలుగు పాణ్యం**

ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసి యున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో కర్నూలు ఉమ్మడి జిల్లా విజిలెన్స్ ఎస్పీ చౌడేశ్వరి ఐపీఎస్ అధికారి ఆదివారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ శర్మ సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ స్వామివారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వ మంటపము నందు ఆమెను పూలమాలలు, శేష వస్త్రములతో ఘనంగా సత్కరించి, స్వామివారి చిత్ర పటము, ప్రసాదము అందజేశారు . ఈ కార్యక్రమంలో కుమారుడు, బంధువులు, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మూల పెద్దమ్మ అమ్మవారికి ఆదివారం కూడా పోటెత్తిన భక్తజనం





**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**

నంద్యాల జిల్లా గడివేముల మండలం మూల పెద్దమ్మ అమ్మవారి జాతర ఆదివారం కలిసి రావడంతో భక్తజనం బారులు తీయడం జరిగింది. ఆదివారం చాలామందికి సెలవు దినం కావడంతో కాయ కర్పూరం మరియు పొట్టేళ్లను కందూరు చేసేవారీతిలో చాలా సందడిగా మారింది సదుర ప్రాంతాల నుంచి భక్తులు రావడంతో ఆలయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా కమిటీ వారు మరియు ఆలయ చైర్మన్ సంబంధిత అధికారులు భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు సీసీ కెమెరాల పర్యవేక్షణలో భక్తులకు సౌకర్యాలు కల్పించి అమ్మవారి దర్శనం చేసుకునే విధంగా సులువుగా వెళ్లే విధంగా భారీ గేట్లు ఏర్పాటు చేయడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగింది , భక్తులకు ఇతర దూర ప్రాంతాల నుంచి కొలిచిన వారికి కొంగు బంగారంలా తలిచే ఈ పెద్దమ్మవారిని దర్శించుకోవడం ఎంతో సంతోషకరంగా ఉంటుందని సదుర ప్రాంతాల నుంచి భక్తుల భక్తులకు ఇది ఒక నమ్మకం అమ్మవారి కోరిక మేరకు కొంతమంది ఆడ మగ చిన్న పెద్ద అనే తేడా లేకుండా కోరికలు తీర్చే వారికి నమ్మకం ఉన్న భక్తులు కొంతమంది అమ్మవారికి తలనీలాలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం పర్యవేక్షణ మొత్తము ఆలయ అధికారి హనుమంతరావు ఆధ్వర్యంలో మరియు ఆలయ కమిటీ చైర్మన్ దేశం రమణారెడ్డి కమిటీ మెంబర్స్ ఆధ్వర్యంలో భక్తులకు మంచి సౌకర్యం కల్పించడం జరిగినది..

# యర్రగుంట్ల పల్లిలో మార్చి 28న రాష్ట్ర స్థాయి ఎడ్ల బండలాగుడు పోటీలు

**పల్లె వెలుగు -ప్యాపిలి**

ప్యాపిలి మండలం యర్రగుంట్ల పల్లి గ్రామంలో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని ఈనెల 28వ తేదీన భారీ ఎత్తున ‘కిలారి దేశపు ఎడ్ల బండలాగుడు పోటీలు‘ రాతి దూలాల లాగుడు నిర్వహించనున్నట్లు గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆకర్షణీయమైన నగదు బహుమతులు అందజేయనున్నారు. ప్రథమ బహుమతి రూ. 30,000 దాత పోతిరెడ్డి రజనీ కాంత్ రెడ్డి ద్వితీయ బహుమతి రూ. 20,000 దాతలు మెట్టు మనోహర్ రెడ్డి, పొతి రెడ్డి భరత్ రెడ్డి తృతీయ బహుమతి రూ. 15,000 గ్రామ ప్రజల సహకారం నాల్గవ బహుమతి రూ. 10,000 దాత: బొడెపాటి నాగభూషణ్ రెడ్డి ఇవే కాకుండా ఐదు నుంచి ఎనిమిదో స్థానం వరకు నిలిచిన జతలకు కూడా నగదు ప్రోత్సాహకాలు అందించనున్నారు. నిర్వాహకుల వివరాల ప్రకారం, ఈ పోటీల్లో పాల్గొనే వారు రూ. 500 ప్రవేశ రుసుము చెల్లించాల్సి ఉంటుంది. ఎడ్ల ప్రదర్శనలో కేవలం 6 మంది మాత్రమే పాల్గొనాలి. మూడు చర్మ కోలలను మాత్రమే వాడాలని, కమిటీ నిర్ణయమే ఫైనల్ అని స్పష్టం చేశారు. ప్రదర్శనకు కావాల్సిన సామాగ్రిని ఎడ్ల యజమానులే స్వయంగా తెచ్చుకోవాలి. పోటీలకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం 9542774587, 9391825830 6302534018 నంబర్లను



సంప్రదించాలని కోరారు. ఈ వేడుకకు నియోజకవర్గంలోని రైతులు, పాడిప్రియులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని నిర్వాహక కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.

# గోరుమాను కొండ గ్రామంలో పర్యటించిన మాజీ మంత్రి బుగ్గన తనయుడు అర్జున్ రెడ్డి






**బేతంచెర్ల పల్లె వెలుగు ప్రతినిధి (మార్చి 22 ):--**

బేతంచెర్ల మండల పరిధిలోని గోరుమానుకొండ గ్రామంలో పర్యటించిన రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రివర్యులు శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గారి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి ముందుగా గోరుమానుకొండ గ్రామ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు వైసిపి నాయకులు బుగ్గన అర్జున్ రెడ్డి కీ గజమాల తో ఘన స్వాగతం పలికారు అనంతరం గ్రామానికి చెందిన గాజుల శ్రీనివాసులు నిర్వహించిన గ్రామ దేవత సుంకులమ్మ దేవర కార్యక్రమానికి హాజరయ్యారు. అలాగే గ్రామంలోని వైఎస్ఆర్సిపి నాయకులు వారి ఇండ్ల దగ్గరికి వెళ్లి అందరిని ఆప్యాయంగా పలకరించారు ధైర్యంగా ఉండాలని ఏమన్నా సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని అర్జున్ రెడ్డి వారికి తెలిపారు . బుగ్గన అర్జున్ రెడ్డి వెంట ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి మండల వైసీపీ సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, ఎంపీటీసీ మునీశ్వర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు, జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, సొసైటీ మాజీ చైర్మన్ రుద్రవరం నారాయణ, సర్పంచులు చిట్టే వేణుగోపాల్ రెడ్డి, శ్రీరాములు, జయప్రకాష్ రెడ్డి, వైస్ ఎంపీపీ రంగస్వామి, పబ్లిసిటీ వింగ్ వలి భాష, టౌన్ ఉపాధ్యక్షులు అడపాల తిరుమలేష్, మండల ప్రధాన కార్యదర్శి ఎద్దులన్న, వైసిపి నాయకులు కాజా,గూని నాగేశ్వరరావు, సురేంద్ర నాయుడు, కేశవ నాయుడు, గోరుమానుకొండ నాయకులు తిరుపాలు, గోవిందు, భూపాల్, ఎస్ వెంకటేశ్వర్లు, సుంకన్న, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం






--టిడిపి సీనియర్ నాయకులు మా పెద్దనాయుడు

ఆదోని రూరల్ (పల్లె వెలుగు)

ముఖ్యమంత్రి సహాయ నిధి  పేద ప్రజల ప్రాణాలను కాపాడే ఒక గొప్ప సంక్షేమ పథకమని, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఇది కొండంత అండగా నిలుస్తోందని టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు అన్నారు. ఆదోని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, ఆదివారం ఆదోనిలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు నియోజకవర్గానికి చెందిన 30 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 12,63,680 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడుతూ గత 18 నెలల కాలంలో ఆదోని నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో సంక్షేమ ఫలాలు అందజేశామని తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 519 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 1,85,63,758 కోట్ల ఆర్థిక సహాయాన్ని సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించినట్లు వివరించారు. మరో 267 మందికి సంబంధించిన చెక్కులు రావాల్సి ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నుండి సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఆసుపత్రి ఖర్చులు భరించలేని దీన స్థితిలో ఉన్న పేదలకు ఈ నిధి ఎంతో ఉపయుక్తంగా ఉందని, ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం చూపిస్తున్న శ్రద్ధకు ఇది నిదర్శనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెళ్లి అనేది “ జీవితానికి కొత్త ప్రపంచం”







- వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి

ఆదోని (పల్లె వెలుగు):

ఆలూరు నియోజకవర్గంలోని అరికేర గ్రామంలో మండల వైకాపా నాయకుడు వీరేష్ సోదరుని వివాహ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి హాజరయ్యారు, నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ పెళ్లి అనేది ప్రేమతో ప్రారంభమయ్యే కొత్త ప్రయాణమని, ఈ నూతన నవ దంపతులు కలకాలం నిండు నూరేళ్లు పిల్లాపాపలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా నూతన దాంపత్యాన్ని గడపాలని ఆశీర్వదించారు, అనంతరం గ్రామ వైకాపా నాయకులు మరియు యువకులతో పార్టీ కి సంబంధించిన పలు విషయాలను చర్చించారు, ఏ కష్టం వచ్చినా ఎవరు ఉన్నా లేకున్నా, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని వారికి భరోసాను కల్పించారు, అలాగే జగన్ మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రి గా చేసుకోవడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని తెలియజేశారు, పార్టీని నమ్ముకున్న ఏ కార్యకర్తకు అన్యాయం జరగదని, పార్టీ గ్రామ నాయకత్వ నాయకులకు భరోసాని కల్పించి వారిలో నూతన ఉత్సాహాన్ని నింపారు, ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి కురువ శశికళ కృష్ణమోహన్, చిప్పగిరి మండల కన్వీనర్ మారయ్య, హోలగుంద మండల కన్వీనర్ షఫీ, యం.పి.టి.సి దేవరాజు, వైకాపా సీనియర్ నాయకులు హలిగేర కేశం వెంకటరెడ్డి, శేషద్రి రెడ్డి, పచ్చర్లపల్లి రాఘవేంద్ర రెడ్డి, యాటకళ్ళు శ్రీనివాస్ రెడ్డి, దేగులపాడు మల్లి కార్జున, ఓబులేసు, రాజ శేఖర్, నాయకులు మోదీన్ భాష, బంగి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అడవులు, వన్యప్రాణుల రక్షణ అందరి బాధ్యత:డీఆర్వో

మహానంది, పల్లె వెలుగు

వన్య ప్రాణుల సంరక్షణ, అడవుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మహానంది డీఆర్వో హైమావతి పేర్కొన్నారు. ఆదివారం మహానందిలోని పర్యావరణ కేంద్రంలో హైదరాబాద్ కన్జర్వేషన్ సొసైటీ రీజనల్ ఆర్గనైజర్ శ్రీధర్,మనోజ్ ఆద్వర్యంలో  మానవునికి-జంతువుల మధ్య సంఘర్షణలు తొలగించడం, అడవిలో అగ్ని ప్రమాదాలను నివారించడం అంశాలపై పలు గ్రామాల ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు.డీఆర్వో  మాట్లాడుతూ.. అడవుల పెంపుదలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అడవులు సమృద్ధిగా ఉంటేనే అందులో అటవీ జంతువులు సమృద్ధిగా నివసిస్తాయని, వర్షాలు కూడా సకాలంలో




కురుస్తాయన్నారు. అడవుల్లో ప్రమాదవశాత్తు ఏవైనా అగ్ని ప్రమాదాలు సంభవిస్తే వెంటనే అటవి శాఖ అధికారులకు, సిబ్బందికి సమాచారం అందజేయాలన్నారు. ప్రజలు అటవీ ప్రాంతాల్లో కాల్చిన సిగరెట్, బీడీలు, మంటలకు సహకరించే వస్తువులు పడే రాదని చెప్పారు.అడవుల్లో చెట్లను



కొట్టవద్దని, వన్య ప్రాణులను సంరక్షించాలని, వేట సాగించవద్దన్నారు. ఎవరైనా జంతువులకు హాని తలపెడితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ రామకృష్ణ,సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# వేసవిలో ఆరోగ్యానికి సహజ రక్షకుడు



వేసవి కాలం ప్రారంభమయ్యే సరికి ఎండల తీవ్రత పెరిగి శరీరానికి నీటి అవసరం అధికమవుతుంది. ఈ సమయంలో చాలామంది ఫ్రిజ్‌లోని చల్లటి నీటిని తాగేందుకు ఆసక్తి చూపుతారు. అయితే అతిగా చల్లటి నీరు తాగడం వల్ల గొంతు నొప్పి, జలుబు వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా పూర్వకాలం నుంచి ఉపయోగిస్తున్న మట్టి కుండ నీరు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. మట్టి కుండలో ఉండే సూక్ష్మ రంధ్రాలు నీటిని సహజంగా వడపోస్తాయి. ఈ ప్రక్రియలో నీటిలోని మలినాలు తగ్గి, హానికర బ్యాక్టీరియా నియంత్రణలో ఉంటుంది. ఫ్రిజ్ నీటిలా అత్యంత చల్లగా కాకుండా, కుండ నీరు సహజ ఉష్ణోగ్రతకు అనుగుణంగా చల్లబడుతుంది. అందువల్ల గొంతు సమస్యలు, శ్వాసకోశ సమస్యలు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. దీనివల్ల శరీరం సులభంగా ఈ నీటిని స్వీకరిస్తుంది. మట్టి కుండ నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. గ్యాస్, ఎసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయి. వేసవిలో ఎండల వల్ల తగ్గిపోయే శక్తిని తిరిగి పొందడంలో ఇది సహాయపడుతుంది. అలాగే శరీరంలోని గ్లూకోజ్ స్థాయిలను సమతుల్యం చేయడంలో కూడా ఇది ఉపయోగకరంగా ఉంటుంది. మట్టిలో ఉండే ఖనిజాలు నీటిలో కలవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. వేసవిలో చెమట వల్ల వచ్చే చర్మ సమస్యలను తగ్గించడంలో కూడా కుండ నీరు సహకరిస్తుంది. శరీరంలో నీటి శాతం సమతుల్యం కావడం వల్ల అలసట తగ్గి ఉత్సాహం పెరుగుతుంది. కాబట్టి వేసవిలో ఫ్రిజ్ నీటి కంటే మట్టి కుండ నీటిని తాగడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని వైద్యులు సూచిస్తున్నారు.

# అమెరికా యుద్ధ దాహార్తికి బలవుతున్న చిన్న దేశాలు

యుద్ధం వద్దు శాంతి ముద్దు అనే నినాదంతో క్యాండిల్స్ ర్యాలీ

పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య.



పల్లె వెలుగు నంద్యాల రూరల్.

అమెరికా యుద్ధ దాహార్తికి చిన్న దేశాలు బలవుతున్నాయని, యుద్ధం వద్దు శాంతి ముద్దు అనే నినాదంతో నంద్యాలలో నిర్వహించిన క్యాండిల్స్ ర్యాలీలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి. రామచంద్రయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు తదితరులు పాల్గొన్నారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు మురళీధర్ అధ్యక్షతన జరిగిన ఈ ర్యాలీ, బహిరంగ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య మాట్లాడుతూ అగ్రరాజ్యమైన అమెరికా తన ఆయుధాలను అమ్ముకునేందుకు చిన్న, చిన్న దేశాల మధ్య యుద్ధాలను నడిపించి పెద్దన్న పాత్ర పోషిస్తూ ఆయుధాలను అమ్ముకునే దుర్మార్గానికి పాల్పడుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 70 సంవత్సరాలుగా సామ్రాజ్యవాద దేశమైన అమెరికా ఇదే విధానాన్ని అవలంబిస్తుందని, గడాఫీని హతమార్చిందని, అలాగే ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్ ను అన్వాయధాలు ఉన్నాయన్న సాకుతో అతనినీ హతమార్చడం జరిగిందని ఈశ్వరయ్య పేర్కొన్నారు. గల్ఫ్ దేశాలపై తన ఆధిపత్యాన్ని చెలాయించడానికి అమెరికా తన ఆయుధ, మిలిటరీ సంపత్తిని అక్కడ కేంద్రీకరించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రస్తుతం ఇరాన్ పై కూడా యుద్ధం ప్రకటించి అటు ఇజ్రాయిల్ తో కలిసి తన గుత్తాధిపత్యాన్ని  చాటుతుందని విమర్శించారు అమెరికా, ఇజ్రాయిల్, ఇరాన్ యుద్ధం జరుగుతుంటే ఆ యొక్క మంటలు మన ఇంట్లో కూడా వ్యాపిస్తున్నాయని, నేడు గ్యాస్ దొరక్క పోవడానికి ఒక కారణమని, పెట్రోల్ రేట్లు పెరిగి, నిత్యవసర సరుకుల ధరలు మరింత పెరుగుతాయని ఆయన వివరించారు.  వెనిజులా అధ్యక్షుడు ముదురోని కూడా అపహరించారని, అతని యొక్క ప్రైవేట్ సైన్యాన్ని హతమార్చి వెనిజులా నుండి మాదకద్రవాలు విక్రయిస్తున్నాడనే ఆరోపణలతో వెనిజులాలో ముదురోను, అతని భార్యను బందీలుగా చేపట్టడం జరిగిందన్నారు. చమురు నిల్వలను కొల్లగొట్టేందుకే అమెరికా ఇలాంటి దుశ్చర్యలకు  పాల్పడుతుందని, ఇటువంటి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు మన దేశ ప్రధాని మోడీ అడుగులకు మడుగులు ఒత్తుతున్నారని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శిఎన్.రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శిఎస్.బాబాఫక్రుద్దీన్, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి సుంకయ్య, శ్రీనివాసులు, సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు రాధాకృష్ణ, భార్గవ్, సిపిఐ నాయకులు సోమన్న, పట్టణ సహాయ కార్యదర్శి లక్ష్మీదేవితో పాటు సిపిఐ నాయకులు, మహిళా సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాయలసీమ ఉద్యమ కెరటం  చైతన్య గంగిరెడ్డి కి నివాళులు

గంగిరెడ్డి ఆశయ సాధనకు పునరంకితం అవుదాం.

రాయలసీమ సాగునీటి సాధన సమితి.






పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

అనంతపురం జలసాధన సమితి ప్రధాన కార్యదర్శి, సాగునీటి ఉద్యమకారుడు చైతన్య గంగిరెడ్డి  అకాల మరణం రాయలసీమకు తీరని లోటని వక్తలు పేర్కొన్నారు. నంద్యాలలోని రాయలసీమ  సాగునీటి సాధన సమితి ప్రధాన కార్యాలయంలో సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం రాత్రి  నిర్వహించిన సంస్మరణ సభలో కార్యవర్గ సభ్యులు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, రాయలసీమ సాగునీటి హక్కుల సాధనలో ఆయన చూపిన దృఢ సంకల్పం, నిబద్ధత ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం నీటి హక్కుల అమలు దిశగా పునరంకితం అవుదామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో యర్రం శంకర రెడ్డి, ఏర్వ రామ చంద్రా రెడ్డి, చెరుకూరి వెంకటేశ్వర నాయుడు, మహేశ్వర రెడ్డి, మహబూబ్ బాషా, పట్నం రాముడు, రాఘవేంద్ర, అసదుల్లా మియా, నిట్టూరి సుధాకర రావు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులకు ఎస్ఐ శ్రీకాంత్ హెచ్చరిక

**వాహనాలకు రికార్డులు, లైసెన్సులు లేకుంటే కేసు నమోదు**



**దొర్నిపాడు మార్చి 22 పల్లె వెలుగు న్యూస్**

వాహనాలు కలిగిన ప్రతి ఒక్కరూ వాహనానికి సంబంధించిన రికార్డులను అదేవిధంగా లైసెన్సులు ,హెల్మెట్ కలిగి ఉండాలి లేకుంటే కేసు నమోదు చేస్తామని ఎస్సై శ్రీకాంత్ వాహనదారులను హెచ్చరించారు,ఆదివారం మండల కేంద్రమైన దొర్నిపాడు ఆర్ అండ్ బి రహదారిలో వాహనాల తనిఖీ తన సిబ్బంది తో నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలకు గురి కాకుండా సురక్షితంగా ఉండాలంటే వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు అదేవిధంగా ప్రతి వాహనానికి సంబంధించిన రికార్డులను కలిగి ఉండాలన్నారు, రికార్డులు, లైసెన్సు లేని వాహనదారుల పై కేసు నమోదు చేసి వాహనాలు సీజ్ చేస్తామన్నారు, మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామన్నారు, అక్రమ మద్యం నిలువలు ,బిల్డ్ షాపులు మట్కా జూదం వంటి వాటిని నిర్వహించేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నార, వాహనాల తనిఖీలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవిలో నడక ఆరోగ్యాన్ని కాపాడే సరైన సమయం

**ఎండ తీవ్రతతో నడకపై ప్రభావం**

**ఉదయం, సాయంత్రం సమయాల ప్రాధాన్యం**

**జాగ్రత్తలు పాటిస్తేనే పూర్తి ప్రయోజనం**



నడక ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే సులభమైన వ్యాయామం. రోజుకు 10 వేల అడుగులు నడవాలని లక్ష్యంగా పెట్టుకునే వారు రోజురోజుకు పెరుగుతున్నారు. అయితే వేసవి కాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు ఈ లక్ష్యాన్ని సాధించడం కష్టతరం చేస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయికి మించి నమోదవుతుండటంతో పాటు వేడి గాలులు తీవ్రంగా వీచుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 38 నుండి 40 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదవుతున్నాయి. దీంతో బయట నడకకు వెళ్లే వారికి ఆరోగ్యపరమైన ప్రమాదాలు పెరుగుతున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వేసవిలో నడకకు సరైన సమయం ఎంచుకోవడం చాలా ముఖ్యం. ఉదయం 5 గంటల నుండి 7 గంటల మధ్య లేదా సాయంత్రం 6 నుండి 8 గంటల మధ్య నడవడం ఉత్తమమని వైద్యులు సూచిస్తున్నారు. ఈ సమయంలో ఉష్ణోగ్రతలు తక్కువగా ఉండటంతో డీహైడ్రేషన్, వడదెబ్బ వంటి సమస్యలు తగ్గుతాయి. ఉదయం గాలి తాజాగా ఉండటం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు నడవడం ప్రమాదకరమని, ఈ సమయంలో సూర్య కిరణాల తీవ్రత అధికంగా ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నడకను మొదట 20 నుండి 30 నిమిషాలతో ప్రారంభించి, క్రమంగా 60 నిమిషాలకు పెంచుకోవడం మంచిదని సూచిస్తున్నారు. వేసవిలో నడక సమయంలో కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి. ముందుగా నీరు ఎక్కువగా తాగడం అత్యంత ముఖ్యము. నడకకు ముందు, మధ్యలో, తర్వాత కూడా తగినంత నీరు తీసుకోవాలి. అవసరమైతే ఎలక్ట్రోలైట్ పానీయాలు కూడా తీసుకోవచ్చు. డీహైడ్రేషన్‌ను పెంచే కాఫీ, మద్యం వంటి పానీయాలను తగ్గించడం మంచిది. అలాగే సూర్యరశ్మి నుంచి రక్షణ కోసం సన్‌స్క్రీన్, టోపీ, సన్‌గ్లాసెస్ ఉపయోగించడం అవసరం. తేలికపాటి, గాలి సులభంగా చేరే దుస్తులు ధరించడం ద్వారా వేడి ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు. ఇంకా చెట్లు ఎక్కువగా ఉన్న ప్రదేశాలు, పార్కులు వంటి నీడ కలిగిన ప్రాంతాల్లో నడవడం ఉత్తమం. నడుస్తున్నప్పుడు తలనొప్పి, వాంతులు, అలసట, గందరగోళం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆపి విశ్రాంతి తీసుకోవాలి. చిన్న స్థాయి డీహైడ్రేషన్ కూడా శరీరంపై ప్రభావం చూపుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి వేసవిలో నడక చేయాలంటే సరైన సమయాన్ని ఎంచుకోవడం, తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# నర్మెట్టలో ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమం





ప్రభుత్వ పాఠశాలలకే ప్రాధాన్యం. విద్యలో సంస్కరణలతో తెలంగాణ ముందుకు . రైతు భరోసా నిధుల విడుదల, అభివృద్ధి పనులకు శ్రీకారం.విద్యార్థుల భవిష్యత్తుకు నూతన విధానాలు, స్కాలర్‌షిప్ హామీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రైవేటు పాఠశాలలపై ఆధారపడకుండా ప్రభుత్వ బడులను ఎంపిక చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సిద్ధిపేట జిల్లా నర్మెట్టలో నిర్వహించిన 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, విద్యా రంగంలో సమగ్ర మార్పులకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యా వ్యవస్థను అభివృద్ధి చేసి, ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు విద్యాసంస్థలకు మించిన స్థాయికి తీసుకెళ్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం మీట నొక్కి రాష్ట్రవ్యాప్తంగా రైతులకు రైతు భరోసా నిధులను విడుదల చేశారు. అదేవిధంగా నర్మెట్టలో నిర్మించిన ఆయిల్ పామ్ కర్మాగారాన్ని ప్రారంభించి రైతులకు అంకితం చేశారు. జిల్లాలో రూ.775 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు మరికొన్ని ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశారు. ఈ చర్యలతో వ్యవసాయం, పరిశ్రమలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఊతమిస్తామని తెలిపారు. విద్యా రంగంపై ప్రత్యేకంగా స్పందించిన సీఎం, రాష్ట్రంలో లక్షకు పైగా శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉన్నారని, 18 వేల ప్రభుత్వ పాఠశాలలను పూర్తిగా ప్రక్షాళన చేసే బాధ్యత తీసుకున్నామని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 'తెలంగాణ పబ్లిక్ స్కూల్స్'ను ప్రారంభించి, నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు సమగ్ర విద్య అందించనున్నట్లు వెల్లడించారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా ఉదయం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని కూడా ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన ఉపాధ్యాయులు ఉన్నారని సీఎం స్పష్టం చేశారు. కాబట్టి తల్లిదండ్రులు ప్రైవేటు మోజులో పడకుండా తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని సూచించారు. విద్యార్థులలో ప్రతిభను పెంపొందించేందుకు ఆధునిక సదుపాయాలు, నూతన పాఠ్య విధానాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను దేశంలోనే ఆదర్శంగా నిలబెట్టడమే లక్ష్యమని పేర్కొన్నారు. సాంకేతిక నైపుణ్యాలపై కూడా సీఎం ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఇంజనీరింగ్ పూర్తి చేసిన ప్రతీ ఒక్కరికీ ఉద్యోగం వస్తుందనే గ్యారెంటీ లేదని, కానీ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లలో చదివే విద్యార్థులకు ఉపాధి కల్పించే బాధ్యత తమదేనని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఏటీసీల్లో చదువుకునే విద్యార్థులకు ప్రతి నెల రూ.2 వేల చొప్పున స్కాలర్‌షిప్ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. యువత స్వయం సాధికారత సాధించి, ప్రపంచ స్థాయిలో నిలబడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి, ఎంపీలు వేముల నరేందర్ రెడ్డి, రఘునందన్ రావు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం సమగ్ర ప్రణాళికలతో ముందుకు సాగుతోందని నాయకులు పేర్కొన్నారు.ప్రభుత్వ విద్యా వ్యవస్థను దేశంలోనే ఆదర్శంగా నిలబెట్టడమే లక్ష్యమని పేర్కొన్నారు. సాంకేతిక నైపుణ్యాలపై కూడా సీఎం ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఇంజనీరింగ్ పూర్తి చేసిన ప్రతీ ఒక్కరికీ ఉద్యోగం వస్తుందనే గ్యారెంటీ లేదని, కానీ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లలో చదివే విద్యార్థులకు ఉపాధి కల్పించే బాధ్యత తమదేనని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఏటీసీల్లో చదువుకునే విద్యార్థులకు ప్రతి నెల రూ.2 వేల చొప్పున స్కాలర్‌షిప్ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. యువత స్వయం సాధికారత సాధించి, ప్రపంచ స్థాయిలో నిలబడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి, ఎంపీలు వేముల నరేందర్ రెడ్డి, రఘునందన్ రావు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం సమగ్ర ప్రణాళికలతో ముందుకు సాగుతోందని నాయకులు పేర్కొన్నారు.

# రాష్ట్రంలో అన్నదాతల పరిస్థితి దయనీయం :సీపీఐ రాష్ట్ర కార్యదర్శి

**మహానంది, పల్లె వెలుగు**



రాష్ట్రంలో అన్నదాతల పరిస్థితి ప్రస్తుతం అత్యంత దయనీయంగా ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఆదివారం మహానందిలోని ఎస్వీఆర్ కల్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్య మండలి రాష్ట్ర సమితి సమావేశం ప్రజా నాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు చంద్రనాయక్ అధ్యక్షత నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో అన్నదాతలకు సాగునీరు అందక, గిట్టుబాటు ధర లేక, అప్పుల ఊబిలో కూరుకుపోయి ప్రతిరోజూ సగటున 31 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా ప్రభుత్వానికి చలనం లేకపోవడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. రైతు ప్రభుత్వమని రంగు రంగుల ప్రకటనలు ఇచ్చే పాలకులు, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను విస్మరించారని విమర్శించారు. మరోవైపు విద్యా, వైద్య రంగాలను పూర్తిగా కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేశారని, పేదవాడికి చదువు, వైద్యం అందని ద్రాక్షగా మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల ముందు ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ హామీని నిలబెట్టుకోలేక పోయిందన్నారు. ప్రభుత్వ పథకాలను ఎండగాడుతూ నెల 24న అమరావతిలో పట్టిన సమావేశానికి రాష్ట్ర ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కుతోందని మండిపడ్డారు. అమెరికా - ఇరాన్ దేశాల మధ్య యుద్ధ ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు పెరిగి, దేశంలో నిత్యావసరాల ధరలు సామాన్యుడికి భారంగా మారుతున్నాయని, దీనికి కేంద్ర ప్రభుత్వ అనాలోచిత విదేశీ విధానాలే కారణమని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజా కళాకారులు కేవలం వేదికలపై వినోదాన్ని పంచే వారు మాత్రమే కాదని, పాలకుల దౌర్జన్యాలను ఎండగట్టి సమాజంలో విప్లవాత్మక మార్పు కోసం నిరంతరం శ్రమించే అవిశ్రాంత శ్రమజీవులని ఆయన ప్రశంసించారు.ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్ర నాయక్, చిన్నం పెంచలయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామకృష్ణ, కోశాధికారి పిచ్చయ్య, జిల్లా కార్యదర్శి శివయ్య, మహానంది మండల కార్యదర్శి సామియొల్, నాగరాజు, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అధ్యక్షులుగా జలగం సత్యం గౌడ్ నియామకం

తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా సూర్యాపేట పట్టణానికి చెందిన జలగం సత్యం గౌడ్‌ను నియమించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎన్ఎస్ గార్డెన్స్‌లో జరిగిన సమావేశంలో జలగం సత్యం గౌడ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జలగం సత్యం గౌడ్ మాట్లాడుతూ, జిల్లాలో రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు, రియల్ ఎస్టేట్ రంగ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అలాగే తన నియామకానికి సహకరించిన అసోసియేషన్ నాయకులు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు దేవత కిషన్ నాయక్, మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వైన్న శ్రీనివాస రెడ్డి, కోశాధికారి గిరీష్, ఎన్నికల నిర్వహణ అధికారి కొంపెల్లి దశరథతో పాటు కార్యవర్గ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.



# నీరు.. సమానత్వానికి ప్రవహించే దారి

**నీటి వెతుకులాటలో స్త్రీల జీవితాలు**

**మార్చి 22 ప్రపంచ నీటి దినోత్సవం**

**పల్లె వెలుగు**

తెల్లవారుజామున నాలుగు గంటలు. ఇంకా చీకటి వీడలేదు. ఒక మారుమూల గిరిజన గ్రామంలో ఆమె నిద్ర లేచింది. ఆమె మొదటి పని కిలోమీటర్ల దూరంలో ఉన్న నీటి బావికి పయనం. తలపై కుండ, చేతిలో పిల్లవాడు. ఈ చిత్రం భారత దేశంలోనే కాదు, ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది మహిళల దైనందిన జీవితం అంటే ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. ప్రపంచ వ్యాప్తంగా 180 కోట్ల మంది ప్రజలకు ఇంటి ఆవరణలో తాగునీరు అందుబాటులో లేదు. ఈ పరిస్థితిలో మూడింట రెండు వంతుల కుటుంబాల్లో నీటి సేకరణ బాధ్యత మహిళలదే. 53 దేశాల్లోని గణాంకాలు చెప్పేదేమిటంటే మహిళలు, బాలికలు అందరూ కలిసి ప్రతిరోజూ నీటి కోసం కేటాయించే గంటలను లెక్కిస్తే.. 25 కోట్ల గంటలు కేటాయిస్తున్నట్లు తేలింది. ఇది పురుషులు, బాలురు కేటాయించే సమయం కంటే మూడు రెట్లు ఎక్కువ. ఇన్నేళ్ల ప్రపంచాభివృద్ధిలో నేటికీ తాగునీటికి కటకటలాడే పరిస్థితి. ఇప్పుడు వేసవికాలం.. ఈ సమస్య మరింత జఠిలంగా మారుతుంది. మార్చి 22వ తేదీ 'ప్రపంచ నీటి దినోత్సవం" సందర్భంగా ఈ ప్రత్యేక కథనం. మంచినీటి సమస్య అనేది మహిళల వెతలు, అసమానతలకు అద్దం పడుతోంది. నీటి కోసం మహిళలు పడే ఈ వెతలు వారిని అనేక రకాల అసమానతలకు గురిచేస్తున్నాయి. అందులో విద్యాపరమైన అసమానత ఒకటి. నీటి కోసం గంటల కొద్దీ ప్రయాణించాల్సి రావడంతో బాలికలు చదువుకు దూరమవుతున్నారు. పాఠశాలకు వెళ్లాల్సిన వాళ్ల రోజంతా నీటి వెతుకులాటలోనే గడిచిపోతోంది. ఆరోగ్యపరమైన ప్రభావం రెండోది. నీటి భారాన్ని మోస్తూ కిలోమీటర్లు నడవడం వల్ల వెన్నునొప్పి, గర్భసంబంధ సమస్యలు, ఇతర శారీరక సమస్యలు మహిళలను వెంటాడుతున్నాయి. అంతేకాదు, కలుషిత నీటి వల్ల ప్రతిరోజూ ఐదేళ్ల లోపు 1,000 మంది పిల్లలు మరణిస్తున్నారు. శరీరానికి అవసరమైనంత నీటిని తాగకపోవడం వల్ల మరెన్నో అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. అంతేకాదు ఈ నీటి సమస్య ఆర్థిక అసమానతల్ని పెంచుతోందంటే నమ్ముతారా? అవుననే సమాధానం వస్తుంది. ఎందుచేతనంటే నీటి కోసం గంటలు గంటలు వెచ్చించడం వల్ల మహిళలు ఆదాయాన్ని సంపాదించుకునే అవకాశాన్ని కోల్పోతున్నారు. ఇది వారిని ఆర్థికంగా అట్టడుగుకు నెట్టేస్తోంది. ఇవి మాత్రమే కాకుండా రాజకీయ అసమానతలను పెంచుతోందంటే ఆశ్చర్యపోవాల్సిందే. నీటి నిర్వహణ, నిర్ణయాధికారంలో మహిళల ప్రాతినిధ్యం చాలా తక్కువ. ప్రపంచంలోని 14% దేశాల్లో మాత్రమే నీటి నిర్వహణలో మహిళల భాగస్వామ్యానికి యంత్రాంగాలు ఉన్నాయి. ప్రపంచ దేశాల్లో.. ప్రపంచంలోని వివిధ దేశాలు నీటి సమస్యను వివిధ రకాలుగా ఎదుర్కొంటున్నాయి. చైనా ఆదర్శనీయం..ప్రపంచ జనాభాలో 20% ఉన్న చైనా వద్ద మొత్తం మంచినీటి వనరుల్లో 6% మాత్రమే ఉంది. చైనాలో నీటి లభ్యత ప్రపంచ సగటు కంటే 75% తక్కువ. చైనా ప్రభుత్వం చేపట్టిన అతిపెద్ద ప్రాజెక్టు దక్షిణ-ఉత్తర నీటి బదిలీ ప్రాజెక్టు 1950లలో ప్రతిపాదించబడిన ఈ ప్రాజెక్టు 2050 నాటికి పూర్తవుతుంది. ఇప్పటి వరకు దీనికి 6,200 కోట్ల డాలర్లు వెచ్చించారు ఇది త్రీ గోర్జెస్ డ్యామ్ ప్రాజెక్టు కంటే దాదాపు రెట్టింపు. తూర్పు మార్గం, మధ్య మార్గం.. ఇవి 2013, 2014లోనే ప్రారంభమయ్యాయి. ప్రతి సంవత్సరం 2,090 కోట్ల క్యూబిక్ మీటర్ల నీటిని దక్షిణం నుంచి ఉత్తరానికి తరలిస్తున్నాయి. కానీ ఈ ప్రాజెక్టుకు పర్యావరణ, సామాజిక సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. దాదాపు 3,30,000 మంది నిర్వాసితులకు వసతి సౌకర్యాలు ఏర్పాటు చేశాకే ఈ ప్రాజెక్టును ప్రారంభించారు. సింగపూర్ : నాలుగు కుళాయిల వ్యూహంతో నీటి సమస్యను పరిష్కరించుకుంటోంది. స్థానిక జలాశయాలు, మలేషియా నుంచి దిగుమతి, అధునాతన శుద్ధి చేసిన నీరు సముద్ర జలాన్ని మంచినీటిగా మార్చడం. ఆస్ట్రేలియా : వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పునరుద్ధరణపై దృష్టి పెట్టింది. మెల్‌బోర్న్ నగరంలో వర్షపు నీటి సేకరణ తప్పనిసరి. ఇజ్రాయెల్: నీటి కొరత అత్యధికంగా ఉన్న దేశం ఇది. కానీ సముద్ర జలాన్ని మంచినీటిగా మార్చే డీశాలినేషన్ ప్లాంట్లు, వ్యర్థజల శుద్ధి, పునర్వినియోగం ద్వారా నీటి సమస్యను అధిగమిస్తోంది. వ్యవసాయంలో డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక పద్ధతులతో నీటి వినియోగాన్ని 70% తగ్గించింది. మనదేశంలో..భారతదేశంలో నీటి సమస్య బహుముఖంగా ఉంది. 70% కంటే ఎక్కువ మురుగునీరు శుద్ధి చేయకుండానే నదులు, సముద్రాల్లో కలుస్తోంది. దీనివల్ల దేశంలోని మూడు




నుంచి నాలుగు వంతుల నీటి వనరులు కలుషితమవుతున్నాయి. మన దేశంలో 21% కంటే ఎక్కువ వ్యాధులు నీటి సంబంధితమైనవి. ఐదేళ్ల లోపు పిల్లల మరణాలకు ప్రధానకారణం కలుషిత నీరు, పరిశుభ్రత లోపం. తెలంగాణలో.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య నీటి వివాదం చాలా కాలంగా కొనసాగుతోంది. కృష్ణా, గోదావరి నదుల నీటి పంపకమే ఇందుకు ప్రధాన కారణం. చారిత్రకంగా చూస్తే, బచావత్ ట్రిబ్యునల్ నీటి పంపకంలో అనుభవదారు హక్కు ప్రాతిపదికగా తీసుకోవడంతో తెలంగాణకు నష్టం జరిగిందనే వాదన ఉంది. ఏది ఏమైనా ఉమ్మడి రాష్ట్రంలో ఆయా ప్రాంతాలకి సరైన ప్రాజెక్టులు నిర్మించకపోవడం వల్ల నీటి వాటా దక్కలేదన్నది వాస్తవం. మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలు సాగు నీరు లేక వలసల జిల్లాలుగా మారాయి. ఇక్కడి భూములు సాగునీటికి నోచుకోక, ఆక్రమణలకు, కొనుగోళ్లకు గురయ్యాయి. ఇప్పటికైనా నదీ జలాల పంపకంలో న్యాయమైన ప్రాతిపదిక ఉండాలి. ఇరు రాష్ట్రాల మధ్య సామరస్యపూర్వక చర్చలు జరపాలి. చెరువులు, కుంటల పునరుద్ధరణ చేయాలి. ప్రత్యామ్నాయ నీటి వనరుల అభివద్ధి చేపట్టాలి. కేరళలో..కేరళకు భారతదేశంలోనే అత్యధిక వర్షపాతం ఉన్నప్పటికీ, ఫిబ్రవరి-మే మధ్య తీవ్ర నీటి కొరతను ఎదుర్కొంటుంది. భౌగోళిక నిర్మాణం, వేగవంతమైన పారుదల, పెరిగిన కాలుష్యం ఇందుకు కారణాలు. ఈ నేపథ్యంలో కేరళ ప్రభుత్వం చేపట్టిన చర్యలు పరిశీలిస్తే.. న జలనిధి ప్రాజెక్టు ఒకటి. ప్రపంచ బ్యాంకు సాయంతో ప్రారంభించిన ఈ ప్రాజెక్టు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కమ్యూనిటీ ఆధారిత నీటి సరఫరా వ్యవస్థలు ఏర్పాటు చేశారు. వర్షపు నీటి సంరక్షణ తప్పనిసరి. అన్ని కొత్త భవనాల్లో వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థ తప్పనిసరి చేశారు. స్థానిక జల వనరుల పునరుద్ధరణ చేపట్టారు. చెరువులు, బావుల పునరుద్ధరణకు ప్రత్యేక కార్యక్రమం. జన భాగస్వామ్యం ప్రధానం. నీటి నిర్వహణలో స్థానిక సంఘాలు, మహిళా సంఘాల భాగస్వామ్యాన్ని నిర్ధారించడం. పర్యావరణం.. ప్రభావాలు..నీటి సమస్యకు పర్యావరణ కోణం చాలా లోతైనది. వాతావరణ మార్పులు, అతివృష్టి-అనావృష్టి, హిమానీనదాల కరుగుదల అన్నీ పరస్పరం అనుసంధానించబడి ఉన్నాయి. చైనాలోని టిబెటన్ పీఠభూమి "మూడవ ధవం" అని పిలువబడే ప్రాంతం. గత అర్ధ శతాబ్దంలో 3-3.5 డిగ్రీల సెల్సియస్ వేడెక్కింది. దీనివల్ల హిమనీనదాలు వేగంగా కరుగుతున్నాయి. 1950ల నుంచి 82% హిమనీనదాలు వెనక్కి మళ్లాయి. 20% కంటే ఎక్కువ మంచు కప్పబడటంతో అదృశ్యమైంది. యాంగ్జీ నదిలో హిమానీనదాల ప్రవాహం 1990ల నుంచి 13.9% తగ్గింది. 2030 నాటికి ఇది మరింత తీవ్రమవుతుందని భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. పర్యావరణ వ్యవస్థలకు నీరు ఎంత ముఖ్యమో అర్థం చేసుకోవాలి. ఒక చెట్టు బతకడానికి, ఒక చేప జీవించడానికి, ఒక పక్షి ఆహారం సంపాదించుకోవడానికి నీరు తప్పనిసరి. నీటి వనరులు కలుషితమైనప్పుడు, ఎండిపోయినప్పుడు మొత్తం పర్యావరణ వ్యవస్థ కుప్పకూలుతుంది. గిరిజనుల నీటి వెతలు.. ఇప్పటివరకూ మాట్లాడుకున్న సమస్యలు ఒక ఎత్తు.. గిరిజన ప్రాంత ప్రజల నీటి వెతలు మరో ఎత్తు. గిరిజన ప్రాంతాల్లో నీటి సమస్య మరింత తీవ్రంగా ఉంది. కొండ ప్రాంతాలు, అటవీ ప్రాంతాల్లో నివసించే గిరిజనులకు మౌలిక సదుపాయాలు చేరవు. నీటి కోసం వారు పడే వెతలు అపారం. మధ్యప్రదేశ్‌లోని బైగా గిరిజనులకు వర్షాకాలంలో మాత్రమే నీరు అందుబాటులో ఉంటుంది. మిగిలిన కాలం కిలోమీటర్ల దూరం నడిచి నీరు తెచ్చుకోవాల్సిందే. ఒడిశాలోని దొంగరియా కొండ గిరిజనులు కొండలపై నివసిస్తారు. వీరికి నీటి వనరులు చాలా దూరంలో ఉంటాయి. మహిళలు, పిల్లలు ప్రతిరోజూ 4-5 కిలోమీటర్లు నడవాల్సి వస్తుంది. పరిష్కారాలు : గిరిజన ప్రాంతాల్లో చిన్న చిన్న నీటి సంరక్షణ నిర్మాణాలు. వర్షపు నీటి సంరక్షణకు ప్రోత్సాహం. గిరిజనుల భాగస్వామ్యంతో నీటి ప్రాజెక్టులు. సాంప్రదాయ నీటి నిర్వహణ పద్ధతుల పునరుద్ధరణ. నీటి వనరుల చుట్టూ హక్కుల రక్షణ. ఆంధ్రప్రదేశ్‌లో.. నీటి పారుదల విధానాలు.. వాగ్దానాలకు, వాస్తవాలకు మధ్య అగాధం. ప్రధానం. నీటి నిర్వహణలో స్థానిక సంఘాలు, మహిళా సంఘాల భాగస్వామ్యాన్ని నిర్ధారించడం. పర్యావరణం.. ప్రభావాలు..నీటి సమస్యకు పర్యావరణ కోణం చాలా లోతైనది. వాతావరణ మార్పులు, అతివృష్టి-అనావృష్టి, హిమానీనదాల కరుగుదల అన్నీ పరస్పరం అనుసంధానించబడి ఉన్నాయి. చైనాలోని టిబెటన్ పీఠభూమి "మూడవ ధవం" అని పిలువబడే ప్రాంతం. గత అర్ధ శతాబ్దంలో 3-3.5 డిగ్రీల సెల్సియస్ వేడెక్కింది. దీనివల్ల హిమనీనదాలు వేగంగా కరుగుతున్నాయి. 1950ల నుంచి 82% హిమనీనదాలు వెనక్కి మళ్లాయి. 20% కంటే ఎక్కువ మంచు కప్పబడటంతో అదృశ్యమైంది. యాంగ్జీ నదిలో హిమానీనదాల ప్రవాహం 1990ల నుంచి 13.9% తగ్గింది. 2030 నాటికి ఇది మరింత తీవ్రమవుతుందని భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. పర్యావరణ వ్యవస్థలకు నీరు ఎంత ముఖ్యమో అర్థం చేసుకోవాలి. ఒక చెట్టు బతకడానికి, ఒక చేప జీవించడానికి, ఒక పక్షి ఆహారం సంపాదించుకోవడానికి నీరు తప్పనిసరి. నీటి వనరులు కలుషితమైనప్పుడు, ఎండిపోయినప్పుడు మొత్తం పర్యావరణ వ్యవస్థ కుప్పకూలుతుంది. గిరిజనుల నీటి వెతలు.. ఇప్పటివరకూ మాట్లాడుకున్న సమస్యలు ఒక ఎత్తు.. గిరిజన ప్రాంత ప్రజల నీటి వెతలు మరో ఎత్తు. గిరిజన ప్రాంతాల్లో నీటి సమస్య మరింత తీవ్రంగా ఉంది. కొండ ప్రాంతాలు, అటవీ ప్రాంతాల్లో నివసించే గిరిజనులకు మౌలిక సదుపాయాలు చేరవు. నీటి కోసం వారు పడే వెతలు అపారం. మధ్యప్రదేశ్‌లోని బైగా గిరిజనులకు వర్షాకాలంలో మాత్రమే నీరు అందుబాటులో ఉంటుంది. మిగిలిన కాలం కిలోమీటర్ల దూరం నడిచి నీరు తెచ్చుకోవాల్సిందే. ఒడిశాలోని దొంగరియా కొండ గిరిజనులు కొండలపై నివసిస్తారు. వీరికి నీటి వనరులు చాలా దూరంలో ఉంటాయి. మహిళలు, పిల్లలు ప్రతిరోజూ 4-5 కిలోమీటర్లు నడవాల్సి వస్తుంది. పరిష్కారాలు : గిరిజన ప్రాంతాల్లో చిన్న చిన్న నీటి సంరక్షణ నిర్మాణాలు. వర్షపు నీటి సంరక్షణకు ప్రోత్సాహం. గిరిజనుల భాగస్వామ్యంతో నీటి ప్రాజెక్టులు. సాంప్రదాయ నీటి నిర్వహణ పద్ధతుల పునరుద్ధరణ. నీటి వనరుల చుట్టూ హక్కుల రక్షణ. ఆంధ్రప్రదేశ్‌లో.. నీటి పారుదల విధానాలు.. వాగ్దానాలకు, వాస్తవాలకు మధ్య అగాధం.అది సెప్టెంబర్ 2025. ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన ప్రకటనలు విపక్షాలను, మీడియాను, ప్రజలను ఉద్రూతలూగించాయి. "రాష్ట్రాన్ని కరవు రహితంగా మారుస్తాం. రూ.70,000 కోట్లతో నీటి పారుదల ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. నదులన్నింటినీ అనుసంధానం చేస్తాం." ఈ మాటలు వింటుంటే ఆంధ్రప్రదేశ్ రైతుల కళ్లలో ఆశల దీపాలు వెలిగాయి. ముఖ్యంగా రాయలసీమ రైతులకు ఈ మాటలు అమృతం లాంటివి. ఎందుకంటే వారి భూమి నీటి కోసం ఎన్నో ఏళ్లుగా తపించిపోతోంది. కానీ ఈ వాగ్దానాలు, ప్రణాళికలను కాస్త లోతుగా పరిశీలిస్తే కొన్ని ప్రశ్నలు, కొన్ని సందేహాలు తలెత్తకమానవు. పోలవరం ప్రాజెక్టు ఎన్నిసార్లు గడువు మీరింది? నదుల అనుసంధానం వల్ల పర్యావరణానికి ఏమవుతుంది? రాయలసీమకు నీరు నిజంగా అందుతుందా? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానం వెతకడానికి ఒక చిన్న ప్రయత్నం. గతం నేర్పిన పాఠాలు.. చరిత్ర మనకు ఒక విషయం నేర్పిస్తుంది. ఎన్నికల సమయంలో వచ్చే వాగ్దానాలు, ప్రకటనలు చాలావరకు కాగితాలకే పరిమితమవుతాయి. 2014-19 మధ్య కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం నీటి పారుదలపై రూ.68,417 కోట్లు ఖర్చు చేసింది. ఇప్పుడు చంద్రబాబు మళ్లీ అధికారంలోకి వచ్చి రూ.70,000 కోట్లు ఖర్చు చేస్తామని చెప్తున్నారు. అంటే దాదాపు అదే మొత్తం. కానీ ఈ సారి పరిస్థితులు వేరు. రాష్ట్రం విడిపోయిన తర్వాత ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉంది. కరోనా, ప్రకృతి విపత్తులు, ఇతర అనివార్య ఖర్చులు వీటన్నింటి మధ్య ఇంత భారీ మొత్తాన్ని సమకూర్చుకోవడం సాధ్యమేనా? నిధుల కోసం కేంద్రంపై ఆధారపడక తప్పదు. కేంద్రం ఎంతవరకు సహకరిస్తుందో చెప్పలేం. ఒక్క ఏడాదిలో రూ.12,454 కోట్లు ఖర్చు చేశారని సీఎం చెప్పారు. ఇది గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ఖర్చు చేసిన రూ.28,376 కోట్ల కంటే ఎక్కువే. కానీ ఇక్కడ ఒక విషయం గమనించాలి. గత ప్రభుత్వం కరోనా మహమ్మారిని ఎదుర్కొంది. ఆ సమయంలో అన్ని శాఖలకూ నిధులు కుదించాల్సి వచ్చింది. అంతేకాదు, కేవలం ఖర్చు చేసిన మొత్తం ముఖ్యం కాదు. ఆ ఖర్చు వల్ల ఎంతమంది రైతులకు నీరు అందింది? ఎన్ని ఎకరాల సాగు పెరిగింది? అనేది కూడా చూడాలి. ఇప్పటివరకు ఈ గణాంకాలు మాత్రం అందుబాటులో లేవు.వనరులు కలుషితమైనప్పుడు, ఎండిపోయినప్పుడు మొత్తం పర్యావరణ వ్యవస్థ కుప్పకూలుతుంది.

# హైదరాబాద్‌లో ఘనంగా బీహార్ దివస్ వేడుకలు

- గవర్నర్ పాల్గొనడం విశేషం
- లోక్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమం
- బీహార్ చరిత్ర, వారసత్వంపై గవర్నర్ ప్రసంగం
- 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' ఆత్మను ప్రతిబింబించిన వేడుకలు



తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మరియు రాష్ట్ర ఫస్ట్ లేడీ జానకి శుక్లా హైదరాబాద్‌లోని లోక్ భవన్‌లో నిర్వహించిన బీహార్ దివస్ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన అతిథులకు, పాల్గొన్నవారికి గవర్నర్ శుభాకాంక్షలు తెలియజేశారు. బీహార్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన మార్చి 22, 1912ను గుర్తుచేస్తూ గవర్నర్ ప్రసంగించారు. బీహార్ దేశ చరిత్రలో కీలక పాత్ర పోషించిన రాష్ట్రంగా నిలిచిందని, స్వాతంత్ర్యం తర్వాత కూడా దేశ అభివృద్ధిలో భాగస్వామిగా కొనసాగుతోందని తెలిపారు. సంస్కృతి, ఆధ్యాత్మికత, రాజకీయాలు, విద్య రంగాల్లో బీహార్ చేసిన కృషిని ప్రశంసించారు. ప్రాచీన కాలం నుంచి బీహార్‌కు ఉన్న గొప్ప చరిత్రను గవర్నర్ ప్రస్తావించారు. నాళంద, విక్రమశిల విశ్వవిద్యాలయాలు విజ్ఞాన కేంద్రాలుగా వెలుగొందిన విషయాన్ని గుర్తుచేశారు. బోధ్ గయలో బుద్ధుడు జ్ఞానోదయం పొందిన ప్రదేశం బీహార్‌లోనే ఉండటం ఆ రాష్ట్రానికి ప్రత్యేకతని పేర్కొన్నారు. భారత మేధో, ఆధ్యాత్మిక వారసత్వంలో బీహార్ కీలక స్థానాన్ని సంపాదించిందని అన్నారు. ఈ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వ 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' కార్యక్రమం కింద నిర్వహించడం జరిగింది. రాష్ట్రాల మధ్య సాంస్కృతిక మార్పిడి, ఐక్యతను పెంపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. తెలంగాణలో బీహార్ దివస్ జరుపుకోవడం దేశ ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా బీహార్ గవర్నర్ వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. అలాగే బీహార్ పర్యాటక శాఖ రాష్ట్ర చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే ప్రదర్శనను అందించింది. ఈ వేడుకలకు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దానా కిషోర్, అదనపు డీజీ విజయ్ కుమార్ సహా పలువురు అధికారులు, హైదరాబాద్‌లో నివసిస్తున్న బీహార్ ప్రజలు హాజరయ్యారు.

# మధిరలో కోల్డ్ స్టోరేజీ అగ్నిప్రమాదం

**బాధితులకు ప్రభుత్వం అండ**

**ప్రమాద స్థలాన్ని పరిశీలించిన భట్టి విక్రమార్క**



**పల్లె వెలుగు**

మధిర మండలం ఆత్కూరులోని శ్రీ సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజీలో చోటుచేసుకున్న అగ్నిప్రమాద ఘటనపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు స్పందించారు. ఈరోజు ప్రమాద స్థలాన్ని స్వయంగా పరిశీలించి, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఘటనలో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కోల్డ్ స్టోరేజీలో జరిగిన నష్టాన్ని అంచనా వేసి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. అగ్నిప్రమాదం వల్ల మిర్చి నిల్వలు భారీగా నష్టపోయినట్లు ప్రాథమిక సమాచారం అందిందని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులకు నష్టపరిహారం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

బీమా నిబంధనల ప్రకారం పరిహారం చెల్లింపులను ఆలస్యం చేయకుండా వెంటనే పూర్తి చేయాలని భట్టి విక్రమార్క సూచించారు. రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందిస్తుందని పేర్కొన్నారు. బాధిత రైతులకు తక్షణ సహాయం అందించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదే సమయంలో మధిర మార్కెట్‌లో మిర్చి కొనుగోలు ప్రక్రియను మరింత క్రమబద్ధీకరించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు సరైన ధర లభించేలా, కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కెట్ వ్యవస్థలో ఉన్న లోపాలను సరిదిద్దాలని అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి అగ్నిప్రమాదాలు పునరావృతం కాకుండా కఠిన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. కోల్డ్ స్టోరేజీల్లో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని, నియమిత తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఈ ఘటనపై పూర్తి నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వం ముందు ఉంచాలని అధికారులను ఆదేశించారు.

# ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం రైతులకు అంకితం: పొంగులేటి

**ప్రజా పాలన రైతు ఉత్సవాల్లో మంత్రి వ్యాఖ్యలు**

**కాంగ్రెస్ రైతుల కోసం పని చేసిందన్న వ్యాఖ్య**

**బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించిన మంత్రి**



పల్లె వెలుగు

సిద్ధిపేట జిల్లా నర్మెట్టలో నిర్మించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించి రైతులకు అంకితం చేయడం రాష్ట్ర వ్యవసాయ రంగానికి కీలక మైలురాయిగా నిలిచిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ప్రజా పాలన రైతు ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన సభలో పాల్గొన్న ఆయన, ఈ ప్రాజెక్టు రైతులకు స్థిరమైన ఆదాయ వనరులు కల్పిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అన్యాయం చేసిందని ఆరోపించారు. తెల్ల కాగితాన్ని నల్ల కాగితంలా మార్చి ఇచ్చిన జీఓల ద్వారా రైతుల ఆశలను దెబ్బతీసిందని విమర్శించారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతుల సంక్షేమాన్ని ప్రథమ ప్రాధాన్యంగా తీసుకుని నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు. నర్మెట్టలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు కొత్త అవకాశాలు కల్పించామని చెప్పారు. ఈ ఫ్యాక్టరీ వల్ల స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు రైతుల ఆదాయం కూడా మెరుగుపడుతుందని వివరించారు. రైతుల కోసం నిజంగా పని చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, బీఆర్ఎస్ మాత్రం రైతులను మోసం చేసిందని పొంగులేటి తీవ్రంగా విమర్శించారు. రైతుల సమస్యలను అర్థం చేసుకుని వాటికి పరిష్కార మార్గాలను చూపే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు. నర్మెట్టలో ప్రారంభమైన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీతో ప్రాంతీయ అభివృద్ధికి కొత్త దిశ లభించిందని, రైతులకు దీర్ఘకాల ప్రయోజనాలు చేకూరనున్నాయని అధికారులు తెలిపారు.

## కోహెడ భూముల వివాదంపై ఈటల ఆగ్రహం



కోహెడ గ్రామ భూముల వివాదం నేపథ్యంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. భూ బాధితుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాకు మద్దతు తెలిపిన ఆయన, పేదల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదలు నాలుగు తరాలుగా సాగు చేస్తున్న భూములను ప్రభుత్వం గుంజుకోవడం అన్యాయమని అన్నారు. కోహెడ గ్రామంలో ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు భూములపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, వారికి గతంలోనే పట్టాలు ఇచ్చినట్లు తెలిపారు. 12 సంవత్సరాలకు పైగా భూమిని సాగు చేస్తున్న వారిపై హక్కు ఉంటుందని, అలాంటి భూములను స్వాధీనం చేసుకునే అధికారం ఎవరికీ లేదని స్పష్టం చేశారు. అసైన్డ్ భూముల విషయంలో కూడా ప్రభుత్వం న్యాయం చేయాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. రింగ్ రోడ్ నిర్మాణ సమయంలో పేదల భూములకు పరిహారం ఇచ్చినట్లే, ఇప్పుడు కూడా అదే విధంగా పరిహారం చెల్లించాలని కోరారు. గతంలో భూములు తీసుకుని సరైన పరిహారం ఇవ్వకుండా రైతులను మోసం చేశారని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే విధానాన్ని కొనసాగిస్తోందని ఆరోపిస్తూ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. అధికారం ఉందని పేదలపై దౌర్జన్యం చేస్తే ప్రజలు సహించరని హెచ్చరించారు. పేదల జీవనాధారాన్ని నాశనం చేయడం ప్రభుత్వ ధర్మం కాదని ప్రశ్నించారు. కోహెడలో 159 మంది రైతులు సాగు చేస్తున్న సుమారు 239 ఎకరాల భూములను స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ భూముల విషయంలో రైతులతో చర్చలు జరపకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. రైతులతో మాట్లాడి, వారి అభిప్రాయాలను తీసుకుని పరిష్కారం చూపాలని సూచించారు. పోలీసులు పేదలపై దౌర్జన్యం చేయకూడదని హెచ్చరించిన ఈటల రాజేందర్, వారు ప్రజల రక్షణ కోసం పనిచేయాలని అన్నారు. పెద్దల ఆదేశాలతో పేదలపై చర్యలు తీసుకుంటే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. కోహెడ భూముల సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలని, పేదలకు సరైన పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

# మార్చి 24 చలో ఢిల్లీ-జన్ ఆక్రోశ్ మహాగర్జన

పల్లె వెలుగు

భారత ఎన్నికల సంఘం (ఇ.సి.ఐ) కేరళ, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అస్సాం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల షెడ్యూలు ప్రకటించింది. మామూలుగానైతే ఇది సకృత్తుగా జరిగే తతంగమే. అయితే ప్రస్తుత అసాధారణ నేపథ్యం దీన్ని మున్నెన్నడూ ఎరగని ఉదంతంగా మార్చింది. పార్లమెంటు ఉభయ సభలూ ప్రధాన ఎన్నికల కమిషనర్ (సి.ఇ.సి) జ్ఞానేష్ కుమార్‌పై అభిశంసన తీర్మానం చర్చ చేపట్టబోతుండగా ఇది జరిగింది. బహుశా పదవిలో వున్న సిఇసిపై పార్లమెంటులో అభిశంసన తీర్మానం మొదటిసారి చర్చకు వచ్చింది. సమాన అవకాశల కల్పన అనేది కీలకమైన కొలబద్దగా న్యాయమైన స్వేచ్ఛాయుత ఎన్నికల బాధ్యత నిర్వహించవలసిన స్వతంత్ర రాజ్యాంగ వ్యవస్థ విశ్వసనీయత భగమైన పరిస్థితిని ఈ పరిణామం ప్రతిబింబిస్తుంది. ఎన్నికల ఫలితాలెలా వుండబోతాయనే దానిపై దీనివల్ల నీలి నీడలు పరుచుకున్న పరిస్థితి. బీహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర పరిశీలన (సర్) ప్రక్రియతో మొదలుపెట్టి ఉద్రిక్తత పెరిగిపోతూ వస్తున్నది. అయితే ఇప్పుడు మరింత విస్తృతంగా పన్నెండు రాష్ట్రాలకు సంబంధించిన సుదీర్ఘ కసరత్తుగా ఇది రానుండడంతో ఈ విశ్వాసలేమి మరింత తీవ్రమైన ఆందోళనకర రూపం తీసుకున్నది. ఓటర్ల తుది జాబితాల ఖరారులో ఇసిఐ పౌరసత్వ నిర్ధారణ సమస్యను జొప్పించడంతో ఈ ప్రక్రియ ఇష్టానుసారం జరిపించే పరిస్థితికే గాక పక్షపాత ధోరణికి కూడా దారితీసింది. అంతటి ప్రధానమైన తతంగం పూర్తిచేయడం కోసం బిగించిన కాలవ్యవధి ఎలా వుందో పశ్చిమ బెంగాల్‌లో చూస్తున్నదాన్ని బట్టి తెలుస్తుంది. అక్కడ శాసనసభ ఎన్నికలకు ఓటర్ల తుది జాబితా ప్రకటించిన తర్వాత కూడా 60 లక్షల మంది ఓట్ల భవిష్యత్తు త్రిశంకు స్వర్గంలో వుండిపోయింది. వాటిని తేల్చవలసిన అనిశ్చిత జాబితాగా పెట్టారు. ఇదివరకు ఎన్నడూ లేని తార్కికమైన తేడాలు అనే సరికొత్త కొలబద్ద ఒకటి తీసుకు వచ్చిన దాని పర్యవసానమిది. అయితే ఈ సంభావ్యత వల్ల కలిగే ప్రభావాలతో సామూహిక ఓట్ల తొలగింపునకు కొన్ని ప్రత్యేక తరహా ఆర్థిక అస్తిత్వ కోణాలు జోడించబడుతున్నాయి. ముఖ్యంగా మైనార్టీ తరగతుల వారి ఓట్లు తీసివేయబడుతున్నాయి. కొన్ని రకాలుగా ఈ పరిణామం ఖచ్చితంగా బిజెపికి మేలు చేసేదిగానేగాక దాని ఆదేశాల మేరకు జరుగుతున్నదిగా కూడా కనిపిస్తుంది. అందువల్ల ఇసిఐ తన తటస్థ మధ్యవర్తిగా తన పాత్రను వదిలేయడమేగాక కేంద్ర ప్రభుత్వం దాని హోం మంత్రి అమిత్‌షాల హిందూత్వ పంథాను ప్రతిధ్వనిస్తున్నదనే అభిప్రాయం విస్తారంగా ఏర్పడింది. నయా ఫాసిస్టు నమూనా ఈవిధంగా ఒక స్వతంత్ర రాజ్యాంగ వ్యవస్థను దెబ్బ తీయడమనేది-ప్రస్తుతం భారత దేశాన్ని పాలిస్తున్న కార్పొరేట్ మతతత్వ కూటమి నయా ఫాసిస్టు లక్షణాల కీలకాంశం వంటిది. సమీప గతం చూస్తే లోక్‌సభ స్పీకర్‌పైన కూడా ఇదే విధమైన అభిశంసన తీర్మానంపై చర్చ జరిగింది. ఫలితం ఏమైనా కావచ్చుగాని అది కూడా చట్టసభ సంరక్షకుడి స్వతంత్రత లాలూచీ అనుమానాస్పదమైందని చాటిచెప్పింది. ఎన్నికల నిరంకుశత్వం అనే ప్రమాదాన్ని ఇది నొక్కి చెప్పింది. పార్లమెంటు కార్యకలాపాలు ఆదరా బాదరాగా ముగించేసి అనేక ప్రజా వ్యతిరేక శ్రామిక రైతు వ్యతిరేక శాసనాలను ఆమోదించడం, దారిలో పెట్టడం జరిగిపోతున్నది. 'పీపుల్స్ డెమోక్రసీ'లో అనేక వ్యాసాలలో వివరంగా పేర్కొన్నట్టు అలాంటి పరిణామం ఆశ్చర్యకరమైందేమీ కాదు. దాన్ని లేదనుకోవడం కూడా కుదరదు. సంవత్సరాల తరబడి యూనియన్ల ద్వారా పోరాడి సాధించుకున్న లేబర్ కోడ్లు లాగివేయబడ్డాయి. కార్మికులు సాధించుకున్న బేరసారాల హక్కు, రోజులో పనిగంటలు వంటివన్నీ కార్పొరేట్లకు మేలు చేసేవిధంగా హరించబడ్డాయి. ప్రజా వ్యతిరేక శాసనాలు.. ఇదే కోవలో ఇప్పుడు ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎ రూపంలో గ్రామీణ కార్మికులకు చట్టబద్ధమైన పని కల్పించేందుకు సాధించుకున్న కోర్కె కూడా వమ్ము చేయబడింది. ఆ స్థానంలో వి.బి గ్రామ్‌జి చట్టం వచ్చికూర్చుంది. గ్రామీణ పేదలకు పని అవసరాలను బట్టి ఉపాధి పొందే అవకాశం తొలగించబడింది. ఇప్పుడు వచ్చిన కొత్త కేంద్ర చట్టంలో 40 శాతం నిధులు రాష్ట్రాలు భరించాలని నిబంధన పెట్టడం ద్వారా ఆర్థిక వెసులుబాటు లేకుండా పోతున్నది. ఎందుకంటే రాష్ట్రాలను నిధుల కొరత వెంటాడుతున్నది. దీనికి తోడు విద్యుత్ పంపిణీ ప్రైవేటీకరణ, ఇటు వినియోగదారులు అటు వ్యవసాయ రంగాలకు సంబంధించి స్తోమత లేని వర్గాల వారికి సబ్సిడీలు పూర్తిగా ఎత్తివేత జరుగుతున్నది. ఈ వర్గాల నుంచి తప్పనిసరిగా సమకూరే అదనపు ఆదాయాలను మరింత పెంచడానికి ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించబడుతున్నాయి. వినియోగదారులపై భారాలు ఆ విధంగా మరింతగా రుద్దబడుతున్నాయి. ఈ విధంగా పార్లమెంటులో సవివరమైన చర్చ లేకుండా గుప్పించబడుతున్న పచ్చి ప్రజా వ్యతిరేక శాసనాల జాబితా చాలా పెద్దదే అవుతుంది. దేశం తీవ్ర ఆర్థిక మందగమనంలో కూరుకుపోయిన వేళ, నిరుద్యోగం, అరకొర ఉద్యోగాలతో అసమానతలు తాండవిస్తున్న వేళ ఇది జరుగుతున్నది. అత్యంత విశాల ప్రాతిపదికన శ్రమజీవులను ఒక్కతాటిపైకి తెచ్చి ఒక్కుమ్మడిగా తమ గొంతు వినిపించే పరిస్థితి తీసుకురావాలని వీటన్నిటినీ బట్టి చూస్తే స్పష్టంగా తెలుస్తుంది. ఈ పూర్వ రంగంలోనే భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఉత్తరాది రాష్ట్రాలలో 'జన్ ఆక్రోశ్' జాతా నిర్వహించాలని నిర్ణయించింది. సమస్యలతో సతమత మవుతూ ఆగ్రహంగా వున్న శ్రామిక ప్రజానీకం మహా ప్రదర్శనతో అది తారాస్థాయికి చేరుతుంది. ఏమైనా ఈ అంతర్గత విధాన సమస్యలతో పాటు భారత అమెరికా వాణిజ్య ఒప్పందం దాదాపు ఏకపక్షంగా దేశంపై రుద్దబడింది. మోడీ సర్కార్ పచ్చిగా లొంగిపోయిన ఫలితమే ఇది. ఈ వాణిజ్య ఒప్పందం పరిధిని బట్టి చూస్తే ప్రజల జీవనోపాధిని దారుణంగా దెబ్బకొట్టబోతున్నది. మరీ ముఖ్యంగా మొదటిసారిగా వ్యవసాయ రంగంలోకి దారులు తెరచే ప్రక్రియ జరుగుతోంది. లొంగుబాటు దుష్ఫలితాలు తర్వాతి దశలో ఇండియా అమెరికా ఒత్తిడికి దారుణంగా లొంగిపోవడంతో రష్యా నుంచి రాయితీపై వచ్చే చమురు, సహజవాయువు కొనుగోలు నిలిపేయడానికి అంగీకరించడం, బాగా హెచ్చు ధరకు అమెరికా చమురు కొనుగోలుకు ఒప్పుకోవడం ఈ హానికర పరిణామాలకు తోడైంది. అయితే వాటి ప్రభావం ఎలా వుంటుందనే చర్చ మొదలవకుండానే భారత దేశం అనుసరించే అమెరికా-ఇజ్రాయిల్ అనుకూల విదేశాంగ విధానం మరో కోణం మన ముందు నిలిచింది. నరేంద్ర మోడీ రెండు రోజుల ఇజ్రాయిల్ పర్యటనతో స్వతంత్ర విదేశాంగ విధానం, వ్యూహాత్మక స్వతంత్రం మచ్చుకైనా లేకుండా వదులుకున్నట్టయింది. పాలస్తీనా ప్రజలకు మద్దతు మాయమైంది. మన సుదీర్ఘకాల స్నేహ దేశం, వ్యూహాత్మక భాగస్వామి ఇరాన్‌పై ఇజ్రాయిల్, అమెరికా దాడి చేశాయి. ఏ ఉద్దేశంతోనైతే అన్యాయమైన, అక్రమమైన ఈ దురాక్రమణ దాడికి పాల్పడ్డారో దాన్ని నెరవేర్చుకునే అవకాశం ఎంతమాత్రం లేదని గత పక్షం రోజులలో బాగా తేలిపోయింది. ఇరాన్ ప్రతిఘటనతో మద్దతుకు హామీ లభిస్తే అమెరికా, ఇజ్రాయిల్ దుష్టకూటమి ఏకాకి అయిపోవడం ఖాయమని తేటతెల్లమవుతున్నది. అమెరికా ఇజ్రాయిల్‌కు మద్దతునిచ్చేందుకు భారత దేశం చూపిన సుముఖత వల్ల మనకు ఇంధనం సరఫరా, ప్రత్యేకంగా ఎల్.పి.జి, ఎల్.ఎన్.జి నిరాటంకంగా రావడానికి ప్రతిబంధకాలు ఏర్పడ్డాయి. ఇది ప్రజల




జీవితాలపైన, జీవనోపాధిపైన మరింత భారం మోపింది. ఈ సమస్యలే 'జన్ ఆక్రోశ్' ప్రదర్శన ముందుకు తెచ్చే ప్రక్రియకు మరింత కీలకంగా మారుస్తున్నాయి. మోడీ ప్రభుత్వం చేపట్టిన విధానాల ఫలితంగా క్షేత్ర స్థాయిలో దెబ్బతిన్న ప్రజానీకాన్ని మరింత బలంగా విస్తారంగా సమీకరించడంలో సారాంశం అదే. రానున్న శాసనసభ ఎన్నికల్లో వామపక్షాలను బలోపేతం చేసుకోవడమనే అంశం 'జన్ ఆక్రోశ్' ప్రదర్శన ఎంత తీవ్ర ధ్వనితో ఉమ్మడి స్వరం వినిపిస్తుందనే దాంతో ముడిపడి వుంది. అందువల్ల మార్చి 24 సమీకరణ మహా గర్జన కావాలి.  ఈ వర్గాల నుంచి తప్పనిసరిగా సమకూరే అదనపు ఆదాయాలను మరింత పెంచడానికి ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించబడుతున్నాయి. వినియోగదారులపై భారాలు ఆ విధంగా మరింతగా రుద్దబడుతున్నాయి. ఈ విధంగా పార్లమెంటులో సవివరమైన చర్చ లేకుండా గుప్పించబడుతున్న పచ్చి ప్రజా వ్యతిరేక శాసనాల జాబితా చాలా పెద్దదే అవుతుంది. దేశం తీవ్ర ఆర్థిక మందగమనంలో కూరుకుపోయిన వేళ, నిరుద్యోగం, అరకొర ఉద్యోగాలతో అసమానతలు తాండవిస్తున్న వేళ ఇది జరుగుతున్నది. అత్యంత విశాల ప్రాతిపదికన శ్రమజీవులను ఒక్కతాటిపైకి తెచ్చి ఒక్కుమ్మడిగా తమ గొంతు వినిపించే పరిస్థితి తీసుకురావాలని వీటన్నిటినీ బట్టి చూస్తే స్పష్టంగా తెలుస్తుంది. ఈ పూర్వ రంగంలోనే భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఉత్తరాది రాష్ట్రాలలో 'జన్ ఆక్రోశ్' జాతా నిర్వహించాలని నిర్ణయించింది. సమస్యలతో సతమత మవుతూ ఆగ్రహంగా వున్న శ్రామిక ప్రజానీకం మహా ప్రదర్శనతో అది తారాస్థాయికి చేరుతుంది. ఏమైనా ఈ అంతర్గత విధాన సమస్యలతో పాటు భారత అమెరికా వాణిజ్య ఒప్పందం దాదాపు ఏకపక్షంగా దేశంపై రుద్దబడింది. మోడీ సర్కార్ పచ్చిగా లొంగిపోయిన ఫలితమే ఇది. ఈ వాణిజ్య ఒప్పందం పరిధిని బట్టి చూస్తే ప్రజల జీవనోపాధిని దారుణంగా దెబ్బకొట్టబోతున్నది. మరీ ముఖ్యంగా మొదటిసారిగా వ్యవసాయ రంగంలోకి దారులు తెరచే ప్రక్రియ జరుగుతోంది. లొంగుబాటు దుష్ఫలితాలు తర్వాతి దశలో ఇండియా అమెరికా ఒత్తిడికి దారుణంగా లొంగిపోవడంతో రష్యా నుంచి రాయితీపై వచ్చే చమురు, సహజవాయువు కొనుగోలు నిలిపేయడానికి అంగీకరించడం, బాగా హెచ్చు ధరకు అమెరికా చమురు కొనుగోలుకు ఒప్పుకోవడం ఈ హానికర పరిణామాలకు తోడైంది. అయితే వాటి ప్రభావం ఎలా వుంటుందనే చర్చ మొదలవకుండానే భారత దేశం అనుసరించే అమెరికా-ఇజ్రాయిల్ అనుకూల విదేశాంగ విధానం మరో కోణం మన ముందు నిలిచింది. నరేంద్ర మోడీ రెండు రోజుల ఇజ్రాయిల్ పర్యటనతో స్వతంత్ర విదేశాంగ విధానం, వ్యూహాత్మక స్వతంత్రం మచ్చుకైనా లేకుండా వదులుకున్నట్టయింది. పాలస్తీనా ప్రజలకు మద్దతు మాయమైంది. మన సుదీర్ఘకాల స్నేహ దేశం, వ్యూహాత్మక భాగస్వామి ఇరాన్‌పై ఇజ్రాయిల్, అమెరికా దాడి చేశాయి. ఏ ఉద్దేశంతోనైతే అన్యాయమైన, అక్రమమైన ఈ దురాక్రమణ దాడికి పాల్పడ్డారో దాన్ని నెరవేర్చుకునే అవకాశం ఎంతమాత్రం లేదని గత పక్షం రోజులలో బాగా తేలిపోయింది. ఇరాన్ ప్రతిఘటనతో మద్దతుకు హామీ లభిస్తే అమెరికా, ఇజ్రాయిల్ దుష్టకూటమి ఏకాకి అయిపోవడం ఖాయమని తేటతెల్లమవుతున్నది. అమెరికా ఇజ్రాయిల్‌కు మద్దతునిచ్చేందుకు భారత దేశం చూపిన సుముఖత వల్ల మనకు ఇంధనం సరఫరా, ప్రత్యేకంగా ఎల్.పి.జి, ఎల్.ఎన్.జి నిరాటంకంగా రావడానికి ప్రతిబంధకాలు ఏర్పడ్డాయి. ఇది ప్రజల మరింత విశాల ఐక్యత, శక్తివంతమైన పోరాటాల వైపు సాగిపోవాలి.దారుణంగా దెబ్బకొట్టబోతున్నది. మరీ ముఖ్యంగా మొదటిసారిగా వ్యవసాయ రంగంలోకి దారులు తెరచే ప్రక్రియ జరుగుతోంది. లొంగుబాటు దుష్ఫలితాలు తర్వాతి దశలో ఇండియా అమెరికా ఒత్తిడికి దారుణంగా లొంగిపోవడంతో రష్యా నుంచి రాయితీపై వచ్చే చమురు, సహజవాయువు కొనుగోలు నిలిపేయడానికి అంగీకరించడం, బాగా హెచ్చు ధరకు అమెరికా చమురు కొనుగోలుకు ఒప్పుకోవడం ఈ హానికర పరిణామాలకు తోడైంది. అయితే వాటి ప్రభావం ఎలా వుంటుందనే చర్చ మొదలవకుండానే భారత దేశం అనుసరించే అమెరికా-ఇజ్రాయిల్ అనుకూల విదేశాంగ విధానం మరో కోణం మన ముందు నిలిచింది. నరేంద్ర మోడీ రెండు రోజుల ఇజ్రాయిల్ పర్యటనతో స్వతంత్ర విదేశాంగ విధానం, వ్యూహాత్మక స్వతంత్రం మచ్చుకైనా లేకుండా వదులుకున్నట్టయింది. పాలస్తీనా ప్రజలకు మద్దతు మాయమైంది. మన సుదీర్ఘకాల స్నేహ దేశం, వ్యూహాత్మక భాగస్వామి ఇరాన్‌పై ఇజ్రాయిల్, అమెరికా దాడి చేశాయి. ఏ ఉద్దేశంతోనైతే అన్యాయమైన, అక్రమమైన ఈ దురాక్రమణ దాడికి పాల్పడ్డారో దాన్ని నెరవేర్చుకునే అవకాశం ఎంతమాత్రం లేదని గత పక్షం రోజులలో బాగా తేలిపోయింది. ఇరాన్ ప్రతిఘటనతో మద్దతుకు హామీ లభిస్తే అమెరికా, ఇజ్రాయిల్ దుష్టకూటమి ఏకాకి అయిపోవడం ఖాయమని తేటతెల్లమవుతున్నది. అమెరికా ఇజ్రాయిల్‌కు మద్దతునిచ్చేందుకు భారత దేశం చూపిన సుముఖత వల్ల మనకు ఇంధనం సరఫరా, ప్రత్యేకంగా ఎల్.పి.జి, ఎల్.ఎన్.జి నిరాటంకంగా రావడానికి ప్రతిబంధకాలు ఏర్పడ్డాయి. ఇది ప్రజల జీవితాలపైన, జీవనోపాధిపైన మరింత భారం మోపింది. ఈ సమస్యలే 'జన్ ఆక్రోశ్' ప్రదర్శన ముందుకు తెచ్చే ప్రక్రియకు మరింత కీలకంగా మారుస్తున్నాయి. మోడీ ప్రభుత్వం చేపట్టిన విధానాల ఫలితంగా క్షేత్ర స్థాయిలో దెబ్బతిన్న ప్రజానీకాన్ని మరింత బలంగా విస్తారంగా సమీకరించడంలో సారాంశం అదే. రానున్న శాసనసభ ఎన్నికల్లో వామపక్షాలను బలోపేతం చేసుకోవడమనే అంశం 'జన్ ఆక్రోశ్' ప్రదర్శన ఎంత తీవ్ర ధ్వనితో ఉమ్మడి స్వరం వినిపిస్తుందనే దాంతో ముడిపడి వుంది. అందువల్ల మార్చి 24 సమీకరణ మహా గర్జన కావాలి. మరింత విశాల ఐక్యత, శక్తివంతమైన పోరాటాల వైపు సాగిపోవాలి.రాయితీపై వచ్చే చమురు, సహజవాయువు కొనుగోలు నిలిపేయడానికి అంగీకరించడం, బాగా హెచ్చు ధరకు అమెరికా చమురు కొనుగోలుకు ఒప్పుకోవడం ఈ హానికర పరిణామాలకు తోడైంది.

# ఆ ముగ్గురి బలిదానం'ఇంక్విలాబ్' నినాదం

పల్లె వెలుగు

తమ కాలం కంటే ముందుండే వాళ్ళను దార్శనికులంటాం. జీవిత కాలంలోనే అందరి అభిమానం చూరగొనగలిగిన వాళ్ళను అగ్ర నాయకులంటాం. సవాళ్లు, సమరాలలో ముందుండేవాళ్ళను సాహసికులంటాం. ధన ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించగలిగిన వాళ్ళను త్యాగులంటాం. చేయవలసిందేమిటో, ఎందుకో స్పష్టంగా చెప్పగలవాళ్ళను సిద్ధాంతకారులంటాం. ఇందులో ప్రతి నిర్వచనమూ భగత్‌సింగ్‌కు వర్తిస్తుంది. భగత్‌సింగ్ అంటే సాండర్స్ (స్కాట్) హత్య, పార్లమెంటులో బాంబు ప్రయోగం, ధైర్యంగా ఉరికంబమెక్కడం గుర్తుకురావచ్చు. నిజానికి నెత్తిమీద టోపీతో మన మనసులలో స్థిరపడిన భగత్‌సింగ్ ఇమేజికన్నా ఆయన ఉజ్వల జీవితం ఎన్నో రెట్లు విశిష్టమైంది. విప్లవాత్మకమైంది. ఆయన సమరశీల జీవితం, సమగ్ర అవగాహన, సంయమనం నిండిన ఆచరణ ఆ కాలానికి అనితర సాధ్యమైనవి. భగత్ సింగ్ (1907 సెప్టెంబర్ 27 పుట్టుక), సుఖదేవ్ (1907 మే 15), రాజ్‌గురు (1908 ఆగష్టు 24)లను 1931 మార్చి 23న ఉరితీసింది బ్రిటిష్ ప్రభుత్వం. అప్పటికి వారికి ఇరవై మూడేళ్లు మాత్రమే. ఆ బలిదానం దాదాపు వందేళ్లయినా ఇప్పటికీ ఆ వీరుల పేర్లు ప్రజలను ఉత్తేజపరుస్తూనే వున్నాయి. అవిభక్త పంజాబ్‌లోని ఫైసలాబాద్ జిల్లాలో పుట్టిన భగత్ సింగ్ తండ్రి కిషన్‌సింగ్, తల్లి విద్యావతి. ఆయన తండ్రి, పినతండ్రి కూడా స్వాతంత్ర్యోద్యమంతో సంబంధం వున్నవారే. ఇక సుఖదేవ్ కూడా పంజాబ్‌లోని లూధియానా సమీపంలో రామ్‌లాల్ థాపర్, రాలీ దేవిలకు జన్మించారు. పూనేలో పుట్టిన రాజ్‌గురు తండ్రి హరినారాయణ అతని బాల్యంలోనే చనిపోగా తల్లి పార్వతీదేవి పెద్ద కుమారుడు దినకర్ సాయంతో అతన్ని పెంచి పెద్దచేసింది. స్వాతంత్ర్యోద్యమ ప్రభావంతో వీరంతా చిన్నప్పుడే చైతన్యవంతమైన భావాలు అలవర్చుకున్నారు. వారిని అర్థం చేసుకోవాలంటే స్వాతంత్రోద్యమ క్రమాన్ని పరిశీలించాలి. ఇప్పటికీ వర్తించే పాఠాలు తీసుకోవాలి. 1922 నవంబర్‌లో వేల్స్ యువరాజు రాకకు నిరసన కార్యక్రమాలపై జరిగిన కాల్పుల్లో ముగ్గురు మృతి చెందారు. దానిపై పెద్దఎత్తున సత్యాగ్రహోద్యమానికి గాంధీజీ పిలుపు నిచ్చారు. ఆ పోరాటం సందర్భంలో చౌరీచౌరాలో పోలీసుల దుర్మార్గాలపై ఆగ్రహించిన రైతులు వారిని సజీవ దహనం చేశారనే కారణంగా గాంధీజీ ఉద్యమాన్ని హఠాత్తుగా విరమించడం ప్రజలను నిరుత్సాహానికి గురిచేసింది. నిరుత్సాహాన్ని సాకుగా చూపి మితవాదులు బ్రిటీష్ ప్రభుత్వ రాయితీలు ఉపయోగించుకోవాలంటూ స్వరాజ్య పార్టీగా ఏర్పడ్డారు. దాన్ని ఆమోదించలేని యువకులు అనేకమంది విప్లవ మార్గం వైపు ఆకర్షితులయ్యారు. 1924లో అలాంటివారు కాన్పూర్‌లో సమావేశమై హిందూస్థాన్ రిపబ్లికన్ ఆర్మీని స్థాపించారు. 1925 ఆగష్టులో కకోరి దగ్గర రైలును నిలిపివేసి సంపద కొల్లగొట్టారు. అందులో పాల్గొన్న నలుగురిని ఉరితీయగా 17 మంది యావజ్జీవ శిక్షకు గురయ్యారు. ఒక్క చంద్రశేఖర్ ఆజాద్ మాత్రం తప్పించుకోగలిగారు. 1920-25 లోనే దేశంలో కమ్యూనిస్టు ఉద్యమానికి అంకురార్పణ జరిగింది. కాంగ్రెస్ నాయకత్వం ప్రజల సమరశీలతకు తగినట్లు స్పందించని స్థితిలో మతతత్వ శక్తులు చెలరేగాయి. గాంధీజీ తెచ్చిన ఖిలాఫత్ ప్రభావం వెనక్కిపోయింది. ముస్లింలీగ్-హిందూ మహాసభ ప్రజల ఐక్యతకు గండికొట్టాయి. వీటన్నిటిపైనా భగత్ సింగ్ పరిశీలన జరుపుతూనే వున్నాడు. భగత్ సింగ్ స్పష్టత 1928 నాటికి కాంగ్రెస్ మళ్లీ పన్నుల నిరాకరణోద్యమానికి పిలుపునిచ్చింది. అదే అక్టోబర్‌లో హిందూస్థాన్ సోషలిస్టు రిపబ్లికన్ ఆర్మీ భగత్‌సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, శివవర్మ, సుఖదేవ్‌వీ తదితరుల నాయకత్వాన ఏర్పడింది. పేరు మార్పు కూడా భగత్ సింగ్ సూచనపై జరిగిందే. మత రాజకీయాలతో ఏమాత్రం ప్రమేయం వుండరాదని తొలి విధానంలోనే స్పష్టం చేశారు. అంతకు ముందు కాలంలో దుర్గాదేవి ముందు రక్త ప్రమాణంతో సహా జాతీయ విప్లవకారుల మార్గం ఆవేశ ప్రధానంగా ఉండేది. దాన్ని సంఘటితపరిచి దానికి ఒక ఏకరూపతను, భావ స్పష్టతను కలిగించారు. భగత్‌సింగ్‌కు దేశ స్వాతంత్ర్యం అధికార మార్పిడితోనే పూర్తికాదని బాగా తెలుసు. దానికోసం పోరాడేందుకు అహింసను మంత్రంగా వల్లించడమూ మార్గం కాదు. అలా అని ఆయన వ్యక్తిగత హింసకే పట్టం కట్టాలని అనుకోలేదు. అతి చిన్న వయసులోనే అపారమైన అధ్యయనం చేసిన ఆయన భారత ప్రజల విమోచనకు సోషలిజమే మార్గమన్న అవగాహనకు వచ్చాడు. హిందుస్తాన్ సోషలిస్టు రిపబ్లికన్ ఆర్మీ (హెచ్.ఎస్.ఆర్.ఎ)గా ఏర్పరచాడు. అక్టోబర్ విప్లవానికి స్వాగతం పలికాడు. అక్కడ లెనిన్




అనుసరించిన రాజకీయ వ్యూహాలను లోతుగా అధ్యయనం చేశాడు. అందుకు విప్లవానికే అంకితమైన కార్యకర్తలు ఉండాలని ప్రతిపాదించారు. భారత కమ్యూనిస్టు పార్టీ కూడా బలపడని రోజులలోనే భగత్‌సింగ్ అంతటి పరిపక్వత ప్రదర్శించడం అపూర్వమే. హెచ్.ఎస్.ఆర్.ఎ ఏర్పడిన మరుసటి నెలలోనే అంటే 1928 అక్టోబర్‌లో సైమన్ కమిషన్ పర్యటనకు నిరసనగా దేశమంతటా 'సైమన్ గోబ్యాక్' ఉద్యమం నడిచింది. లాహోర్‌లో ఆ ప్రదర్శనకు నాయకత్వం వహిస్తున్న లాలా లజపతిరాయ్‌పై పోలీసులు క్రూరంగా లాఠీచార్జికి పాల్పడ్డారు. లాలాజీ భగత్‌సింగ్‌కు రాజకీయ గురువు కూడా. ఆ దెబ్బలతో ఆయన కొద్ది రోజులలోనే చనిపోవడం వారిని ఆగ్రహోదగ్రులను చేసింది. లాఠీచార్జికి కారకుడైన సాండర్స్‌ను భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లు చంపేశారు. ఒక వ్యక్తిని చంపాల్సి వచ్చినందుకు బాధపడుతున్నా అమానుషాన్ని ప్రతిఘటించేందుకు చంపాల్సి వచ్చిందని పోస్టర్ కూడా వేశారు. టెర్రరిస్టును కాను.. తర్వాత ఘట్టం పార్లమెంటుపై బాంబు దాడి. ప్రజా భద్రతా చట్టం, పారిశ్రామిక వ్యవహారాల చట్టం రెండూ ప్రజల ఉద్యమాన్ని అణచివేయడానికి వచ్చాయి. వాటికి నిరసనగా భగత్‌సింగ్ పార్లమెంటులో బాంబులు విసరాలని ప్రతిపాదించడమే కాక అందుకు తానే వెళ్తానని పట్టుపట్టాడు. బాంబులు వేశాక దొరికిపోయి తమ భావాలు లోకానికి చాటాలని నిర్ణయించుకున్నారు గనుక ఆ పనికి ఆయనను పంపడానికి సహచరులు ఒప్పుకోలేదు. చంద్రశేఖర్ ఆజాద్ వచ్చాక ఆయన సహాయంతో మరోసారి చర్చ చేయించి తనే వెళ్లేలా నిర్ణయం మార్పించాడు. పార్లమెంటులో అమాయకులకు ముఖ్యంగా భారతీయులకు ప్రాణ నష్టం జరగకూడదనే ఉద్దేశంతో పొగబాంబులు మాత్రమే తీసుకెళ్ళాడు. వాటిని విసిరి కలకలం సృష్టించిన తరువాత కరపత్రాలు విసిరి పారిపోవడానికి అవకాశమున్నా 'విప్లవం వర్ధిల్లాలి' అని నినదిస్తూ అనుకున్న ప్రకారమే దొరికిపోయాడు. తర్వాత కోర్టులో తన చర్యను సమర్థించుకుంటూ తాము ప్రాణాలకు చాలా విలువనిస్తామని అనవసరంగా చంపబోమని స్పష్టీ కరించాడు. విప్లవానికి ఆధారం ప్రజా బలమేనని చాటి చెప్పాడు. కొద్దికాలం తప్ప తానెప్పుడూ టెర్రరిస్టుగా లేనని ప్రకటించాడు. ఇప్పుడు దేశంలో మనం చూస్తున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో భగత్‌సింగ్ నాడే చెప్పిన ఈ పాఠాలు ఎంతైనా విలువైనవి. ఆఖరి దాకా అధ్యయనం త్యాగం, సాహసం రెండు రకాలని అంటూ ఉరికంబమెక్కడం కంటే చివరి వరకూ ప్రజల కోసం పని చేయడంలోనే అత్యధిక త్యాగం ఉన్నదని చెప్పడం ఆయన నమ్రతకు, వాస్తవికతకు నిదర్శనం. తనను ఉరి తీస్తారని తెలిసిన తర్వాత కూడా పుస్తకాలు ఆపకుండా చదవడమే కాదు-ఫలానా గ్రంథాలయంలో ఫలానా పుస్తకం దొరుకుతుంది తెచ్చిపెట్టమని మిత్రులకు ఉత్తరం రాయడం చూస్తే ఆయన వ్యక్తిత్వం ఎంత దృఢమైందో అర్థమవుతుంది. జైలు సూపరింటెండెంట్ ఒకసారి సహచరులకు చివరిసారిగా భగత్‌సింగ్‌ను కలుసుకునే అవకాశం కలిగించాడు. వారిలో ఒకరైన జయదేవ్ కపూర్ 'సర్దార్, నీవు చనిపోవడానికి ఇక సిద్ధంగా వున్నావు. ఇందుకు నీవేమీ విచారించడం లేదా?' అని అడిగితే, దానికాయన బిగ్గరగా నవ్వి 'విప్లవ పథంలో అడుగు పెట్టినప్పుడేడనా ప్రాణాలర్పించి దేశమంతటా ఇంక్విలాబ్ జిందాబాద్, జైలు సూపరింటెండెంట్ ఒకసారి సహచరులకు చివరిసారిగా భగత్‌సింగ్‌ను కలుసుకునే అవకాశం కలిగించాడు. వారిలో ఒకరైన జయదేవ్ కపూర్ 'సర్దార్, నీవు చనిపోవడానికి ఇక సిద్ధంగా వున్నావు. ఇందుకు నీవేమీ విచారించడం లేదా?' అని అడిగితే, దానికాయన బిగ్గరగా నవ్వి 'విప్లవ పథంలో అడుగు పెట్టినప్పుడేడనా ప్రాణాలర్పించి దేశమంతటా ఇంక్విలాబ్ జిందాబాద్, విప్లవం వర్థిల్లాలి అనే నినాదాన్ని వ్యాపింపప చేయగలిగితే జీవితం ధన్యమైపోతుందనుకున్నాను. ఈనాడు జైలు గదిలో కూర్చున్నప్పటికీ కోట్లాది మన ప్రజల కఠం నుండి వెలువడుతున్న ఆ నినాదాన్ని వినగలుగుతున్నాను. ఈ నా నినాదం స్వాతంత్ర్య సంగ్రామాన్ని ఉద్దీపింపచేసే శక్తిగా సామ్రాజ్యవాదులను చివరి వరకూ దెబ్బతీస్తూనే ఉంటుందనే నమ్మకం నాకుంది. ఇంత చిన్న జీవితానికి ఇంతకన్నా మరేం కావాలి?' అన్నాడు.

ఆయనతో పాటు సుఖదేవ్, రాజ్‌గురు ఉరి కంబాలెక్కగా వారికి ఎంతో ప్రియమైన చంద్రశేఖర్ ఆజాద్ కొంత కాలం తర్వాత పోరాటంలో మరణించారు. 1931 మార్చిలో కుదిరిన గాంధీ-ఇర్విన్ ఒడంబడిక ప్రకారం రాజకీయ ఖైదీలు విడుదల చేయబడ్డారు. కాని భగత్‌సింగ్, సుఖదేవ్, రాజ్‌గురుల ఉరిశిక్ష రద్దుపై గాంధీజీ పట్టుబట్టక పోవడం ప్రజలకు చాలా ఆగ్రహం కలిగించింది. ఘట్టం పార్లమెంటుపై బాంబు దాడి. ప్రజా భద్రతా చట్టం, పారిశ్రామిక వ్యవహారాల చట్టం రెండూ ప్రజల ఉద్యమాన్ని అణచివేయడానికి వచ్చాయి. వాటికి నిరసనగా భగత్‌సింగ్ పార్లమెంటులో బాంబులు విసరాలని ప్రతిపాదించడమే కాక అందుకు తానే వెళ్తానని పట్టుపట్టాడు. బాంబులు వేశాక దొరికిపోయి తమ భావాలు లోకానికి చాటాలని నిర్ణయించుకున్నారు గనుక ఆ పనికి ఆయనను పంపడానికి సహచరులు ఒప్పుకోలేదు. చంద్రశేఖర్ ఆజాద్ వచ్చాక ఆయన సహాయంతో మరోసారి చర్చ చేయించి తనే వెళ్లేలా నిర్ణయం మార్పించాడు. పార్లమెంటులో అమాయకులకు ముఖ్యంగా భారతీయులకు ప్రాణ నష్టం జరగకూడదనే ఉద్దేశంతో పొగబాంబులు మాత్రమే తీసుకెళ్ళాడు. వాటిని విసిరి కలకలం సృష్టించిన తరువాత కరపత్రాలు విసిరి పారిపోవడానికి అవకాశమున్నా 'విప్లవం వర్ధిల్లాలి' అని నినదిస్తూ అనుకున్న ప్రకారమే దొరికిపోయాడు. తర్వాత కోర్టులో తన చర్యను సమర్థించుకుంటూ తాము ప్రాణాలకు చాలా విలువనిస్తామని అనవసరంగా చంపబోమని స్పష్టీ కరించాడు. విప్లవానికి ఆధారం ప్రజా బలమేనని చాటి చెప్పాడు. కొద్దికాలం తప్ప తానెప్పుడూ టెర్రరిస్టుగా లేనని ప్రకటించాడు. ఇప్పుడు దేశంలో మనం చూస్తున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో భగత్‌సింగ్ నాడే చెప్పిన ఈ పాఠాలు ఎంతైనా విలువైనవి. ఆఖరి దాకా అధ్యయనం త్యాగం, సాహసం రెండు రకాలని అంటూ ఉరికంబమెక్కడం కంటే చివరి వరకూ ప్రజల కోసం పని చేయడంలోనే అత్యధిక త్యాగం ఉన్నదని చెప్పడం ఆయన నమ్రతకు, వాస్తవికతకు నిదర్శనం. తనను ఉరి తీస్తారని తెలిసిన తర్వాత కూడా పుస్తకాలు ఆపకుండా చదవడమే కాదు-ఫలానా గ్రంథాలయంలో ఫలానా పుస్తకం దొరుకుతుంది తెచ్చిపెట్టమని మిత్రులకు ఉత్తరం రాయడం చూస్తే ఆయన వ్యక్తిత్వం ఎంత దృఢమైందో అర్థమవుతుంది. జైలు సూపరింటెండెంట్ ఒకసారి సహచరులకు చివరిసారిగా భగత్‌సింగ్‌ను కలుసుకునే అవకాశం కలిగించాడు. వారిలో ఒకరైన జయదేవ్ కపూర్ 'సర్దార్, నీవు చనిపోవడానికి ఇక సిద్ధంగా వున్నావు. ఇందుకు నీవేమీ విచారించడం లేదా?' అని అడిగితే, దానికాయన బిగ్గరగా నవ్వి 'విప్లవ పథంలో అడుగు పెట్టినప్పుడేడనా ప్రాణాలర్పించి దేశమంతటా ఇంక్విలాబ్ జిందాబాద్, విప్లవం వర్థిల్లాలి అనే నినాదాన్ని వ్యాపింపప చేయగలిగితే జీవితం ధన్యమైపోతుందనుకున్నాను. ఈనాడు జైలు గదిలో కూర్చున్నప్పటికీ కోట్లాది మన ప్రజల కఠం నుండి వెలువడుతున్న ఆ నినాదాన్ని వినగలుగుతున్నాను. ఈ నా నినాదం స్వాతంత్ర్య సంగ్రామాన్ని ఉద్దీపింపచేసే శక్తిగా సామ్రాజ్యవాదులను చివరి వరకూ దెబ్బతీస్తూనే ఉంటుందనే నమ్మకం నాకుంది. ఇంత చిన్న జీవితానికి ఇంతకన్నా మరేం కావాలి?' అన్నాడు. ఆయనతో పాటు సుఖదేవ్, రాజ్‌గురు ఉరి కంబాలెక్కగా వారికి ఎంతో ప్రియమైన చంద్రశేఖర్ ఆజాద్ కొంత కాలం తర్వాత పోరాటంలో మరణించారు. 1931 మార్చిలో కుదిరిన గాంధీ-ఇర్విన్ ఒడంబడిక ప్రకారం రాజకీయ ఖైదీలు విడుదల చేయబడ్డారు. కాని భగత్‌సింగ్, సుఖదేవ్, రాజ్‌గురుల ఉరిశిక్ష రద్దుపై గాంధీజీ ఇప్పటికీ ఆ అసంతృప్తి కొనసాగుతూనే వుంది. వారిని రహస్యంగా ఉరి తీసిన బ్రిటిష్ ప్రభుత్వం మృతదేహాలను కూడా ఇచ్చేందుకు జంకింది. సట్లెజ్ నదీ తీరంలో వారి సమాధులు నిర్మించబడ్డాయి. భాస్వరాన్ని నీటిలో నిల్వ చేసినట్టు ఈ విప్లవకారుల సమాధులు నదిలో కట్టారని ఆరుద్ర కవిత రాశారు. భారతీయులందరి హృదయాలలో విప్లవ పతాకగా, ప్రతీకగా నిలిచిపోయారు. నాటి ఆయన సహచరులలో చాలామంది తర్వాతి కాలంలో కమ్యూనిస్టులయ్యారు. రాజమండ్రి జైలులో సుందరయ్య గారు వారిని కలుసుకుని ప్రేరణ పొందారు. ఆ బృందంలోని అజరు ఘోష్ తర్వాత ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి కాగా శివవర్మ వంటి వారు సిపిఎంలో కీలక పాత్ర వహించారు. ఆ విధంగా తమ మిత్రుడి ఆశయాలను నిజం చేస్తూ ప్రజా ఉద్యమాలలో మమేకమయ్యారు. ఇప్పటికీ భగత్ సింగ్ బృందాన్ని తల్చుకుంటేనే విప్లవోత్తేజం మదిలో నిండుతుంది. స్వాతంత్ర్యోద్యమ క్రమంలో వచ్చిన నినాదాలన్నిటిలోకి సంపూర్ణమైంది, ఇంకా సాధించవలసింది అదే-ఇంక్విలాబ్ జిందాబాద్.

## అంగడి ఆదాయం.. కొందరికి భోజ్యం



పల్లె వెలుగు

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ప్రతి శుక్రవారం జరిగే వార సంత(అంగడి)కి ప్రత్యేకత ఉంది. చుట్టూ 40కిలోమీటర్ల పరిధిలో ఇంత పెద్ద అంగడి మరెక్కడా జరగదు. ఇక్కడికి హుస్నాబాద్ మం డలం నుంచే కాకుండా చుట్టుపక్కల మండలాలు, ఇతర జిల్లాల వారు వచ్చి పశువులు, మేకలు, గొర్రెలు, కూరగాయలు, ఇతర వస్తువులు కొనుగోలు, అమ్మకాలు చేస్తుంటారు. హుస్నాబాద్ అంగడి వేలం రూ.కోటి దాటేనా..గతేడాది అధికారులు, కాంట్రాక్టర్, పాలకవర్గం కుమ్మక్కుతో రూ.28 లక్షలు తగ్గుముఖం 2024-25లో అంగడి వేలం రూ.1. 20 కోట్ల ఆదాయం 2025-26లో రూ.92.20 లక్షలకు పరిమితం ఆదాయం పెంచడంలో పాలకవర్గం, అధికారులు విఫలం అంగడిలో సౌకర్యాలు కరువునేడు హుస్నాబాద్‌లో వేలం పాట సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ప్రతి శుక్రవారం జరిగే వార సంత(అంగడి)కి ప్రత్యేకత ఉంది. చుట్టూ 40కిలోమీటర్ల పరిధిలో ఇంత పెద్ద అంగడి మరెక్కడా జరగదు. ఇక్కడికి హుస్నాబాద్ మం డలం నుంచే కాకుండా చుట్టుపక్కల మండలాలు, ఇతర జిల్లాల వారు వచ్చి పశువులు, మేకలు, గొర్రెలు, కూరగాయలు, ఇతర వస్తువులు కొనుగోలు, అమ్మకాలు చేస్తుంటారు. పశువుల సంత ఇక్కడి ప్రత్యేకతగా చెప్పవచ్చు. ఈ అంగడి ఏర్పడినప్పటి నుంచి దినదినాభివృద్ధి చెందుతున్నది. శుక్రవారం వచ్చిందంటే హుస్నాబాద్ పట్టణంలో దుకాణాలు, పశువులు, ఇతర సామగ్రికి సంబంధించిన షాపు లు, వాహనాలు తదితరాలతో పట్టణం మొత్తం రద్దీగా మారుతుంది. అంగడితో ఒక్కరోజే కోట్ల రూపాయల లావాదేవీలు జరుగుతాయి. ఇంత టి ప్రాధాన్యత ఉన్న హుస్నాబాద్ అంగడి ఆదాయానికి కొందరు గండికొట్టడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏటా అంగడి వేలం ఆదాయం పెరగాల్సింది పోయి తగ్గుతున్నది. అధికారుల నిర్లక్ష్యంతో అంగడి ప్రాంతం లో సరైన సౌకర్యాలు కల్పించకపోవడం, టెండర్లలో లాభాపేక్షకే ప్రాధాన్యం ఇవ్వడంతో మున్సిపల్ ఆదాయానికి గండిపడుతున్నదనే ఆరోపణలు ఉన్నాయి. 1977లో రూ.9వేల వేలంతో ప్రారంభం హుస్నాబాద్ పట్టణంలో మొదట గాంధీ విగ్ర హం వద్ద 1953లో అంగడి ప్రారంభమైంది. దీనికి 1977లో తొలిసారి వేలం నిర్వహించగా, రూ.9వేల ఆదాయం వచ్చిందని పట్టణ సీనియర్ సిటిజన్స్ చెబుతున్నారు. పట్టణం మున్సిపాలిటీగా రూపాంతరం చెందిన తర్వాత రూ. 60 లక్షల ఆదాయం వచ్చింది. అనంతరం ఏటా వేలం ధర పెరుగుతూ వచ్చిందే తప్పా తగ్గలేదు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి వేసిన వేలంలో కాంట్రాక్టర్లు రూ. 1,20,26,000లకు అంగడిని దక్కించుకున్నా రు. గతేడాది 2025-26 ఆర్థిక సంవత్సరంలో కేవలం రూ. 92,20,667లకు మాత్ర మే వేలం జరిగింది. సుమారు రూ.28 లక్షల ఆదాయం తగ్గింది. మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్లు, పాలకవర్గం కుమ్మక్కై వేలాన్ని కుదించారనే విమర్శలు ఉన్నాయి. సౌకర్యాలు కరువు హుస్నాబాద్ పట్టణం వ్యాపార, వాణిజ్య రం గంలో దూసుకుపోతున్నది. అందుకు అనుగుణంగా అంగడి ప్రాంతంలో సౌకర్యాలు కల్పిం చి, ఏటా ఆదాయాన్ని పెంచుకోవాల్సిన అధికారులు అలా చేయడం లేదనే విమర్శలు ఉన్నా యి. దీంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో చిన్నచిన్న అంగళు వెలుస్తున్నాయి. దీంతో హుస్నాబాద్ అంగడికి ప్రాధాన్యం తగ్గుతోంది. అంగడిలో ఇప్పటికీ పశువులకు నీళ్లు పెట్టేందుకు నీటి సౌకర్యం లేకపోవడం గమనార్హం. కేవలం ఒక రేకులషెడ్డు వేసి అధికారులు చేతు లు దులుపుకొన్నారు. పశువులకు నీటి తొట్లు, నీడ కోసం ఏర్పాట్లు చేయడం, అంగడికి వచ్చే వారికి తాగునీటి సౌకర్యం కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం అంగడి వేలం దక్కించుకు న్న కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు న్నారు. పశువు అమ్మినా, కొన్నా రూ.250 ఫీజు వసూలు చేయాల్సి ఉండగా, ఒక్కో వారం రూ.300ల నుంచి రూ. 400లు వరకు ఫీజు వసూలు చేస్తున్నారు. గొర్రె, మేకకు రూ. 200లకు బదులు అదనంగా ఫీజు వసూలు చేస్తున్నారు. కూరగాయల విక్రయదా రులు, హోటళ్లు, చేతి వృత్తుల వారి నుంచి అధికంగా ఫీజు వసూలు చేయ డంతో అంగడికి వచ్చేందుకు వ్యాపారులు వెనుకంజ వేస్తున్నారు. అంగడి ప్రాంతంలో సౌకర్యాలు కల్పిం చి, ఏటా ఆదాయాన్ని పెంచుకోవాల్సిన అధికారులు అలా చేయడం లేదనే విమర్శలు ఉన్నా యి. దీంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో చిన్నచిన్న అంగళ్లు వెలుస్తున్నాయి. దీంతో హుస్నాబాద్ అంగడికి ప్రాధాన్యం తగ్గుతోంది. అంగడిలో ఇప్పటికీ పశువులకు నీళ్లు పెట్టేందుకు నీటి సౌకర్యం లేకపోవడం గమనార్హం. కేవలం ఒక రేకులషెడ్డు వేసి అధికారులు చేతు లు దులుపుకొన్నారు. పశువులకు నీటి తొట్లు, నీడ కోసం ఏర్పాట్లు చేయడం, అంగడికి వచ్చే వారికి తాగునీటి సౌకర్యం కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం అంగడి వేలం దక్కించుకు న్న కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు న్నారు. రూ.కోటి దాటిస్తారా? కుమ్మక్కవుతారా? రూ.9వేలతో ప్రారంభమైన హుస్నాబాద్ వార సంత(అంగడి) దినదినాభివృద్ధి చెంది రూ.కోటి దాటే వరకు వచ్చింది. కానీ, కొందరి నిర్లక్ష్యంతో గతేడాది కేవలం రూ.92లక్షలకే పరిమితమైంది. ఈ ఆర్థిక సంవత్సరానికి ఈనెల 18న అంగడి వేలం వేసేందుకు అధికారులు ప్రకటన విడుదల చేశారు. 2024-25ఆర్థిక సంవత్సరంలో రూ.1.20కోట్లు దాటిన వేలం ఈ ఆర్థిక సంవత్సరంలోనూ దాటుతుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 2025-26 సంవత్సరంలో మాదిరిగానే కాంట్రాక్టర్లతో కుమ్మక్కై అంగడి వేలాన్ని రూ.కోటి లోపు పూర్తి చేస్తారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒకవేళ 2026-27లో రూ. కోటి లోపే వేలం పూర్తి చేస్తే అది పాలకవర్గం, అధికారులు, కాంట్రాక్టర్ల కుమ్మక్కుతోనే జరుగుతుందని ప్రతిపక్ష పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు.

# తినే అన్నం మీద విషం చిమ్మడమే

పల్లె వెలుగు


”ఎంత అమానవీయం! పేదవాళ్ల చదువుల మీద, తినే అన్నం మీద విషం చిమ్మడం. గరికపాటి నరసింహారావు అనే ప్రవచనకర్త, కనీస స్పృహ, విచక్షణ లేకుండా తూలిన ఆ మాటల్లో రెండు ప్రధానమైన విషయాలు ఉన్నాయి. ఒకటి: ‘ప్రభుత్వం పుస్తకాలు ఇవ్వడం ఏంటి? యూనిఫామ్‌లు ఇవ్వడం ఏంటి? అన్నం పెట్టడం ఏంటి? చదువు చెప్పాలి కానీడ చదువుకుంటే చదువుకోమనండి, లేకపోతే మానేయమనండి.’ రెండవది: ‘ఇన్ని సౌకర్యాలు ఇస్తే, మళ్ళీ అందులో బల్లి పడింది, పిల్లి పడింది అని అంటారు..పడవా మరి?’ ఈ మాటల్లో సామాజిక అవగాహన, స్పృహ లేవు సరికదాడ కనీస మానవత్వం, సహానుభూతి అంతకన్నా లేవు. ఇది మనసులో గూడుకట్టుకుపోయి ఉన్న పేదరికం పట్ల వ్యతిరేక భావజాలానికి నిదర్శనం. ఆకలిని అవమానించడం, బల్లి, పిల్లి పడితే పడనివ్వండి అనడంలో ఆ పసిపిల్లలు బతికితే ఏంటి? లేకపోతే పోతే ఏంటి? అనే చులకనభావం, కర్కశత్వం. ఆకలి రుచి తెలిస్తే మధ్యాహ్న భోజన పథకంలోని ఔన్నత్యం అర్థమవుతుంది. వడ్డించిన విస్తరి జీవితాలు గడిపేవారికి ఇది ఎప్పటికీ అర్థం కాదు. ఈ దేశంలో కోట్లాది కుటుంబాలు దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తున్నాయి. అంటే కూడు, గూడు, గుడ్డ అనే కనీస అవసరాలు కూడా తీర్చుకోలేని స్థితిలో ఉన్నారు. ఈ దేశంలో 30 కోట్ల మంది దారిద్ర్య రేఖకు దిగువన జీవించేవారు ఉన్నారు. వీరి కుటుంబాలలో సరైన తిండి లేక, పౌష్టికాహార లోపంతో ఏటా రెండున్నర లక్షల మంది పిల్లలు చనిపోతున్నారు. పేదరికం కారణంగా తల్లిదండ్రులు పిల్లలను బడికి పంపక, తమతో పాటు కూలిపనులకు తీసుకుపోతున్నారు. యునిసెఫ్, ఎన్.ఎఫ్.హెచ్.ఎస్ నివేదికల ప్రకారం, భారత్ లోని పిల్లలలో 35 శాతం పైగా వయసుకు తగ్గ పొడవు లేరు. 19 శాతం తీవ్ర పోషకాహార లోపంతో వున్నారు. పదవ తరగతి పూర్తయ్యేలోపు పేదవాళ్ల పిల్లలు 12 నుండి 17 శాతం వరకు డ్రాపవుట్ అవుతున్నారు. అయితే మధ్యాహ్న భోజన పథకం వలన డ్రాపవుట్లు తగ్గడమే కాకుండా, హాజరు పది శాతం వరకు పెరిగిందని గణాంకాలు చెబుతున్నాయి. పిల్లలు బడికి క్రమం తప్పకుండా హాజరవుతున్నారు. పిల్లల ఆకలి అవసరాలు తీరడమే కాకుండా, పౌష్టికాహార లోపం వలన చనిపోయే పిల్లల శాతం తగ్గింది. తల్లిదండ్రులకు భారం తగ్గి వారి జీవన ప్రమాణాలు కొంత మెరుగవడానికి ఇది దోహదపడుతుంది. ఈ మధ్యాహ్న భోజన పథకం రూపొందించడంలో, అమలు చేయడంలో ఉన్నతమైన ఉద్దేశం, ఇటువంటి విస్తృత ప్రయోజనాలు ఇమిడి ఉన్నాయి. ఆకలితో ఉన్న పిల్లవానికి చదువు చెప్పడం కాదు, ముందు అతని ఆకలి తీర్చాలి. అప్పుడే చదువును ఆకళింపు చేసుకోగలుగుతాడు. శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా ఆరోగ్యవంతమైన తరం తయారు కాగలుగుతుంది. అందరికీ ప్రాథమిక విద్యనందించాలని రాజ్యాంగ సవరణ చేసి, 14 సంవత్సరాల లోపు పిల్లల చదువును ‘ప్రాథమిక హక్కు’గా మార్చడంలో ప్రధానమైన ఉద్దేశం ఇదే. ఇన్ని సౌకర్యాలు కల్పిస్తూ పుస్తకాలు, యూనిఫాం, భోజనం పెడితే ‘ఉపెళ్లికొడుకుల్లా తయారవుతారు కానీ చదవరు’ అనే వెకిలి మాటలు పేదల పట్ల చులకన భావానికి పరాకాష్ట. ఈ ప్రభుత్వ పాఠశాలల్లో, హాస్టళ్లలో చదివిన పేద పిల్లలు డాక్టర్లు, ఇంజినీర్లు, ప్రొఫెసర్లు, న్యాయమూర్తులు, శాస్త్రవేత్తలు, ఐ.ఏ.ఎస్, ఐ.పి.ఎస్ అధికారులుగా తయారయ్యారు, అవుతున్నారు. దీనికి వందలాది



ఉదాహరణలు ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో ఉన్నాయి. నేను ఒక సామాన్యమైన వాడిని. గ్రామీణ ప్రాంతం, పేదరికం నుండి వచ్చిన వాడిని. ప్రభుత్వం ఇచ్చిన మధ్యాహ్న భోజనం, యూనిఫాం సౌకర్యాలు ఉపయోగించుకుని, 10వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వాడిని. ఈ రోజు నేను ఒక ఐ.పి.ఎస్ ఆఫీసర్ అయ్యాను. నాలాంటివారు ఎన్నో వందల మంది ఈ సదుపాయాలు ఉపయోగించుకుని ఈరోజు ఉన్నత స్థానాల్లో ఉన్నారు. దీనివలన సమాజంలో ఆర్థిక సామాజిక అసమానతలు తగ్గించడానికి అవకాశం ఉంటుంది. కానీ, గరికపాటి వంటి వారి మాటలను సమర్థించే ఉన్మాద మానసిక స్థితిగల వ్యక్తులు పేదరికాన్ని వెక్కిరిస్తున్నారు. పేదవాడు పేదవాడిగానే మరణించాలి అనే క్రూరమైన ఆలోచనా విధానం వీరిలో కనపడుతుంది. మధ్యాహ్న భోజనం వంటి పథకాలను కేవలం ఖర్చుగా చూడకూడదు. ఇది భవిష్యత్తు మీద ప్రభుత్వం చేస్తున్న పెట్టుబడి (ఇన్వెస్ట్‌మెంట్)గా చూడాలి. ఇది అక్షర సత్యం. దీనివలన శక్తివంతమైన మానవవనరులను తయారుచేయగలుగుతాం. సమాజంలో అన్ని వర్గాలకు సమానమైన అవకాశాలు దక్కినప్పుడు, కులమతాలకు అతీతంగా ప్రతి పేదకుటుంబం ఎదిగినప్పుడు శక్తివంతమైన భారతదేశం తయారవుతుంది. ఇప్పటికే విద్యారంగంలో తీవ్రమైన అసమానతలు ఉన్నాయి. ధనవంతులకు ఇంటర్నేషనల్, కార్పొరేట్ స్కూళ్ల ద్వారా ఆధునిక, నాణ్యమైన విద్య అందుబాటులో ఉంది. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాలలోని పేద పిల్లలు వారితో పోటీ పడగలగాలి. అందుకు ఇటువంటి కనీస సౌకర్యాలు చాలా అవసరం. పేదవాడి విద్యపై చేసే ఇటువంటి అహంకారపూరిత వ్యాఖ్యానాలను కేవలం వ్యక్తిగతంగా చూడకూడదు. అభ్యుదయవాదులు, మానవతావాదులు వీటిని ఖండించాలి. లేకపోతే అబద్ధమే నిజమని నమ్మే ప్రమాదం ఉంది. ఒక నిజాన్ని బతికించాలంటే, దానికి సంబంధించిన అబద్ధాన్ని అంతం చేయాలి. సత్యమేవ జయతే.కానీ చదవరు’ అనే వెకిలి మాటలు పేదల పట్ల చులకన భావానికి పరాకాష్ట. ఈ ప్రభుత్వ పాఠశాలల్లో, హాస్టళ్లలో చదివిన పేద పిల్లలు డాక్టర్లు, ఇంజినీర్లు, ప్రొఫెసర్లు, న్యాయమూర్తులు, శాస్త్రవేత్తలు, ఐ.ఏ.ఎస్, ఐ.పి.ఎస్ అధికారులుగా తయారయ్యారు, అవుతున్నారు. దీనికి వందలాది ఉదాహరణలు ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో ఉన్నాయి. నేను ఒక సామాన్యమైన వాడిని. గ్రామీణ ప్రాంతం, పేదరికం నుండి వచ్చిన వాడిని. ప్రభుత్వం ఇచ్చిన మధ్యాహ్న భోజనం, యూనిఫాం సౌకర్యాలు ఉపయోగించుకుని, 10వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వాడిని. ఈ రోజు నేను ఒక ఐ.పి.ఎస్ ఆఫీసర్ అయ్యాను. నాలాంటివారు ఎన్నో వందల మంది ఈ సదుపాయాలు ఉపయోగించుకుని ఈరోజు ఉన్నత స్థానాల్లో ఉన్నారు. దీనివలన సమాజంలో ఆర్థిక సామాజిక అసమానతలు తగ్గించడానికి అవకాశం ఉంటుంది. కానీ, గరికపాటి వంటి వారి మాటలను సమర్థించే ఉన్మాద మానసిక స్థితిగల వ్యక్తులు పేదరికాన్ని వెక్కిరిస్తున్నారు. పేదవాడు పేదవాడిగానే మరణించాలి అనే క్రూరమైన ఆలోచనా విధానం వీరిలో కనపడుతుంది. మధ్యాహ్న భోజనం వంటి పథకాలను కేవలం ఖర్చుగా చూడకూడదు. ఇది భవిష్యత్తు మీద ప్రభుత్వం చేస్తున్న పెట్టుబడి (ఇన్వెస్ట్‌మెంట్)గా చూడాలి. ఇది అక్షర సత్యం. దీనివలన శక్తివంతమైన మానవవనరులను తయారుచేయగలుగుతాం. సమాజంలో అన్ని వర్గాలకు సమానమైన అవకాశాలు దక్కినప్పుడు, కులమతాలకు అతీతంగా ప్రతి పేదకుటుంబం ఎదిగినప్పుడు శక్తివంతమైన భారతదేశం తయారవుతుంది. ఇప్పటికే విద్యారంగంలో తీవ్రమైన అసమానతలు ఉన్నాయి. ధనవంతులకు ఇంటర్నేషనల్, కార్పొరేట్ స్కూళ్ల ద్వారా ఆధునిక, నాణ్యమైన విద్య అందుబాటులో ఉంది. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాలలోని పేద పిల్లలు వారితో పోటీ పడగలగాలి. అందుకు ఇటువంటి కనీస సౌకర్యాలు చాలా అవసరం. పేదవాడి విద్యపై చేసే ఇటువంటి అహంకారపూరిత వ్యాఖ్యానాలను కేవలం వ్యక్తిగతంగా చూడకూడదు. అభ్యుదయవాదులు, మానవతావాదులు వీటిని ఖండించాలి. లేకపోతే అబద్ధమే నిజమని నమ్మే ప్రమాదం ఉంది. ఒక నిజాన్ని బతికించాలంటే, దానికి సంబంధించిన అబద్ధాన్ని అంతం చేయాలి. సత్యమేవ జయతే.చులకన భావానికి పరాకాష్ట. ఈ ప్రభుత్వ పాఠశాలల్లో, హాస్టళ్లలో చదివిన పేద పిల్లలు డాక్టర్లు, ఇంజినీర్లు, ప్రొఫెసర్లు, న్యాయమూర్తులు, శాస్త్రవేత్తలు, ఐ.ఏ.ఎస్, ఐ.పి.ఎస్ అధికారులుగా తయారయ్యారు, అవుతున్నారు. దీనికి వందలాది ఉదాహరణలు ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో ఉన్నాయి. నేను ఒక సామాన్యమైన వాడిని. గ్రామీణ ప్రాంతం, పేదరికం నుండి వచ్చిన వాడిని. ప్రభుత్వం ఇచ్చిన మధ్యాహ్న భోజనం, యూనిఫాం సౌకర్యాలు ఉపయోగించుకుని, 10వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వాడిని. ఈ రోజు నేను ఒక ఐ.పి.ఎస్ ఆఫీసర్ అయ్యాను. నాలాంటివారు ఎన్నో వందల మంది ఈ సదుపాయాలు ఉపయోగించుకుని ఈరోజు ఉన్నత స్థానాల్లో ఉన్నారు. దీనివలన సమాజంలో ఆర్థిక సామాజిక అసమానతలు తగ్గించడానికి అవకాశం ఉంటుంది. కానీ, గరికపాటి వంటి వారి మాటలను సమర్థించే ఉన్మాద మానసిక స్థితిగల వ్యక్తులు పేదరికాన్ని వెక్కిరిస్తున్నారు. పేదవాడు పేదవాడిగానే మరణించాలి అనే క్రూరమైన ఆలోచనా విధానం వీరిలో కనపడుతుంది. మధ్యాహ్న భోజనం వంటి పథకాలను కేవలం ఖర్చుగా చూడకూడదు. ఇది భవిష్యత్తు మీద ప్రభుత్వం చేస్తున్న పెట్టుబడి (ఇన్వెస్ట్‌మెంట్)గా చూడాలి. ఇది అక్షర సత్యం. దీనివలన శక్తివంతమైన మానవవనరులను తయారుచేయగలుగుతాం. సమాజంలో అన్ని వర్గాలకు సమానమైన అవకాశాలు దక్కినప్పుడు, కులమతాలకు అతీతంగా ప్రతి పేదకుటుంబం ఎదిగినప్పుడు శక్తివంతమైన భారతదేశం తయారవుతుంది. ఇప్పటికే విద్యారంగంలో తీవ్రమైన అసమానతలు ఉన్నాయి. ధనవంతులకు ఇంటర్నేషనల్, కార్పొరేట్ స్కూళ్ల ద్వారా ఆధునిక, నాణ్యమైన విద్య అందుబాటులో ఉంది. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాలలోని పేద పిల్లలు వారితో పోటీ పడగలగాలి. అందుకు ఇటువంటి కనీస సౌకర్యాలు చాలా అవసరం. పేదవాడి విద్యపై చేసే ఇటువంటి అహంకారపూరిత వ్యాఖ్యానాలను కేవలం వ్యక్తిగతంగా చూడకూడదు. అభ్యుదయవాదులు, మానవతావాదులు వీటిని ఖండించాలి. లేకపోతే అబద్ధమే నిజమని నమ్మే ప్రమాదం ఉంది. ఒక నిజాన్ని బతికించాలంటే, దానికి సంబంధించిన అబద్ధాన్ని అంతం చేయాలి. సత్యమేవ జయతే.

# 22ఎ నుంచి ఎపిఐఐసి భూముల తొలగింపు

**మ్యుటేషన్ కింద 51,603 ఎకరాలకు ఉత్తర్వులు**



ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎపిఐఐసి)కి కేటాయించిన భూములను నిషేధిత ఆస్తుల జాబితా (22-ఎ) నుంచి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన జిఓ 61ను పరిశ్రమలశాఖ కార్యదర్శి ఎన్ యువరాజ్ ఆదివారం విడుదల చేశారు. ఈ భూముల్లో పరిశ్రమలు స్థాపించిన వారు తమ ఆస్తులను బ్యాంకుల్లో తాకట్టు పెట్టి రుణాలు పొందలేకపోతున్నారని ఈ నెల 13న జరిగిన మంత్రివర్గంలో చర్చించిన విషయం తెలిసిందే. మంత్రివర్గ నిర్ణయం మేరకు 22ఎ నుంచి తొలగించేందుకు అవసరమైన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 14 జోన్లలో 51,603.46 ఎకరాల ప్రభుత్వ, డికెటి, పట్టా భూములను తొలగించనుంది. ఇకపై ఈ భూములు రెవెన్యూ రికార్డుల్లో ఎపిఐఐసి పేరు మీద ఉంటాయి. ఎపిఐఐసి, జిల్లా కలెక్టర్లు మిషన్ మోడ్‌లో పనిచేసి ఎపిఐఐసి స్వాధీనంలో ఉన్నవాటిని గుర్తించి ఎపి ల్యాండ్ మేనెజ్‌మెంట్ అథారిటీకి పంపించాలని కార్యదర్శి యువరాజ్ ఆదేశాలు జారీ చేశారు. ఎపిఐఐసికి ప్రతినెలా వీటిపై నివేదిక ఇవ్వాలని పేర్కొన్నారు. ఎపిఐఐసి జోనల్ మేనేజర్ పరిహారం చెల్లించిన తర్వాత మ్యుటేషన్ కోసం సంబంధిత తహశీల్దార్, ఆర్‌డిఒకు దరఖాస్తు చేసి జిల్లా కలెక్టర్, ఎపిఐఐసి ప్రధాన కార్యాలయానికి కాపీలు పంపాలని తెలిపారు. దరఖాస్తు అందుకున్న వెంటనే తహశీల్దార్.. ఎపిఐఐసి పేరుతో మ్యుటేషన్ చేయాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ పర్యవేక్షణలో 15 రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి కావాలని ఆదేశించారు. తక్షణ రిజిస్ట్రేషన్ కోసం ఎపిఐఐసి జోనల్ మేనేజర్లు.. జిల్లా కలెక్టర్లకు భూముల వివరాలతో ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులు ఆధారంగా 22-ఎ నుంచి తొలగించడం ఎందుకు అవసరమో వివరించాలని పేర్కొన్నారు. ప్రతిపాదనలు అందుకున్న తర్వాత పరిశీలించి కలెక్టర్లు ఉత్తర్వులు జారీ చేస్తారని వెల్లడించారు. సంబంధిత సబ్ రిజిస్ట్రార్‌కు 22-ఎ నుంచి తొలగించాలనే సమాచారంతో కూడిన ఆదేశాలు కలెక్టర్లు ఇవ్వాలి. కలెక్టర్ల ఉత్తర్వుల ఆధారంగా జిల్లా రిజిస్ట్రార్ ఈ భూములను ఎపిఐఐసి పేరుతో రిజిస్ట్రేషన్ చేసేందుకు అనుమతినిస్తారు.

## వేతనాల పెంపు కోరుతూ మరో పోరాటం

పల్లె వెలుగు




**ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్**

రాష్ట్రంలో అంగన్‌వాడీ వర్కర్స్‌కు, హెల్పర్స్‌కు వేతనాలు పెంచాలని కోరుతూ మరోమారు దశలవారీ పోరాటం చేయాలని ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశం ఉపాధ్యక్షులు సిహెచ్ సుప్రజ అధ్యక్షతన విజయవాడలోని ఎంబివికెలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలకు వేతనాల పెంపు, హెల్పర్లకు పదోన్నతులకు నియమ నిబంధనలు ఉత్తర్వులు సవరణ, గ్రాట్యూటీ అమలు, మే నెలలో వేసవి సెలవులు, ఇతర సమస్యలపై పోరాటం కొనసాగించాలని నిర్ణయించారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మ మాట్లాడుతూ.. శాసనసభ బడ్జెట్ సమావేశాలు సందర్భంగా అంగన్‌వాడీల వేతనాలు పెంచాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని ఫిబ్రవరి 22 నుంచి 27వ తేదీ వరకూ అన్ని జిల్లాల్లో రిలే నిరాహార దీక్షలు, ఈ నెల 2న విజయవాడలో మహాధర్నా చేసి డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. గతేడాది కాలంగా వివిధ రూపాల్లో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. ప్రభుత్వం వైపు నుంచి ఎటువంటి స్పందన లేదన్నారు. ఈ నెల 2న శాంతియుతంగా ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలపై అత్యంత దుర్మార్గంగా ముసుగులు వేసి అక్రమ అరెస్టులకు ప్రభుత్వం పాల్పడిందన్నారు. ఈ నెల 10న మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి చర్చలకు యూనియన్ నాయకులను పిలిచి, మొండిచేయి చూపారన్నారు. అంగన్‌వాడీలు 42 రోజులు సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేదని, ప్రభుత్వంపై పోరాటం చేస్తే వేతనాలు కట్ చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో అధికారులు 3 నుంచి 4 రోజులు వేతనం కట్ చేస్తామని చెబుతున్నారని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. బెదిరింపులతో తమ పోరాటాన్ని అణచివేయలేరని హెచ్చరించారు. మరోసారి దశలవారీ పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బేబిరాణి, సుధారాణి, కుమారి, కోకిల, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ వ్యవస్థకు మౌలిక సదుపాయాలు అవసరం

పల్లె వెలుగు

కోర్టుల నిర్మాణం, మౌలిక వసతుల కల్పనతో ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందిచవచ్చునని జిల్లా ఎస్పీ ఎస్‌వి మాధవరెడ్డి అన్నారు. విజయనగరం జిల్లా శృంగవరపుకోట పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవన శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, రాష్ట్ర లోక్ అదాలత్ చైర్మన్ సీహెచ్.మానవేంద్రనాథ్ రారు, పోర్ట్ఫోలియో (అడ్మినిస్ట్రేషన్) జస్టిస్ టి. రాజశేఖర్‌రావుకు ఆదివారం పుష్ప గుచ్చం ఇచ్చారు. శృంగవరపుకోటలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నూతన భవన నిర్మాణం శంకుస్థాపనకు విచ్చేసిన సందర్భంగా వారికి పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం కోర్టు శంకుస్థాపన భూమి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి



మాట్లాడుతూ న్యాయ వ్యవస్థ సమాజంలో న్యాయం, సమానత్వం, ప్రజల హక్కులను పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నూతన భవన నిర్మాణం శంకుస్థాపనకు విచ్చేసిన సందర్భంగా వారికి పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం కోర్టు శంకుస్థాపన భూమి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ న్యాయ వ్యవస్థ సమాజంలో న్యాయం, సమానత్వం, ప్రజల హక్కులను పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రజలకు వేగవంతమైన, సమర్థవంతమైన న్యాయసేవలు అందించడానికి ఆధునిక సౌకర్యాలతో కోర్టు భవనం నిర్మించడం అవసరమని పేర్కొన్నారు. కొత్త కోర్టు భవనం నిర్మాణం పూర్తయ్యిన తర్వాత ప్రజలకు మరింత మెరుగైన న్యాయ సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత, విజయగనరం జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి, విజయనగరం జిల్లా ఎస్పీ దామోదర్, ఎస్.కోట జూనియర్ సివిల్ జడ్జి కనకలక్ష్మి, జిల్లాలోని వివిధ కోర్టులకు చెందిన న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి



పల్లె వెలుగు

అకాల వర్షాలు, ఈదురుగాలులకు మొక్కజొన్న పంట నేల మట్టమైందని, పంట చేతికొచ్చే సమయంలో కోలుకోలేని దెబ్బ నష్టపరిహారం చెల్లించిన ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా నాయకులు గేదెల సత్యనారాయణ కోరారు. ఈ మేరకు మండలంలోని గౌరీపురంలో నేలకొరిగిన మొక్కజొన్న పంటను ఆదివారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు మండలంలో 70 నుంచి 80 ఎకరాల్లో మొక్కజొన్న పంటకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. జిల్లాలో సుమారుగా వెయ్యి ఎకరాల్లో జొన్న పంట నష్టం జరిగిందన్నారు. బలిజిపేట మండలంలో 5వేల ఎకరాల్లో ఈ పంట సాగవుతుందని, ఇందులో సుమారుగా 70 నుండి 80 ఎకరాలు పంట నేలకు ఒరిగినట్లు తెలిపారు. ఎకరాకు రూ.30వేలు ఖర్చయిందని, గాలికి పంట నేలకొరగడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మరో వైపు మొక్కజొన్నకు మద్దతు ధర లేదన్నారు. మద్దతు ధర రూ.2400 అయినప్పటికీ దళారులు రూ.1600 నుండి రూ.1800కు కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. కావున ప్రభుత్వమే జొన్న పంటను మద్దతు ధరకు కొనేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే అకాల వర్షాలకు జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు పరిహారం చెల్లించాలని వ్యవసాయ అధికారులను కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు మండల గోవింద, మండల త్రినాధ, రెడ్డి రాంబాబు, ఖండాపు సింహాద్రి నాయుడు తదితరులు పాల్గొన్నారు పాచిపెంట: మండలంలో గత మూడు రోజులుగా ఈదురు గాలులతో కురిసిన వర్షానికి నేలకొరిగిన మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం నాయకులు కోరాడ ఈశ్వరరావు కోరారు. మండలంలోని పాంచాలి, మోసూరు, మాతుమూరు, గోగాడవలస గ్రామాల వద్ద నేలకొరిగిన మొక్కజొన్న పంటను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గోగడవలసకు చెందిన కొత్తకోట బంగారు రాజు అనే రైతు మాట్లాడుతూ ఆరుగాలం పండించిన మొక్కజొన్న పంట చేతికొచ్చే సమయానికి శుక్రవారం వీచిన ఈదురు గాలులు, వడగళ్ల వర్షానికి మొక్కజొన్న పంట నేలకొరిగి తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నష్టపోయిన వారికి పరిహారమందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ ఈదురు గాలులతో కూడిన వడగళ్ల వర్షంతో మొక్కజొన్న పంట నేలకొరిగి రైతులకు తీవ్ర నష్టం కలిగిందని, నష్టపోయిన రైతులు ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో నష్టపోయిన పంటలను పరిశీలించి, బాధిత రైతులకు పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వీరఘట్టం : అకాల వర్షం, పెనుగాలులకు అరటి, మొక్కజొన్న నేలకొరిగాయని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, కావున వారికి పరిహారం చెల్లించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎన్.సింహాచలం ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేలాది రూపాయలు శ్రమతో పాటు పెట్టుబడులు పెట్టి పంటల సాగు చేసినప్పటికీ అకాల వర్షం కారణంగా రైతులకు కష్టాన్ని మిగిల్చిందని అన్నారు. మరికొద్ది రోజుల్లో పంట చేతికొచ్చే తరుణంలో వర్షం కారణంగా పంట నేలమట్టమవ్వడంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గతేడాది అక్టోబర్లో జరిగిన అకాల వర్షం, పెనుగాలుల కారణంగా మండలంలోని కంబర, కంబర వలస, నడిమికెల్లా, చిట్టపూడి వలస, దశమంతపురం తదితర గ్రామాల్లో సుమారు 400 ఎకరాలకు పైబడి పంటలు నాశనం కావడంతో అప్పట్లో ప్రజాప్రతినిధులు, అధికారులు పరిశీలన చేశారే తప్ప పరిహారం అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. మళ్లీ ఇటీవల మండలంలోని కంబర, కంబరవలస, దశమంతపురం, వీరఘట్టం, నడిమికెళ్ల, చిట్టిపూడివలస తదితర గ్రామాల్లో అరటి, మొక్కజొన్న 275 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని, ఉద్యానవన శాఖ అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలన జరిపి పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.కొమరాడ : అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వి.ఇందిర డిమాండ్ చేశారు. రెండు రోజుల క్రితం కురిసిన అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ కొమరాడలో నిరసన చేపట్టారు. తదితర గ్రామాల్లో సుమారు 400 ఎకరాలకు పైబడి పంటలు నాశనం కావడంతో అప్పట్లో ప్రజాప్రతినిధులు, అధికారులు పరిశీలన చేశారే తప్ప పరిహారం అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. మళ్లీ ఇటీవల మండలంలోని కంబర, కంబరవలస, దశమంతపురం, వీరఘట్టం, నడిమికెళ్ల, చిట్టిపూడివలస తదితర గ్రామాల్లో అరటి, మొక్కజొన్న 275 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని, ఉద్యానవన శాఖ అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలన జరిపి పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.కొమరాడ : పంట చేతికొచ్చే తరుణంలో వర్షం కారణంగా పంట నేలమట్టమవ్వడంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను అన్ని అనంతరం కల్లికోటలో రైతు, జి.శ్రీనివాసరావు, గంట త్రినాధరావుకు చెందిన పంటలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా గత రెండు రోజులు పిడుగులు, వడగళ్ల వర్షంతో రైతులకు చేతికి అందికొచ్చిన మొక్కజొన్న, టమాట, అరటి, పామాయిల్, జీడి, నువ్వు పంటలు పూర్తిగా గాలికి నేలపాలయ్యాయన్నారు. యుద్ధ ప్రాతిపదికన రెవెన్యూ, ఉద్యాన, వ్యవసాయశాఖల అధికారులు సమన్వయంతో అన్ని గ్రామాల్లో పర్యటించి నష్టపోయిన పంటలను గుర్తించి నష్టపరిహారం చెల్లించి అన్ని విధాలా రైతులకు భరోసా కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకుల కొల్లి సాంబమూర్తి, పలువురు రైతులు పాల్గొన్నారు.

# పాలకవర్గాలు పోయే అధికారుల పాలనొచ్చే

పల్లె వెలుగు



జిల్లాలో రెండు మున్సిపాలిటీలు, ఒక నగర పంచాయతీ ఉన్నాయి. పార్వతీపురం గ్రేడ్ -1, సాలూరు గ్రేడ్-2 మున్సిపాలిటీలు కాగా, పాలకొండ నగరపంచాయితీగా ఉంది. గత ఏడేళ్లుగా రెండు ప్రభుత్వాల హయాంలో మున్సిపాలిటీల్లో అభివృద్ధి మూడడుగుల ముందుకు, ఆరడుగుల వెనక్కి అన్న చందంగా తయారైంది. దీంతో పట్టణ ప్రజలు ఎదుర్కొంటు న్న సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మిగిలి ఉన్నాయి. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వాలు పని చేయకపోవడంతో పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి సంక్షోభంలో పడింది. వివిధ గ్రాంట్ల కింద మంజూరైన నిధులతో అభివృద్ధి పనులు చేసినా సకాలంలో బిల్లులు మంజూరు కాని పరిస్థితి ఏర్పడింది. దీంతో కాంట్రాక్టర్లు మిగిలిన అభివృద్ధి పనులు చేయడా నికి ముందుకు రాని పరిస్థితి కనిపిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం కింద మంజూరైన నిధులతో బిటి రోడ్లు, సిసి రోడ్లు, కాలువల నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. కానీ పట్టణాల్లో అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయి. 14,15 ఆర్థిక సంఘం నిధులు మంజూరై అభివృద్ధి పనులు చేయడానికి టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. ఒకవేళ టెండర్లు ఖరారైనా, శంకుస్థాపనలు జరిగినా ఏళ్లతరబడి పనులు పూర్తి కాని పరిస్థితి నెలకొంది. దీని వల్ల పట్టణాల్లో అభివృద్ధి తిరోగమన దశలో వుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈనెల 16తో పట్టణ ప్రజలు ఎన్నుకున్న పాలకవర్గాల గడువు ముగిసింది. 17 నుంచి మున్సిపాలిటీ లు ప్రత్యేక అధికారుల ఏలుబడిలోకి వెళ్ళాయి. జిల్లా కేంద్రం మున్సిపాలిటీకి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. సాలూరు మున్సిపాలిటీకి ప్రత్యేక అధికారిగా జాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి, పాలకొండ నగర పంచాయతీకి సబ్ కలెక్టర్ స్వప్నిల్ పవర్ ప్రత్యేక అధికారులుగా నియామక మయ్యారు. మంత్రి ఇలాకాలో కంపు కొడుతున్న మరుగుదొడ్లుమంత్రి సంధ్యారాణి సొంత మున్సిపాలిటీలో గత రెండేళ్లుగా సామాజిక మరుగుదొడ్లు కంపు కొడుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో మరమ్మతులకు గురైన మరుగుదొడ్లు ఇప్పుడు అదే దుస్థితిలో ఉన్నాయి. సాలూరు పట్టణంలో ఉన్న మురికివాడలకు సమీపంలో సామాజిక మరుగుదొడ్లు నిర్మించారు. వాటి నిర్వహణా లోపం కారణంగా తరచూ మరమ్మతులకు గురవుతున్న పరిస్థితి నెలకొంది. గడచిన నాలుగేళ్లుగా వాటిని మరమ్మతు చేయడానికి మున్సిపాలిటీలో నిధులు లేకపోవడంతో వినియోగంలో లేవు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే మున్సిపాలిటీని సందర్శించిన సంధ్యారాణి సామాజిక మరుగుదొడ్ల సమస్యను ప్రస్తావించారు. వెంటనే మరమ్మతులు చేయాలని రెండేళ్ల క్రితం మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీలో నిధులు లేకపోతే ప్రభుత్వం నుంచి తీసుకొస్తానని, అంచనాలు తయారు చేయాలని గర్జించారు. రెండేళ్లు కావస్తున్నా మరుగుదొడ్లు మరమ్మతు కాలేదు. మహిళల ఆత్మగౌరవం నీటిమీద రాతలా మిగిలింది. ఇదేకాక పట్టణంలో అభివృద్ధి పనులు స్తంభించిపోయాయి. చేసిన పనులకు సంబంధించి సుమారు కోటి రూపాయల మేర బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో చేయాల్సిన పనులు ముందుకు సాగడం లేదు. మంత్రి శంకుస్థాపన చేసిన పనులు కూడా ఇంతవరకు ప్రారంభం కాని పరిస్థితి ఏర్పడింది. పట్టణానికి తాగునీటి సరఫరాకు సంబంధించిన ప్రాజెక్టు ఏళ్ల తరబడి పెండింగ్లో ఉంది. పెద్దగెడ్డ జలాశయం నుంచి తాగునీటి సరఫరా చేసే పథకానికి పనులు ప్రారంభం కాలేదు. మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు వైసిపి పాలకవర్గం ఆటంకం గా వుందని విమర్శలు గుప్పించిన మంత్రి సంధ్యారాణి ప్రత్యేక అధికారి పాలనలో అభివద్ధి పనులు ఎలా పరుగెత్తిస్తారనేది వేచి చూడాల్సిందే.నగర పంచాయతీ లోనూ సమస్యల కొలువేపాలకొండ నగరపంచాయితీలో కూడా గత కొంతకాలంగా సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదు. పట్టణానికి సంబంధించిన డంపింగ్ యార్డ్ కూడా సమస్యగా తయారైంది. పారిశుధ్య నిర్వహణకు ఇది గుదిబండగా మారింది. పట్టణ విస్తరణ పెరుగుతున్నా అందుకు తగ్గట్టుగా రహదారు విస్తరణ లేకపోవడంతో నిత్యం ట్రాఫిక్ సమస్య వేధిస్తుంది. గత ప్రభుత్వ హయాంలో మరమ్మతులకు గురైన మరుగుదొడ్లు ఇప్పుడు అదే దుస్థితిలో ఉన్నాయి. సాలూరు పట్టణంలో ఉన్న మురికివాడలకు సమీపంలో సామాజిక మరుగుదొడ్లు నిర్మించారు. వాటి నిర్వహణా లోపం కారణంగా తరచూ మరమ్మతులకు గురవుతున్న పరిస్థితి నెలకొంది. గడచిన నాలుగేళ్లుగా వాటిని మరమ్మతు చేయడానికి మున్సిపాలిటీలో నిధులు లేకపోవడంతో వినియోగంలో లేవు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే మున్సిపాలిటీని సందర్శించిన సంధ్యారాణి సామాజిక మరుగుదొడ్ల సమస్యను ప్రస్తావించారు. వెంటనే మరమ్మతులు చేయాలని రెండేళ్ల క్రితం మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీలో నిధులు లేకపోతే ప్రభుత్వం నుంచి తీసుకొస్తానని, అంచనాలు తయారు చేయాలని గర్జించారు. రెండేళ్లు కావస్తున్నా మరుగుదొడ్లు మరమ్మతు కాలేదు. మహిళల ఆత్మగౌరవం నీటిమీద రాతలా మిగిలింది. ఇదేకాక పట్టణంలో అభివృద్ధి పనులు స్తంభించిపోయాయి. చేసిన పనులకు సంబంధించి సుమారు కోటి రూపాయల నగర పంచాయతీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ దృష్టి సారించిన దాఖలాల్లేవు. పట్టణ పరిధిలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు మంజూరు కాని పరిస్థితి నెలకొంది. దీంతో మిగిలిన పనులు నత్తనడకన సాగుతున్నాయి.

# డిమాండ్ల పరిష్కారం కోసం ఐక్యం కావాలి

పల్లె వెలుగు




యుపిహెచ్‌సి మహాసభలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఉద్యోగులందరూ ఐక్యం కావాలని సిఐటియు రాష్ట్రఅధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్(యుపిహెచ్‌సి) ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రథమ మహాసభ విజయవాడలోని యుటిఎఫ్ కార్యాలయంలో ఆదివారం జరిగింది. ఈ మహాసభను ఏవి నాగేశ్వరరావు ప్రారంభించి మాట్లాడారు. యుపిహెచ్‌సి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, హెచ్ఆర్ పాలసీ, మినిమం టైం స్కేల్, లీవ్ పాలసీ అమలు చేయకుండా శ్రమ దోపిడీకి పాల్పడుతోందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నా నేటికీ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో తాత్సారం వహిస్తుందని పేర్కొన్నారు. యుపిహెచ్‌సి ఎంప్లాయిస్ యూనియన్ మహాసభ చేసే తీర్మానాలు, భవిష్యత్ కార్యాచరణకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని వెల్లడించారు. హక్కుల సాధన కోసం యుపిహెచ్‌సి ఉద్యోగులు ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. ఉధృతం చేసేందుకు ఈ మహాసభ నాంది కావాలని కోరారు. ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు ఐక్య పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం, వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని కోరారు. యుపిహెచ్‌సి ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జె సింహాచలం అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు టి రాజా రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో గెలుపే గీటురాయి

పల్లె వెలుగు

రానున్న సర్పంచ్, ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికల్లో విజయమే గీటురాయిగా పనిచేయాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్.. టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. పనిచేసిన వారికి తప్పకుండా పార్టీలోనూ, ప్రభుత్వంలోను సముచిత స్థానం ఉంటుందని స్పష్టంచేశారు. ఆదివారం మండలంలోని నెలివాడ సమీపంలో ప్రయివేటు ఫంక్షన్ హాల్లో టిడిపి మద్దతుదారులైన సర్పంచుల సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో చాసో సాహిత్యాన్ని, భావజాలాన్ని సేకరించి ముందు తరాలకు అందజేసిన వెలుగు రామినాయుడిని ఈ సందర్భంగా సత్కరించారు. అరసం నూతన కార్యవర్గం అనంతరం అభ్యుదయ రచయిత సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవాధ్యక్షులుగా చాగంటి తులసి, అధ్యక్షులుగా జిఎస్ చలం, ఉపాధ్యక్షులుగా బద్రి కూర్మారావు, ప్రధాన కార్యదర్శిగా రత్నాల సర్పంచులు ఉత్సవ విగ్రహాలుగా మిగిలారని చెప్పారు. టిడిపి కూటమి ప్రభుత్వం సర్పంచు లకు విధులతోపాటు, నిధులిచ్చి గ్రామాల అభివృద్ధికి కృషి చేసిందని తెలిపారు. 2024 -26లో చేసిన, జరిగిన అభివృద్ధి, సంక్షేమం ఎన్నడూ లేదని కొండపల్లి గుర్తుచేశారు. గౌరవాధ్యక్షులుగా చాగంటి తులసి, అధ్యక్షులుగా జిఎస్ చలం, ఉపాధ్యక్షులుగా బద్రి కూర్మారావు, ప్రధాన కార్యదర్శిగా రత్నాల సర్పంచులు ఉత్సవ విగ్రహాలుగా మిగిలారని చెప్పారు. టిడిపి కూటమి ప్రభుత్వం సర్పంచు లకు విధులతోపాటు, నిధులిచ్చి గ్రామాల అభివృద్ధికి కృషి చేసిందని తెలిపారు. 2024 -26లో చేసిన, జరిగిన అభివృద్ధి, సంక్షేమం ఎన్నడూ లేదని కొండపల్లి గుర్తుచేశారు.



కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ పి.వి.వి గోపాలరాజు, వైస్ చైర్మన్ కోరాడ కృష్ణ, మాజీ ఎంపిపి కొండపల్లి కొండలరావు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మక్కువ శ్రీధర్, మండలాల అధ్యక్షులు రాపాక అచ్చెన్నాయుడు, చప్ప చంద్రశేఖర్, గంట్యాడ శ్రీదేవి, కొండపల్లి భాస్కరరావు, పోలిపర్తి పోలినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# మానవాళి మనుగడకు నీటి గండం

పల్లె వెలుగు

నీరే ప్రాణాధారం. జల భద్రతతోనే భవిత సురక్షితం. నీరు లేకుండా జీవం లేదు. నీటి లభ్యత వున్న నదీ పరివాహక ప్రాంతాలు, తీరప్రాంతాల్లోనే ప్రాచీన నాగరికతలు, ఆధునిక సమాజాలు అభివృద్ధి చెందాయి. ఇది మానవ ఆవాసాల స్థిరత్వానికి మూలాధారం. 'నీటి పేరు వింటేనే నిలువునా తడిసిపోతాం/ నీరంటేనే జలజలలాడిపోతాం/ నీటితనంతో ప్రాణులం/ నిత్యజీవన తేజో విరాజితులమౌతాం' అంటారు డాక్టర్ ఎన్.గోపి 'జలగీతం' దీర్ఘకవితలో. నీరు వున్నాడశుద్ధంగా లేకపోతే జీవితం లేదు. అత్యంత విలువైన ప్రకృతి వనరులలో నీరు ఒకటి. అత్యంత అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా వాడే వనరులలో ప్రధానమైనదీ నీరే. 'జలమే జీవం' అని పెద్దలు చెప్పిన మాటడ ఇప్పుడో హెచ్చరిక. జనాభా పెరుగుదల కారణంగా నీటి లభ్యత లేని ప్రాంతాల్లో సమాజం తీవ్రమైన నీటి ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ఇది సామాజిక, ఆర్థిక అభివృద్ధిని ప్రభావితం చేస్తున్నది. ప్రపంచంలో నయా ఉదారవాద ఆర్థిక విధానాలు పురుడు పోసుకున్నాక నీటి ఆవశ్యకతపై చర్చ మొదలైంది. భవిష్యత్తరాలకు సురక్షిత నీటిని అందించాలన్న లక్ష్యం మొలకెత్తింది. నీటిని సంరక్షించుకోకపోతే, భవిష్యత్ అంధకారమౌతుందని, జీవకోటి మనుగడ ప్రశ్నార్థకమౌతుందని భయాందోళనలు అలముకున్నాయి.

భవిష్యత్‌లో ఎదురయ్యే నీటి సంక్షోభాలను అధిగమించేందుకు, ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ప్రతి యేటా మార్చి 22న 'ప్రపంచ జల దినోత్సవం' నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది 'నీరు–జెండర్' అనే థీమ్‌ను ఐరాస రూపొందించింది. 'నీరు ప్రవహించే చోట, సమానత్వం పెరుగుతుంది' అనే నినాదంతో నీటి చైతన్యం పెంపొందించే ప్రయత్నం చేస్తోంది. ఈ సందర్భంగాడ సమస్యకు మూలమెక్కడీ కారకులెవరు? లబ్ధి పొందుతున్నదెవరు? బాధితులెవరు? అన్న సత్యాన్ని విస్మరించకూడదు. ఐరాస అంచనా ప్రకారండ నేటికీ ప్రపంచ వ్యాప్తంగా 200 కోట్ల మందికి పైగా ప్రజలకు రక్షిత తాగునీరు అందుబాటులో లేదు. ఈ సంఖ్య వెనుక అత్యంత బాధితులుగా వుండేది మహిళలే. ఐరాస, డబ్లుహెచ్ఓ, యునెస్కో, యూఎన్ ఉమెన్, భారత జలశక్తి మంత్రిత్వ శాఖ గణాంకాల సహితంగా నమోదైన వాస్తవం ఇది. ప్రపంచవ్యాప్తంగా మహిళలు, బాలికలు ప్రతిరోజూ నీటి సేకరణకు 25 కోట్ల గంటలు వెచ్చిస్తున్నారు. ఇది పురుషులు, బాలుర కంటే మూడురెట్లు ఎక్కువ. ప్రతిరోజూ 20కోట్ల మంది భారతీయులు సుదూరాలు నడిచివెళ్లి నీటిని తెచ్చుకుంటున్నారు. వీరిలో అత్యధికులు మహిళలు, బాలికలే. ఐదేళ్లలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ కొళాయి ద్వారా రక్షిత మంచినీరు అందిస్తామని 2019లో ఆర్భాటంగా 'జల్ జీవన్ మిషన్' పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకం 2024 నాటికి పూర్తికావాల్సి వుండగా, చాలా రాష్ట్రాల్లో అసలు అమలుకే నోచుకోలేదు. దీంతో ఈ పథకం కాలపరిమితిని 2028 వరకూ పొడిగించడంతో పాటు, కేటాయింపులను కూడా రూ.8.69 లక్షల కోట్లకు పెంచుతూ ఇటీవల ప్రధాని మోడీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.

ఇప్పటికే వేసవి మొదలు కావడంతో దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో తాగునీటి కొరత తీవ్రమైంది. 2030 నాటికి దేశంలోని 21 ప్రధాన నగరాల్లో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటే ప్రమాదం వుందని గణాంకాలు చెబుతున్నాయి. పర్యావరణ విధ్వంసం కూడా దీనికి ప్రధాన కారణం. జల నాణ్యత సూచీలో 122 దేశాలలో భారత్ 120వ స్థానంలో వుంది. మనం భూగర్భ జలాలను, నీటి వనరులను కోల్పోవడమే కాదు, ఉన్న నీటిని కూడా విషపూరితం చేస్తున్నామని అనేక నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. స్వచ్ఛమైన నీరు అందించడం ప్రభుత్వాల బాధ్యత. ప్రజల ప్రాథమిక హక్కులను కూడా కాపాడలేని పరిస్థితిలో ప్రభుత్వాలున్నాయి. దేశంలో ఏటా 3.77 కోట్ల మంది కలుషిత నీటి వల్ల వ్యాధుల బారిన పడుతున్నారు. డయేరియా వంటి వ్యాధులతో ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ ఏడాది మొదట్లోనే ఇండోర్‌లో కలుషిత నీటితో 15 మంది మరణించిన సంగతి తెలిసిందే. లక్ష్యాలు గొప్ప వుంటే సరిపోదు, వాటి అమలు కూడా అంతే గొప్పగా వుండాలి. కాగితాలపై కనిపించే ప్రణాళికలు ఆచరణలో అమలుకు నోచుకోవాలి. పారదర్శకత లేని వ్యవస్థలో ప్రజా ప్రయోజనం కనిపించదనేది నిజమని ఎప్పటికప్పుడు రుజువౌతూనే వుంది. 'చిన్న ఝరం గిరులు దూకి జీవనదిగ మారినట్లు/ ఒచుక్క ఎదిగి



ఎదిగి పూర్ణ సుధాంశునిగ మారినట్లు/ ఒసరసి మహాతపమొనర్చి సంద్రంగా మారినట్లు' అంటారు సినారె. ఇదేవిధంగా, జల్ జీవన్ మిషన్ సహా ప్రభుత్వ నీటి పథకాలన్నిటినీ చిత్తశుద్ధితో అమలు చేస్తే, బొట్టు బొట్టు భద్రం చేస్తే.. ప్రజలు నీటి గండం నుంచి గట్టెక్కుతారు. అప్పులతో ఉత్పాదకత వైపు నడిచి రాష్ట్ర ఆదాయాన్ని మెరుగుపరచుకోలేకపోవటం. ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగిన డిస్ట్రిబ్యూటివ్ ఎకానమీ క్రమంగా డిస్టర్బ్ ఎకానమీగా మారే ప్రమాదం ఉన్నదనే ఆందోళన వ్యక్తమవుతున్నది. గత దశాబ్దంలో ఏర్పడిన బలమైన ఆర్థిక పునాది కారణంగా వ్యవస్థ ఇప్పటికీ నిలబడుతున్నప్పటికీ, సరైన విధాన నిర్ణయాలు లేకపోతే దీని ప్రభావం భవిష్యత్తులో స్పష్టంగా కనిపించే అవకాశం ఉన్నదని ఆర్థిక నిపుణులు చెప్తున్నారు. ఇంకొక ఆసక్తికర అంశం– డబ్బుల్లేవు అనే వాదన. ప్రభుత్వ వర్గాల నుంచి తరచుగా ఈ మాట వినిపిస్తున్నప్పటికీ, అదే సమయంలో ప్రజలకు ఉపయోగకరం కాని భారీ స్థాయి సమ్మిట్లు, స్టార్ హోటళ్లలో జరిగే అధికారిక సమావేశాలు కూడా కనిపిస్తున్నాయి. ప్రభుత్వానికి ఇప్పటికే అంతర్జాతీయ స్థాయి సమావేశ వేదికలు ఉండగా వాటిని వాడకుండా బయట ఖర్చులు చేయడం ఆర్థిక క్రమశిక్షణకు అనుగుణమా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దావత్‌లకు ఉపయోగపడే ప్రజా భవన్ ప్రభుత్వ కార్యక్రమాలకు ఉపయోగపడదా ?నీటి వనరుల విషయంలో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తున్నది. ఒకప్పుడు చెరువుల పునరుద్ధరణను విమర్శించినవారే ఇప్పుడు హైదరాబాద్‌లో నీటి కొరత గురించి మాట్లాడుతున్నారు. ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా పెరుగుతున్నదనే చర్చ జరుగుతున్నది. 2019 నుంచి 2023 మధ్య సమయానికి చెరువులు నింపడం వల్ల భూగర్భ జలాలు పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడిన విషయం కూడా గుర్తు చేసుకోవాల్సిందే. తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణ ఆరంభ సమయంలో మొదలైన ప్రజా భాగస్వామ్య ఆర్థిక విధానం రాష్ట్రాన్ని ముందుకు నడిపించింది. కానీ కాంగ్రెస్ పాలకుల అవగాహన లోపం, పరిపాలనలో గందరగోళం, ఆర్థిక దూరదృష్టి లేకపోవడం వల్ల అదే వ్యవస్థ దెబ్బతింటున్నది. తెలంగాణ అభివృద్ధి ప్రయాణం కొనసాగాలంటే స్పష్టమైన విధానాలు, ఆర్థిక క్రమశిక్షణ, ప్రజల భాగస్వామ్యం అవసరం. లేకపోతే ఒకప్పుడు చర్చకు వచ్చిన అభివృద్ధి నమూనా క్రమంగా బలహీనపడే ప్రమాదం ఉన్నది, ఇప్పు డు జరుగుతున్నది అదే. గత రెండేండ్లలో రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకునే మార్గాల అన్వేషణ శూ న్యం. పైగా వ్యక్తిగత ద్వేషంతో ఫెయిల్యూర్ మాడల్స్‌ను ప్రజలపై రుద్దే ప్రయత్నం జరుగుతున్నది. మానవ మనుగడకు కీలకమైన నీటి విషయంలో అసంధర్భ, అవాస్తవ విమర్శలతో 'కాస్ట్ బెనిఫిట్ అనాలసిస్' అనే తలతిక్క మాటలతో సమాజాన్ని తప్పుదోవ పట్టించిన వారే ఇప్పుడు హక్కుగా దక్కాల్సిన విద్యపై కూడా 'కాస్ట్ బెనిఫిట్ అనాలసిస్‌లు' మొదలు పెట్టారు. అదే మూసీ సుందరీకరణలో ఈ కాస్ట్ బెనిఫిట్ అనాలిసిస్ అంశంపై నోర్లు మెదపడం లేదు. ఇప్పటికైనా ఆలోచించాల్సింది ఒకటే.. తెలంగాణ ముందుకు వెళ్లాలా? లేక వెనక్కి వెళ్లే దిశలో అడుగులు వేస్తున్నట్టే సాగిపోవాలా? ప్రజలు అర్థం చేసుకోవాలి. ప్రజల అనుభవంలో నుంచి ఆలోచన రావాలి. ఉత్ప్రేరకపు మాటలు, దూషణలు, మనుషుల వ్యక్తిగత స్వార్థాల కోసం అల్లిన కట్టుకథలు, పిట్టకథలకు లొంగిపోతే ఇప్పుడు గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల పట్ల, రైతుల పట్ల నిత్యం జరుగుతున్న నిర్లక్ష్యపు ఘటనలు ఇతర వర్గాలకు పాకే ప్రమాదం ఎంతో దూరంలో లేదు. తెలంగాణను డిస్టర్బ్ కానివ్వొద్దు. డిస్ట్రక్షన్‌ను ఎదిరిద్దాం. ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగిన డిస్ట్రిబ్యూటివ్ ఎకానమీ క్రమంగా డిస్టర్బ్ ఎకానమీగా మారే ప్రమాదం ఉన్నదనే ఆందోళన వ్యక్తమవుతున్నది. గత దశాబ్దంలో ఏర్పడిన బలమైన ఆర్థిక పునాది కారణంగా వ్యవస్థ ఇప్పటికీ నిలబడుతున్నప్పటికీ, సరైన విధాన నిర్ణయాలు లేకపోతే దీని ప్రభావం భవిష్యత్తులో స్పష్టంగా కనిపించే అవకాశం ఉన్నదని ఆర్థిక నిపుణులు చెప్తున్నారు. ఇంకొక ఆసక్తికర అంశం– డబ్బుల్లేవు అనే వాదన. ప్రభుత్వ వర్గాల నుంచి తరచుగా ఈ మాట వినిపిస్తున్నప్పటికీ, అదే సమయంలో ప్రజలకు ఉపయోగకరం కాని భారీ స్థాయి సమ్మిట్లు, స్టార్ హోటళ్లలో జరిగే అధికారిక సమావేశాలు కూడా కనిపిస్తున్నాయి. ప్రభుత్వానికి ఇప్పటికే అంతర్జాతీయ స్థాయి సమావేశ వేదికలు ఉండగా వాటిని వాడకుండా బయట ఖర్చులు చేయడం ఆర్థిక క్రమశిక్షణకు అనుగుణమా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దావత్‌లకు ఉపయోగపడే ప్రజా భవన్ ప్రభుత్వ కార్యక్రమాలకు ఉపయోగపడదా ?నీటి వనరుల విషయంలో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తున్నది. ఒకప్పుడు చెరువుల పునరుద్ధరణను విమర్శించినవారే ఇప్పుడు హైదరాబాద్‌లో నీటి కొరత గురించి మాట్లాడుతున్నారు. ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా పెరుగుతున్నదనే చర్చ జరుగుతున్నది. 2019 నుంచి 2023 మధ్య సమయానికి చెరువులు నింపడం వల్ల భూగర్భ జలాలు పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడిన విషయం కూడా గుర్తు చేసుకోవాల్సిందే. తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణ ఆరంభ సమయంలో మొదలైన ప్రజా భాగస్వామ్య ఆర్థిక విధానం రాష్ట్రాన్ని ముందుకు నడిపించింది. కానీ కాంగ్రెస్ పాలకుల అవగాహన లోపం, పరిపాలనలో గందరగోళం, ఆర్థిక దూరదృష్టి లేకపోవడం వల్ల అదే వ్యవస్థ దెబ్బతింటున్నది. తెలంగాణ అభివృద్ధి ప్రయాణం కొనసాగాలంటే స్పష్టమైన విధానాలు, ఆర్థిక క్రమశిక్షణ, ప్రజల భాగస్వామ్యం అవసరం. లేకపోతే ఒకప్పుడు చర్చకు వచ్చిన అభివృద్ధి నమూనా క్రమంగా బలహీనపడే ప్రమాదం ఉన్నది, ఇప్పు డు జరుగుతున్నది అదే. గత రెండేండ్లలో రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకునే మార్గాల అన్వేషణ శూ న్యం. పైగా వ్యక్తిగత ద్వేషంతో ఫెయిల్యూర్ మాడల్స్‌ను ప్రజలపై రుద్దే ప్రయత్నం జరుగుతున్నది. మానవ మనుగడకు కీలకమైన నీటి విషయంలో అసంధర్భ, అవాస్తవ విమర్శలతో 'కాస్ట్ బెనిఫిట్ అనాలసిస్' అనే తలతిక్క మాటలతో సమాజాన్ని తప్పుదోవ పట్టించిన వారే ఇప్పుడు హక్కుగా దక్కాల్సిన విద్యపై కూడా 'కాస్ట్ బెనిఫిట్ అనాలసిస్‌లు' మొదలు పెట్టారు. అదే మూసీ సుందరీకరణలో ఈ కాస్ట్ బెనిఫిట్ అనాలిసిస్ అంశంపై నోర్లు మెదపడం లేదు. ఇప్పటికైనా ఆలోచించాల్సింది ఒకటే.. తెలంగాణ ముందుకు వెళ్లాలా? లేక వెనక్కి వెళ్లే దిశలో అడుగులు వేస్తున్నట్టే సాగిపోవాలా? ప్రజలు అర్థం చేసుకోవాలి. ప్రజల అనుభవంలో నుంచి ఆలోచన రావాలి. ఉత్ప్రేరకపు మాటలు, దూషణలు, మనుషుల వ్యక్తిగత స్వార్థాల కోసం అల్లిన కట్టుకథలు, పిట్టకథలకు లొంగిపోతే ఇప్పుడు గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల పట్ల, రైతుల పట్ల నిత్యం జరుగుతున్న నిర్లక్ష్యపు ఘటనలు ఇతర వర్గాలకు పాకే ప్రమాదం ఎంతో దూరంలో లేదు. తెలంగాణను డిస్టర్బ్ కానివ్వొద్దు. డిస్ట్రక్షన్‌ను ఎదిరిద్దాం. ఒకప్పుడు చెరువుల పునరుద్ధరణను విమర్శించినవారే ఇప్పుడు హైదరాబాద్‌లో నీటి కొరత గురించి మాట్లాడుతున్నారు. ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా పెరుగుతున్నదనే చర్చ జరుగుతున్నది. 2019 నుంచి 2023 మధ్య సమయానికి చెరువులు నింపడం వల్ల భూగర్భ జలాలు పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడిన విషయం కూడా గుర్తు చేసుకోవాల్సిందే. తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణ ఆరంభ సమయంలో మొదలైన ప్రజా భాగస్వామ్య ఆర్థిక విధానం రాష్ట్రాన్ని ముందుకు నడిపించింది. కానీ కాంగ్రెస్ పాలకుల అవగాహన లోపం, పరిపాలనలో గందరగోళం, ఆర్థిక దూరదృష్టి లేకపోవడం వల్ల అదే వ్యవస్థ దెబ్బతింటున్నది. తెలంగాణ అభివృద్ధి ప్రయాణం కొనసాగాలంటే స్పష్టమైన విధానాలు, ఆర్థిక క్రమశిక్షణ, ప్రజల భాగస్వామ్యం అవసరం. లేకపోతే ఒకప్పుడు చర్చకు వచ్చిన అభివృద్ధి నమూనా క్రమంగా బలహీనపడే ప్రమాదం ఉన్నది, ఇప్పు డు జరుగుతున్నది అదే. గత రెండేండ్లలో రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకునే మార్గాల అన్వేషణ శూ న్యం. పైగా వ్యక్తిగత ద్వేషంతో ఫెయిల్యూర్ మాడల్స్‌ను ప్రజలపై రుద్దే ప్రయత్నం జరుగుతున్నది. మానవ మనుగడకు కీలకమైన నీటి విషయంలో అసంధర్భ, అవాస్తవ విమర్శలతో 'కాస్ట్ బెనిఫిట్ అనాలసిస్' అనే తలతిక్క మాటలతో సమాజాన్ని తప్పుదోవ పట్టించిన వారే ఇప్పుడు హక్కుగా దక్కాల్సిన విద్యపై కూడా 'కాస్ట్ బెనిఫిట్ అనాలసిస్‌లు' మొదలు పెట్టారు. అదే మూసీ సుందరీకరణలో ఈ కాస్ట్ బెనిఫిట్ అనాలిసిస్ అంశంపై నోర్లు మెదపడం లేదు. ప్రమాదం ఎంతో దూరంలో లేదు. తెలంగాణను డిస్టర్బ్ కానివ్వొద్దు. డిస్ట్రక్షన్‌ను ఎదిరిద్దాం.

## కవిత్వమంటే గొప్ప సామాజిక అన్వేషణ




సమాజంలో యువకవులు చైతన్యాన్ని రగుల్కొల్పాలి

కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్

గ్రామీణ యువత తమ చుట్టూ జరిగే సామాజిక అంశాలను అంతర్ముఖంగా దర్శిస్తూ ఆర్ధతతో, ఆవేదనతో, సున్నితంగా, వ్యంగ్యంగా, చైతన్యం రగిలించేలా రచనలు రాస్తూ యువ కవులుగా తమను తాము తీర్చిదిద్దుకోవాలని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ అన్నారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం పెదపరిమిలో మొవ్వా చిన్న బాపిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్, కేంద్ర సాహిత్య అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో 'గ్రామ్ లోక్ యువ కవుల కోసం కవిత్వ మెలకువలుపై' ఆదివారం ఒక్కరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఉదయం కార్యక్రమానికి ఎంవిఆర్‌ఎం ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ ఎంవి రామిరెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య వక్తగా పాల్గొన్న శివశంకర్ మాట్లాడుతూ గ్రామాన్ని తల్లిగా భావిస్తూ గ్రామీణ జీవన స్థితిగతులపై యువత ప్రేరణ పొంది కవులుగా, రచయితలుగా, సాహిత్యకారులుగా రాణించాలన్నారు. యువ కవులు తాము పొందిన అనుభవాన్ని కవిత్వం ద్వారా స్పందించి దాన్ని విస్తృతమైన ప్రచారం చేయగలిగితే సమాజానికి మేలు చేసిన వారవుతారని పేర్కొన్నారు. కవిత్వమంటే గొప్ప సామాజిక అన్వేషణని, ఇందులో సార్వజనీన ఇతివృత్తాలను కలిగి ఉండాలని వివరించారు. ప్రముఖ కవి కొప్పర్తి వెంకట రమణమూర్తి మాట్లాడుతూ పెద్దగా చదువులేని గుర్రం జాషువా, భరద్వాజ తమ రచనల ద్వారా జాతీయ పురస్కారాలు పొందారని, వారు యువ కవులకు ఆదర్శప్రాయమని అన్నారు. మధ్యాహ్నం జరిగిన వర్క్‌షాప్‌నకు సాహిత్య అకాడమీ తెలుగు సలహా మండలి సభ్యులు వల్లూరు శివప్రసాద్ అధ్యక్షత వహించగా 'కవిత్వంలో గ్రామీణ జీవనం' అంశంపై డాక్టర్ సుంకర గోపాల్, మందరపు హైమావతి, కోసూరి రవికుమార్ విశ్లేషించారు. వర్క్‌షాప్‌లో సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి, ట్రస్టు అధ్యక్షులు మొవ్వా సాంబిరెడ్డి, కార్యదర్శి మున్నంగి శ్రీనివాసరెడ్డి, నరసింహారెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, విశ్రాంత ప్రొఫెసర్ శారద, ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, కృష్ణా జిల్లాల నుండి 50 మందికి పైగా గ్రామీణ యువ కవులు, రచయితలు పాల్గొన్నారు.

## యుద్ధం వల్ల అమెరికాలో కార్పొరేట్ సంస్థలకు లాభాలు



సిపిఐ జాతీయ నాయకులు కె నారాయణ

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని, ఈ యుద్ధం ద్వారా అమెరికాలోని కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూరుతున్నాయని సిపిఐ జాతీయ నాయకులు కె నారాయణ తెలిపారు. విజయవాడలోని దాసరి భవన్‌లో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యుద్ధం ప్రధానంగా చమురు వనరులపై ఆధిపత్యం సాధించడానికి, కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చడానికి ట్రంప్ పన్నిన కుట్రగా ఆయన అభివర్ణించారు. దీంతో ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం ఏర్పడుతుందని తెలిపారు. ఇప్పటికే భారత్‌లో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరిగిన విషయాన్ని గుర్తు చేశారు. అమెరికా యుద్ధోన్మాద విధానాలను వ్యతిరేకిస్తూ ఈ నెల 29న హైదరాబాద్‌లో 'నో వార్' పేరుతో అన్ని రాజకీయ పార్టీలతో కలిసి భారీ నిరసన ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. 24న రాష్ట్ర వ్యాప్త నిరసనలు గత ఎన్నికల హామీ మేరకు అర్హులైన పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, రేషన్ కార్డులు, సాగు భూములు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24న సిపిఐ ఆధ్వర్యాన రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడుతున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య తెలిపారు. టిడ్కో ప్రాజెక్టు కింద నిర్మించిన ఇళ్లను పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు అందించలేదని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టిడ్కో ఇళ్లను ఈ ఉగాదికి ఇస్తామని కూటమి ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించినా ఇవ్వలేదన్నారు. పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com